# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, ఫిబ్రవరి 22, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- I నంబరు --6

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 3

**TUESDAY, THE 22nd FEBRUARY, 2005**

**12 L.A. III S. VOL-- I No. - 6**

**3 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మూడవ సమావేశపు : ఆరవ రోజు )

మంగళవారము, ఫిబ్రవరి **22, 2005**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**22 -2-2005**

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. తెలుగుదేశం పార్టీ సభ్యులు డా. ఎన్.జనార్ధన్ రెడ్డి ని సభ నుండి సస్పెండు చేయుట గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వ సమాధానములు

( అనుబంధము – 1)

4. సభా కార్యక్రమము

5. సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

6. గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ముఖ్యమంత్రి గారి సమాధానము

7. 2005 – 2006వ సంవత్సరమునకు వార్షిక ఆదాయ, వ్యయ (బడ్జెట్) పట్టికపై సాధారణ చర్చ

-------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment Motions have been received - one given notice of by Sri N. Chandrababu Naidu garu and others regarding the political murders in the State with particular reference to the munder of Sri Paritala Ravindra, MLA from Penukonda Constituency, Anantapur district is dis-allowed.

I have received another Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding the heavy loss sustained by APSRTC because

of the damage caused to the buses in the recent incidents and the need to protect the Corporation. It is also dis-allowed.

Another Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the strike notice given by the APSRTC workers for taking immediate steps to save the Corporation from losses and to provide security of employment is dis-allowed.

The other Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the non-implementation of GO.Ms.No.7 Health and Medical Department dated 07.01.1998 pertaining to shifting of Ayurvedic Hospital and to provide infrastrucutre to the Unani College is also dis-allowed.

And the final Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding establishment of Bench of Supreme Court of India at Hyderabad is also dis-allowed.

Most of these issues have already been raised in the BAC. We have decided to take up for discussion in the House.

/అంతరాయం/

ఇప్పుడు మీరు లేవనెత్తిన అంశాన్ని చర్చకు ఒప్పుకున్నాము. ఒప్పుకున్న తరువాత మరల అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చే అవసరం లేదు. మీకు తెలుసు, రూల్సు అన్ని క్లియర్‌గా ఉన్నాయి. మనం కూర్చుని డిస్కస్ చేశాము. I am coming one by one. Please resume your seats. On the Adjournment Motion given by Sri N. Chandrababu Naidu garu and others చర్చించడానికి మనం నిర్ణయం తీసుకున్నాము. ఈ రోజు చర్చిస్తున్నాము. We are discussing it.

/తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం/

ఈ రోజు చర్చించాలని నిర్ణయం తీసుకున్నాము. It is for discussion today. Please resume your seats.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : మా అడ్జర్న్‌మెంట్ మోషన్ చదవండి సర్.

MR. SPEAKER: We have decided in the BAC to take it up. బిఏసిలో నిర్ణయం తీసుకున్నాము. ప్లీజ్ టేక్ యువర్ సీట్. ఈ అంశం చర్చించాలని నిర్ణయం తీసుకున్న తరువాత మరల అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏమిటి?

/తెలుగుదేశం సభ్యులు పరిటాల రవిని హత్య గావించిన ఫోటోలను బ్యానర్సు రూపంలో సభలో ప్రదర్శించారు./

శ్రీ జి. సూర్యారావు: దళిత నాయకుడైన బాలయోగిని చంద్రబాబు చంపించాడు. లోక్‌సభ స్పీకర్‌గా పదవిలో ఉండగా చంద్రబాబు చంపించాడు. బాలయోగి దళితుల ఆశాజ్యోతి.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, ఇంత కంటే దౌర్భాగ్యం ఇంకొకటి ఉండదు సర్. వారం రోజులు ఓపిక పట్టాము.........

MR. SPEAKER: Please resume your seat. Your Party has given an Adjournment Motion. It is already before the House. BAC has also decided to take it up. బిఏసిలో ఈ అంశం చర్చించాలని నిర్ణయం తీసుకున్న తరువాత మరల అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏమిటి? సుమారు ఆరు గంటలు గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాదాలకు సంబంధించిన కార్యక్రమం జరిగింది.

/కాంగ్రెసు సభ్యులు చంద్ర దాదా అనే పేపర్లు సభలో ప్రదర్శించారు./

ప్లీజ్ టేక్ యువర్ సీట్. మీరు కూర్చోండి. I have called the Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఒక దురదృష్టకరమైన రీతిలో మనలో ఒకడైన పరిటాల రవి హత్య చేయించబడ్డారు అన్న వార్త............

/అంతరాయం/

చూస్తున్నారు కదా. తమరు కూడా గమనించాలి. సభ కూడా గమనించాలి. నేను చర్చ చేసుకుందామని చెప్పడానికి అవకాశం లేకుండా ఎలా అంతరాయం కలిగిస్తున్నారో చూడండి. వారికి చర్చ అక్కరలేదు. ఊరికే రసాభాసగా మాట్లాడడానికి.............

/అంతరాయం/

14వ తేదిన మొట్టమొదటి రోజున బిఏసిలో ఏమి జరిగిందో గుర్తు తెచ్చుకోండి. పరిటాల రవి హత్య కాని, మరొక విషయం కాని మీ మీ ప్రాధాన్యతలు మీరు పెట్టుకొని ఒక అంగీకారానికి వచ్చాము. 14వ తేది నుండి ఈనాటి వరకు కూడా ఆ సమస్య కంటే ఇతర సమస్యల పట్ల ప్రాధాన్యతలు పెట్టుకొని, దానిని విస్మరించి పట్టించుకోకుండా ఉన్నారు. నిన్న కాక మొన్న ఈ 304 ద్వారా రండి అని చెప్పాము. దేవేందర్ గౌడ్‌గారు మీరు పెద్ద మనిషి మీరు చెప్పండి. రామకృష్ణుడు గారు ఏమి చెప్పారు ఆ రోజు. ఆయన 304 ద్వారా వస్తామని అంగీకరించారా లేదా? బిఏసిలో ఆ సమయంలో నర్సింహయ్యగారు, వెంకట రెడ్డిగారు, అక్బరుద్దీన్ గారు ఉన్నారు. దయచేసి చెప్పండి. మాది తప్పు అయితే క్షమాపణ చెబుతాము. మీ ఇష్టం వచ్చినట్లుగా సభ నడుపుకుందాము. 304 ఇస్తామని చెప్పి 304 ఇవ్వకుండా ఉండి ఇలా చేస్తే ఎలా? సభ 14 వతేదిన ప్రారంభం అయితే ఇప్పటివరకు మీరు ఈ విషయాన్ని ఎందుకు టేకప్ చేయలేదు? మీకు ఆసక్తి ఉంటే ఎవరు అడ్డం వచ్చారు? నిబంధనావళి నా కంటే మీకు హెచ్చుగా తెలుసు. దయచేసి ఆలోచించండి.

ఉ.8.40

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగము అయిన తరువాత చర్చ నిన్నటితో ముగియాలి. కాని ముగిసే వాతావరణంలో లేకుండా కొనసాగిస్తూ వస్తే ఈ రోజు ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పవలసిన అవసరం వుంది. జవాబు వినవలసిన అవసరం వుంది. మీరు అలా కాకుండా, మీరు అంగీకరించిన మాటనే మీరు దిగమింగి

304 ఇస్తామని చెప్పి, 304 ఇవ్వకుండా సభలోకి వచ్చి ఈ రకమైన ప్రవర్తనగా నడవడం మంచిది కాదు. ఆంధ్ర ప్రజానీకం చూస్తున్నారు. బయటి వాళ్లు చూస్తున్నారు. ఎవరు ఎలా ప్రవర్తిస్తుందీ చూస్తున్నారు. మేము మొదటి నుండీ కూడా చెబుతున్నాము. ఈ హత్యను ఖండించడం కాదు, చర్చించడానికి సిద్ధముగా వున్నామని చెబుతున్నాము. ఏ ఫారంలో వస్తారో, ఏ రోల్‌లో వస్తారో మీరు రండి. మీరు రాకుండా వేరే కార్యక్రమాలు తీసుకొని ఇవాళ ఇది ధర్మమేనా? చెప్పండి. దేవేందర్ గౌడ్ గారూ, మీరు దయచేసి చెప్పండి. ఈ రోజు 304 ద్వారా చేస్తామని మనం అంగీకారానికి వచ్చామా, లేదా? దయచేసి చెప్పండి. అంగీకరించి ఈ రకంగా నడవడం సబబేనా? ఇది పద్ధతేనా?

SRI N. KIRAN KUMAR REDDY (Vayalpadu) : Sir, Point of clarification.

MR. SPEAKER : What is your Point of clarification?

( interruptions from T.D.P. Members )

SRI N. KIRAN KUMAR REDDY : Adjournment Motions are not normally allowed during the Budget Discussion or during the Discussion on Motion of Thanks to the Presidential Address, as Members have sufficient opportunities to focus attention of the House to any matter during the discussion. This is one point Sir.

At page No.504 of Kaul & Shakdhar in second paragraph, it is stated, only the matter of urgent nature for the recent occurrence must be raised at the first available opportunity . Matter arising during the period when the House is not in Session should be raised on the first day of the House itself. A matter which has been continuing for some time cannot be raised by way of an Adjournment Motion. So, it is clear that during the Governor's Address they cannot raise it. Therefore, they should have asked this Adjournment Motion on the first day of the House.

Similarly, in second paragraph it is stated, a matter which can be raised under any procedural device like Calling Attention Motion Notice, Short Notice Question, Half-an-Hour Discussion, Short Duration Discussion cannot be raised by way of an Adjournment Motion.

బిఏసి.,లో 304లో రెయిజ్ చేసే ఆపర్చూనిటీ తీసుకోమని చెప్పడం జరిగింది. గవర్నర్ అడ్రస్‌లో రెయిజ్ చేయకూడదు. వాళ్లు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌లో సీరియస్‌గా వుంటే మొదటి రోజునే రెయిజ్ చేయాలి. ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకొని వాళ్ల అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎలా చేసేదానికి లేదు సార్. I request the Leader of the Opposition to go according to the rules. గవర్నమెంట్ ఖచ్చితంగా చర్చకు సిద్ధముగా వుంది. ఏ ఫార్మ్‌లో వస్తారో రమ్మనమని చెప్పండి. హౌస్‌ను స్టాల్ చేసి గొడవ చేసే దానికి మంచిది కాదు సార్. I request them to co-operate.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, అనేక సందర్భాలలో హౌస్‌లో ఇటువంటి ఇస్యూ వచ్చినప్పుడు జిల్లా సిట్టింగ్ ఎం.ఎల్.ఏ., చనిపోయినటువంటి సందర్భాలలో మనం డిస్కస్ చేయాలనుకున్నప్పుడు స్పీకర్ గారు మొత్తం అన్నీ పక్కన పెట్టి మనం చర్చించుకున్న సందర్భాలు వున్నాయి. చర్చించుకున్నటువంటి సందర్భాలు వున్నాయి. ఇక్కడ మనతోబాటుగా వుండి రీసెంట్‌గా ఆయన మర్డర్ కాబడ్డారు. అది ప్రభుత్వ స్టాండర్డ్ మర్డర్ అని మా ఎలిగేషన్. అందుచేత అటువంటి సీరియస్ ఇస్యూ వుంది కాబట్టి ఈ రోజు రోశయ్య గారు రండి, డిస్కస్ చేయండి అని చెబుతున్నారు. మాకు అభ్యంతరం లేదు. Yes, let us begin discussion now.

మీరంతా రెడీగా వున్నారని అంటున్నారు కదా. డిస్కస్ చేద్దామండి. డిస్కషన్ చేసినటువంటి సందర్భాలు చాలా వున్నాయి. అనేక సందర్భాలలో మనం ప్రధానమైనటువంటి డిస్కషన్స్ చేశాము.

రెండవది మీరు అంతా ప్రధానం అనుకుంటే ముందే చర్చించవచ్చు కదా? ముందే బిగిన్ చేయవచ్చు కదా అని రోశయ్య గారు అంటున్నారు. మాకు ఒక సంస్కృతి, సంప్రదాయం వుంది. మీకు లేకపోవచ్చు అధ్యక్షా. గవర్నర్ గారిని పేపర్లతో కొట్టిన సందర్భాలు వున్నాయి ఇక్కడ. గవర్నర్ గారిని గవర్నర్ అడ్రస్ బుక్‌లతో కొట్టిన సందర్భాలు వున్నాయి. You are also witness to that. అటువంటివి చేయకూడదు అనే ఉద్దేశ్యముతో ఫస్ట్ డే గవర్నర్స్ అడ్రస్ వచ్చినప్పుడు మేము కొద్దిగా సాంప్రదాయాలను పాటించాలని ఓపికతో విన్నాము.

( అంతరాయం )

Yes, I am explaining why we have not raised this issue. రెండవది వచ్చేసరికి సెకండ్ డే నాడు కండోలెన్స్ మోషన్స్ ఇస్యూ వున్నది. పరిటాల రవి గారు, పి.వి. నరసింహారావు గారి వంటి ప్రధానమైన వ్యక్తుల గురించి కండోలెన్స్ మోషన్ వచ్చినప్పుడు ఆ కండోలెన్స్ మోషన్స్‌ను సాఫీగా, సవ్యంగా పాస్ చేసుకోవాలని, మన సాంప్రదాయాన్ని నిలబెట్టుకోవాలని మేము చేశాము. మూడవది వచ్చేసరికి ఇక్కడ ఫ్లట్టర్ క్రియేట్ చేశారు. లైవ్ టెలికాస్ట్ లేకుండా చేసినటువంటి సందర్భాలలో దాని మీద చేశాము. ఎందుచేతనంటే ఈ అసెంబ్లీ ప్రొసీడింగ్స్ చూపించడంలో లైవ్ కట్ చేసే దానికి ప్రాధాన్యత ఇవ్వాలని కాదు.

( అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

I am coming to the point. ఎందుచేతనంటే వీటిని ప్రభుత్వం చేస్తున్నారని ప్రజలకు తెలియకుండా దాయాలని చేస్తున్నారని లైవ్ టెలికాస్ట్ మీద రెయిజ్ చేశాము. తరువాత బిఏసి., జరిగింది. బిఏసి.,లో ఏమి జరిగిందో తమరికి గాని, మిగతా వారికి గాని తెలుసు. దానిలో ఏమి అనుకున్నామో, నిన్న ఎటువంటి పరిస్థితులలో కూడా ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇవ్వాలని ఒక నిర్ణయం చేశాము. బిఏసి.,లో ఏమి నిర్ణయం జరిగింది? ఎట్టి పరిస్థితులలో కూడా నిన్న ముఖ్యమంత్రి గారు రిప్లయ్ కంప్లీట్ చేసుకొని అవసరమైతే వర్కింగ్ లంచ్ పెట్టుకొని కంప్లీట్ చేసి, బడ్జెట్ ఇనీషియేట్ చేసుకొని, ఆ విధంగా ఈ రోజున మనం 304 తీసుకొని రావాలని అనుకున్నాము. ముఖ్యమంత్రి గారు నిన్న ఎందుకు రిప్లయ్ ఇవ్వలేదు? 1.30 గంటలకు అసెంబ్లీ నుండి వెళ్లిపోయారు. రేపు రిప్లయ్ ఇస్తామని మాకు చెప్పారు. ఈ రోజున రిప్లయ్ ఇవ్వడం లేదని మాకు అయినా చెప్పాలి. బిఏసి., అయిన తరువాత మమ్ములను కన్సల్ట్ చేశారా? మమ్ములను కన్సల్ట్ చేయలేదు. రిప్లయ్ ఇస్తామని రిప్లయ్ ఇవ్వలేదు. 1.30 గంటలకు ముఖ్యమంత్రి గారు ఇక్కడి నుండి వెళ్లిపోయారు. రిప్లయ్ ఇస్తారో, ఇవ్వరో మాకు తెలియదు. మిమ్ములను అడిగాము. చూస్తాం, ఇస్తాం,చూస్తాం అంటూ వచ్చారు. ఏమి అయినదో అనేక సార్లు అడిగాము. నిన్న బిఏసి.,లో నిర్ణయం గురించి చెబుతున్నాను. బిఏసి., నిర్ణయం ప్రకారం నిన్న ఎందుకు రిప్లయ్ ఇవ్వలేదు? అంటే ఉద్దేశ్యపూర్వకంగా నిన్నటి రిప్లయ్‌ని ఈ రోజుకి డ్రాగాన్ చేసి, ఈ రోజున మా ఇస్యూ రాకుండా చేయాలనేటటువంటిది ప్రధానమైనటువంటి కుట్ర అని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అదే విధంగా కిరణ్ కుమార్ రెడ్డి గారు కౌల్ అండ్ షక్దర్ చెబుతున్నారు. అధ్యక్షా, ఇంతకంటే ప్రాధాన్యమైన అంశం ఏమి వుంటుందండీ? ఎం.ఎల్.ఏ., చంపబడ్డాడు అంటే గవర్నమెంట్ స్పానర్డ్ మర్డర్ అంటే ఈ ఎం.ఎల్.ఏ., ఇస్యూ డిస్కస్ చేయకుండా వేరే డిస్కస్ చేస్తాము, చాలా రూల్స్

వున్నాయి, తీసుకోండి అంటున్నారు. మాకు రూల్స్ కాదు అధ్యక్షా. ఈనాడు గవర్నమెంట్ రెడీగా వుందని అంటున్నారు. Let us have a discussion now itself.

( శ్రీ యన్. దివాకర్ రావు నుండి అంతరాయం )

MR. SPEAKER : Please resume your seat.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, పెద్దలు, గౌరవనీయులు రామకృష్ణుడు గారు కొంతవరకు సాక్షికంగా నిజం చెప్పారు గాని మొత్తం నిజం చెప్పలేదు. ఇప్పుడు అందరూ వింటున్నారు. మీరు మాట్లాడింది ప్రశాంతముగా విన్నాము. మేము కూడా మీకు జవాబు చెప్పడానికి ప్రయత్నిసున్నాము. దయచేసి పాయింటెడ్‌గా నేను అడిగేదానికి మీరు కూడా జవాబు చెబితే బిజినెస్‌ను సవ్యంగా, సాఫీగా నడుపుకోడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. వారు చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి గారు జవాబు కావాలని వారు అన్నారు. మనమిద్దరమే కాదు కదా. స్పీకర్ గారు వున్నారు, మిగిలిన వారు వున్నారు. ఈ పరిస్థితులలో కూడా నిన్న 1.30 గంటల లోపు స్పీకర్ గారి అనుమతితో ముఖ్యమంత్రి గారి జవాబు కావాలని అన్నారు.

ఉ.8.50

అయిన తరువాత రామకృష్ణుడు గారిని నేను రిక్వస్ట్ చేశాను. టెక్నికల్‌గా బడ్జెట్ ప్రసంగం మీద కూడా మీరు ఒకసారి లేచి, నేను మొదలుపెడుతున్నాను అని అనండి, అప్పుడు అడ్జర్న్ చేద్దాము అని అనుకున్నామా లేదా? గౌరవనీయులైనటువంటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ప్రతిపాదించిన తరువాత .... నార్మల్‌గా ఫస్ట్ ఛాన్స్ అపోజిషన్ లీడర్ తీసుకోవాలి. అయితే, ఆ రోజున వారు ఏమన్నారంటే, నాకు టైం చాలదని అన్నారు. మనకు ఎన్నో సాంప్రదాయలు ఉన్నాయి. మొదలు పెట్టి మరుసటి రోజుకు వాయిదా వేసుకోవచ్చు. నేను బయటకు వెళ్తున్నాను, నేను మండే వస్తాను, నాకు మండే కావాలి అన్న మాట వాస్తవమా, కాదా? అడిగితే, మేమెమన్నాము, వారి కన్వీనియన్స్‌ని బట్టి మండే ఇవ్వమని అన్నాము. నిన్న మండే వారు దాదాపుగా రెండున్నర గంటలకు మించి మాట్లాడారు, ఎంత సేపనేది తమకు తెలుసు, వారికి కూడా తెలుసు. నేనేమంటున్నానంటే, నిన్నటి ప్రసంగాన్ని కాని, నిన్న జరిగినటువంటి తీరు కాని .. మనం నిన్న బి.ఎ.సిలో అనుకున్నది ఏమిటి? నిన్నటి రోజున ఇది ముగించి, ఈరోజున 304 క్రింద పరిటాల రవి గారి హత్య గురించి తీసుకుందామనుకున్నాము. దానికి మేము కట్టుబడి ఉన్నాము. అంతేకాదు మరొకసారి రిమైండ్ చేస్తున్నాను. 14 నుండి కూడా ప్రతిసారి మనం కూర్చున్నప్పుడు పదె పదే చెబుతూ వచ్చాను, అయ్యా! మీ ప్రయారటీస్ మీరు ఫిక్స్ చేసుకోండి, అనేక ప్రజా సమస్యలు మీకు ఉన్నాయని, కరువు గురించి తీసుకుంటారా? పరిటాల రవి గారి హత్య గురించి తీసుకుంటారా? ఏమి తీసుకున్నా మీ ప్రయారటీస్ మీరు పెట్టుకోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఇది పద్ధతి కాదు.

MR. SPEAKER: Please take your seats no

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట) : ప్రభుత్వానికి బాధ్యత లేదా?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మిత్రులు దయాకర్ రావు గారు, మీకు బాధ్యత లేదా అంటున్నారు. వారి బదులు మమ్మల్ని నోటీస్ ఇవ్వమంటారా? వారు ఇవ్వవలసిన నోటీసు, వారు ఇస్తానని అంగీకరించిన నోటీసు ఇవ్వకుండా .....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: కో- ఆపరేషన్ అనేది ఉంటుంది. మొదటి 304 వారికి కావాలి. వారు అగ్రీ అయి మీకు ఇచ్చారు. That is the co-operation. Please take your seats.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రభుత్వం ఈ హత్య జరిగిన తీరును దృష్టిలో పెట్టుకొని మొదటి రోజే, మీరు ఏ ఫార్మ్‌లో వస్తారో చెప్పండని వారిని ప్రార్థించాము. రండి అన్నాము. చర్చపెట్టుకుందామంటే కుదరదన్నారు. ఇప్పుడు రామకృష్ణుడు గారు చెప్పారు, ప్రసంగం అయిన రోజున సాంప్రదాయం కాదని ఊరుకున్నామన్నారు. మంచిదే! Very good. Thank you.

(తెలుగు దేశం పార్టీకి చెందిన డా.ఎన్.జనార్ధన రెడ్డి చే అంతరాయం)

రామకృష్ణుడు గారు, మీ పక్కన ఉన్నటువంటి వారికి కొంచెం సలహా ఇవ్వండి. సాంప్రదాయాల పట్ల వారికి ఎంత గౌరవం ఉందో, వారిని చూస్తేనే తెలుస్తుంది.

(తెలుగు దేశం పార్టీకి చెందిన డా.ఎన్.జనార్ధన రెడ్డి చే అంతరాయం)

మాకు బాధ్యత ఉండబట్టే, మేము పదే పదే చెప్పాము. మీకు బాధ్యత లేదు కాబట్టే, మీకు ధైర్యం లేదు కాబట్టే వాయిదా వేసుకుంటూ వచ్చారు.

(ఇంటరప్షన్స్)

మీకు పరిటాల రవి గారి హత్య కంటే .....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్: వారిని కంప్లీట్ చెయ్యనివ్వండి. వారు అయిన తరువాత I will come back to you. Ki ndly take your seats.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య: మేము వారిని ఎప్పుడూ తప్పు పట్టలేదు, ఆక్షేపించలేదు. ఒక్కటే పాయింట్.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: మా కడుపు మండుతోంది................

(డా.ఎన్. జనార్ధన రెడ్డిచే ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య: అంత లావుంటే మీకెట్లా మండుతుందయ్యా, ఎవరైనా వింటే నవ్వుతారు. మీకు మండడం ఏమిటి?

(ఇంటరప్షన్స్)

మొన్న కూడా మాట్లాడుకున్నాము. ముఖ్యమంత్రి గారి జవాబు నిన్న చెప్పడానికి కావలసినంత సమయాన్ని కేటాయించాలని, దీని తరువాత వారు బడ్జెట్ మీద తొలిరోజు, అంటే ఒకరోజు కౌంట్ కావాలని అనుకున్నాము. నిబంధన నాకంటే, వారికి బాగా అనుభవంతో తెలుసు. నిబంధనల ప్రకారంగా సభ నడుపుకుందాము. మీరు చెప్పిన ప్రకారం 304 ఇస్తామన్నారు. నిన్న ఎందుకని ఇవ్వలేదు? ముఖ్యమంత్రి గారు నిన్న ఎందుకు జవాబు చెప్పలేదని అన్నారు వాళ్లు. రామకృష్ణుడు గారు మీరు కూడా ఒక్కసారి ఆలోచించండి! నేషనల్ గేమ్స్ మనం ఎర్లియర్‌గా ఫిక్స్ చేసుకున్నాము. మనం హోస్ట్ చేస్తున్నాము. ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రతినిధిగా, రాష్ట్ర అధినేతగా, ఆ ప్రోగ్రామ్‌కి ఫిక్స్ అయి, కేంద్ర ప్రభుత్వం నుండి మంత్రి గారిని రమ్మని , మన గవర్నర్ గారితో పెట్టుకున్నటువంటి ప్రోగ్రాము. నిన్నటికి నిన్న ఆదుర్దాగా పెట్టుకుంటే వారు ఆక్షేపించవచ్చు. కాబట్టి అది ఎర్లియర్‌గా ఫిక్స్ చేసుకున్నటువంటి ప్రోగ్రామ్. ఆ ప్రోగ్రామ్‌కి వెళ్లాలా, అక్కరలేదా? మేము నిన్న కూర్చున్నాము, కూర్చొని, ఎప్పటికైనా ముగిస్తారా అని చూసాము, కాని ముగించలేదు. అయినా మేము ఆక్షేపించలేదు. మా రిక్వస్ట్ ఒక్కటే. ఇప్పుడు 304 రూపంలో వారు వస్తారంటే, ఏమి అభ్యంతరం లేదు. మీరు డిజ్ ఎలవ్ చేశారు. ఇవ్వాళ క్వశ్చన్ అవర్‌లో సప్లిమెంటరీస్ లేకుండా అరగంటలో ముగించమనండి, ముఖ్యమంత్రి గారు జవాబు చెబుతారు, చెప్పిన తరువాత పరిటాల రవి గారి హత్య గురించి , 304 ఇచ్చినా, ఇవ్వకపోయినా మీరు చర్చకు అనుమతించాలని కోరుతున్నాను. మేము వినడానికి తయారుగా ఉన్నాము. మేము మా సమాధానం చెబుతాము. వాళ్లకు తృప్తి కలిగించినా, కలిగించకపోయినా అది వాళ్ల ఇష్టం. కాని వాళ్లు మాత్రం మాట్లాడవలసిందే! లోకం కూడా తెలుసుకోవాలి. ఈ హత్య ఇంత దారుణంగా జరిగిందనే మాట.. వాళ్లను చెప్పమనండి. మేము జవాబు చెబుతాము. అంతే కాని నిబంధనలను పక్కకు పెట్టి ముఖ్యమంత్రి గారి జవాబు లేకుండా మేము ఇలాగే సభ నడుపుతామంటే ఏమాత్రం సబబు కాదు. బాధ్యత కలిగిన ప్రధాన ప్రతిపక్షంగా ఆలోచించమని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము. సభను సవ్యంగా నడుపుకుందాము. రామకృష్ణుడు గారు మాట్లాడుతుంటే, నేను ప్రశాంతంగా విన్నాను. నేను మాట్లాడుతుంటే, మీరు ఇప్పుడు కూర్చున్నారు చక్కగా. ఒకరినొకరు .. మనం సంధర్భం వచ్చినప్పుడు అనుకోవడం వేరు, ఒకరి మాటలు ఒకరు వినడం వేరు. ఒకసారి జరిగిందేమిటని మీరు ఆలోచించండి. వారు చేసిన నిర్ణయాలకు మేము కట్టుబడి ఉంటాము. జరిగినటువంటి ఈవెంట్స్‌ను ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. 14వ తేదీ నుండి పదే పదే చెబుతూ వచ్చాము. మొన్న రామకృష్ణుడు గారు ఒక మాట అన్నారు. సోమవారం కావాలని వారు అన్నప్పుడు సోమవారానికి, మంగళవారానికి పెద్ద తేడా లేదని చెప్పాము. వాళ్లు ముఖ్యమంత్రి గారిని ఎందుకు జవాబు చెప్పలేదని అంటున్నారే, అసలు 304 నిన్న ఎందుకు ఇవ్వలేదు, ఇవ్వకపోవడంలో ఉద్దేశ్యం ఏమిటి? అంగీకరించి ఎందుకు ఇవ్వలేదు. వాయిలేట్ చెయ్యాలనే కదా!

(ఇంటరప్షన్స్)

బిజినెస్ ప్రకారం వెళ్దాము. క్వశ్చన్ అవర్ పూర్తి అయిన తరువాత ముఖ్యమంత్రి గారు జవాబు చెబుతారు. ప్రతిపక్ష నాయకులు కాని మిగిలినటువంటి వారు కాని లేవనెత్తిన అంశానికి సాధ్యమైనంత వరకు కవర్ అప్ చేసి, ప్రభుత్వ విధానాన్ని, ప్రభుత్వ విధానాన్ని కూడా వివరించవలసిన అవసరం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని, let us unitedly, quitely run the House.

MR. SPEAKER: One issue, before your come up. మీరు కాని వారు కాని వివరంగా చెప్పారు.

(అంతరాయం)

I will come to you. The issue is very clear . మనం నిన్న కూర్చొని బి.ఎ.సిలో నిర్ణయం తీసుకున్నాము. నిన్న క్వశ్చన్ అవర్‌ని పక్కన పెట్టి , గవర్నర్ ప్రసంగం పైన 1.30 వరకు ముఖ్యమంత్రి గారి జవాబుతో క్లోజ్ చూసి, ఈ రోజు క్వశ్చన్ అవర్ తరువాత ....

(అంతరాయం)

Kindly listen to me.

ఉ. 9.00

After question hour, we will take up 1st 304. ఫస్ట్ 304 కూడా వారిది ఉంటే they have agred and you have also agreed to come in the form of 304. క్వశ్చన్ అవర్ తరువాత 304 తీసుకుంటామని నిర్ణయించడం జరిగింది. చిన్న డీవియేషన్‌తో చేశాము. నిన్న సభ 8.30 నుంచీ 3.30 వరకూ జరిగింది. Total discussions 6 hours 28 minutes గవర్నర్ అడ్రస్ మీద ఉపన్యాసాలు జరిగాయి. జరిగిన తరువాత లంచ్ బ్రేక్ లేకుండా 3.30 వరకు కంటిన్యూ అయింది. As the Chief Minister had to go to Youth festival, a request was made to give reply the next day.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అవునండీ. Request has come. Speaker has decided on that. Kindly understand. ఈ రోజు కూడా ఇప్పటికే ఆల్‌మోస్ట్ అరగంట అయింది. ఇమీడియెట్‌గా క్వశ్చన్ అవర్ పూర్తి చేసుకుని, ముఖ్యమంత్రిగారి రిప్లయ్ తరువాత 304 నోటీస్ లేకపోయినా, నేను తప్పకుండా కన్సిడర్ చేస్తాను. We will take up the discussion today itself. ఈ రోజే టేకప చేద్దాము. Immediately after CMs' reply we will take up. Even though I have not received any notice, I will use the inherent power of the Speaker and deem it as having been received, and take up the discussion. Kindly co-operate. Let us now go to Question Hour. We have already lost half-an-hour. I assure the House. Let us take up today immediately after CM's reply.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్)ః అధ్యక్షా, ఈ యొక్క విషయంలో ప్రాధాన్యత గురించి నేను మీకు ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. హౌస్‌లో ఉండే సిట్టింగ్ మెంబర్ హత్య చెయ్యబడినప్పుడు, దానికి సంబంధించిన అంశం ఇమీడియెట్‌గా చర్చకు రావలసిన అవసరం ఉంది. కానీ అధ్యక్షా, గౌరవ రోశయ్య గారు కానీ, చీఫ్ విప్ గారు కానీ మాట్లాడుతూ " మేమేదో దాని ప్రాధాన్యత లేకుండా, దాని గురించి పెద్దగా పట్టించుకోకుండా, ఈ రోజేదో మేము ప్రయత్నం చేస్తున్నాము" అనే అభిప్రాయం కలుగచేస్తున్నారు. మీకు తెలుసు. సభా సాంప్రదాయాలను, ఈ సభకు మొదటి నుంచీ గల విలువలను గౌరవిస్తూ, ప్రయారిటీస్‌ను అర్థం చేసుకుని, సహకరించాలని అర్థం చేసుకుని, గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కడా కూడా డిస్టర్బ్ చెయ్యరాదని అనుకున్నాము. ఈ విషయం వారు కూడా చెప్పారు. మాకు ఆ రోజున అవకాశం ఉంది. మా పార్టీలో బలమైన అభిప్రాయం ఉంది. "ఖచ్చితంగా ఆ రోజు ఆపాలి, ప్రభుత్వాన్నే డిస్మిస్ చెయ్యాలని చెప్పిన వారం, ఆ ప్రసంగాన్ని ఎట్లా ఎలవ్ చేస్తాము" అన్న చర్చ జరిగిన తరువాత " బాగుండదు, గతంలో వారు రకరకాలుగా చేశారు, అదే పద్ధతిలో చెయ్యరాదు" అని సహకరించాము. తరువాతి రోజు కూడా మాలో చాలా బలమైన అభిప్రాయం వచ్చింది. "సంతాప తీర్మానం జరుగుతోంది. సభానాయకుడు రాజశేఖర రెడ్డిగారు సంతాప తీర్మానం ప్రవేశ

పెట్టబోతున్నారు. వారి కొడుకే ఎఫ్.ఐ.ఆర్‌లో ఎక్యూజ్డ్‌గా ఉన్నారు, ఆ సందర్భంలో వారి నాయకత్వంలో హత్య జరిగిది, చంపి, సంతాప తీర్మానం పెట్టడం ఏమిటి'' అని మా ఎం.ఎల్.ఎలలో చాలా గట్టి అభిప్రాయం కూడా వచ్చింది.

( కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి నుండి అంతరాయం)

MR. SPEAKER I have made a suggestion. I have given you suggestion. దాని మీద మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: నేను ఏమంటున్నానంటే , మా పార్టీ ఎం.ఎల్.ఎలు ఆవేదన చెందినప్పుడు, అయినా సరే, ఆ విధంగా ఉన్నా సరే....

(ఇంటరప్షన్స్)

వారి సన్ పేరు లేదా? ఎందుకు అంత ఉలిక్కిపడుతున్నారు?

MR. SPEAKER I have given you the suggestion. దాని మీద మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: ఇంత తీవ్రంగా ఉన్నా కూడా సహకరించాము అని చెబుతున్నాము. మా ప్రయత్నమల్లా సభా సాంప్రదాయాలను .....

MR. SPEAKER: I have given the proposal. The proposal is before the House. Immediately after CM's reply, we will take up this issue. దాని పైని మీ రియాక్షన్ చెప్పండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమంటే వీటన్నిటిని కూడా దృష్టిలో పెట్టుకుని, మా ఆవేదన కూడా దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రంలో అంత పెద్ద యెత్తున , ఆ విధంగా జరిగిన హత్య మీద చర్చ జరగాలంటే, నిన్న మీరు కూడా బి.ఎ.సిలో చెప్పారు. ఇమీడియెట్‌గా మేము ఎగ్రీ అయ్యాము. సరే, సి.ఎం గారి రిప్లయ్ మండే నాడు క్లోజ్ చెయ్యండి, తరువాతి రోజు వెంటనే తీసుకుందామంటే ఎగ్రీ అయ్యాము. నిన్న సభ కంటిన్యుయెస్‌గా జరిగింది. మాకేం తెలియలేదు. ఏం జరుగుతోందో తెలీలేదు. '' మీరు పెరుగన్నం తెచ్చుకుని తినండి, రెడీగా ఉండండి'' అనే అభిప్రాయం కలుగ చేస్తే మేము సరేననుకున్నాము. నిన్న 3.30 కు క్లోజ్ చేశారు. దాని మీద ఇంకా చర్చను డిలే చేస్తూ, అసలు చర్చకు రాకుండా చేస్తున్నారు అనే ప్రయత్నంలో మాకు గట్టి అభిప్రాయం ఉంది. తమకు నా రిక్వెస్ట్. నిన్న కూడా క్వశ్చన్ అవర్ సస్పెండ్ చేసి, to save the time, కంప్లీట్‌గా డిబేట్ పెట్టుకున్నాము.కనుక నేను కోరేది వెంటనే చర్చకు తీసుకోండి. చర్చ తరువాత క్లోజ్ చేద్దాము. తరువాత ముఖ్యమంత్రిగారి వెంటనే రిప్లయ్ ఇవ్వమనండి. ఆ విధంగా చేస్తే ఒక ప్రాధాన్యత ఉంటుంది. ఈ సభలో ఉన్న సిట్టింగ్ మెంబర్ హత్య చెయ్యబడిన ఇష్యూని చర్చించడానికి ఏమిటి? ఆల్‌రెడీ డిలే అయింది. నిజంగా బాధ్యత ఉంటే, ఈ పాటికే ప్రభుత్వం స్టేట్‌మెంట్ రూపంలో ఇవ్వవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, ఖచ్చితంగా మనకు రూల్స్ ఉన్నాయి. ఫస్ట్ డే ఇష్యూ లేపి ఉండాల్సింది. లేదా థర్డ్ డే లేపి ఉండాల్సింది. అసెంబ్లీ ఇంకా 25 రోజులు ఉంది. గవర్నర్ ఎడ్రస్ కాగానే మీరు టేకప్ చేస్తామన్నారు. కనుక సభా సమయం వృధా చెయ్యకుండా క్వశ్చన్ అవర్ ప్రారంభించండి. తెలుగు దేశం

పార్టీ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను. సభా సమయం వృధా కానివ్వకండి. క్వశ్చన్ అవర్ కాగానే సి.ఎం గారి రిప్లయ్ తరువాత తీసుకుందాము.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్)ః అధ్యక్షా, ఇప్పటికే 35 నిమిషాలు అయిపోయింది. ప్రతిపక్షం వైపు నుంచి చేస్తున్న వాదన బలమైనటువంటి వాదన. ఎందుకంటే పరిటా రవీంద్ర రా చనిపోవడం, తోటి శాసన సభ్యుడు చనిపోవడం బాధాకరం. ఈ విషయంలో మీరు చాలా క్లారిటీ వచ్చేట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి కూడా క్లారిటీగా చెప్పారు. నేను ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో చర్చించాలని, ప్రభుత్వం సిద్ధంగా ఉంది, ప్రతిపక్షం పట్టుబడుతోంది, మేమందరం కూడా రాష్ట్రంలో ఈ రకమైన వాతావరణం ఉండడం తప్పు, ప్రశాంతత లేకుండా ఫ్యాక్షనిజంతో ఉండరాదు, అదే సమయంలో బస్సులు, ప్రభుత్వ ఆస్థులు నాశనమవుతున్నాయి అని చెప్పాము. నిన్న మధ్యాహ్నం గం. 3.00 వరకూ నేను విప్ గారినీ, తెలుగు దేశం పార్టీ వారినీ అడుగుతూనే ఉన్నాను. గవర్నర్ ప్రసంగానికి ముఖ్యమంత్రిగారి సమాధానం అయిపోవాలి కదా అంటే ''టైం బాగా డ్రాగ్ చేశారు, బి.జె..పి వారు గంట సమయం తీసుకున్నారు, ప్రధాన ప్రతిపక్ష గంటన్నర సమయం తీసుకున్నారు, మీరు గంట తీసుకున్నారు, టైం సరిపోదు '' అనే పద్ధతిలో మాట్లాడారు. నా అభిప్రాయం, రాజ్యాంగ పరంగా మనకు ఆబ్లిగేషన్ ఉంది. గవర్నర్ గారి ప్రసంగానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు పూర్తి విషయాలతో ప్రభుత్వ విధానాలకు సంబంధించి తెలియచేయాలి. రెండోది. పరిటాల రవీంద్ర గారి హత్య దారుణమైనది. వారి ప్రయారిటీస్ వారికున్నాయి. వాటి క్రింది టి.డి.పి మిత్రులను కూడా అడిగాను. నోటీసు లేకుండా 304 నిబంధన క్రింద చర్చ రావడం ఇబ్బంది కదా అన్నాము. నోటీసు ఎవరి పేరుతోనయినా ఉండాలి కదా అన్నాము. ఏ కారణంతోనో కానీ ఇవ్వలేదు. నోటీసు లేకుండా వస్తుందో, రాదో తక్కువ అనుభవం గల వాడిని కనుక నాకు తెలియదు. వస్తుందనుకుంటే వేరే విషయం. నాకు తె లీదు. నోటీసు ఇవ్వడానికి ఎంబరాసింగ్‌గా ఉంటే స్టేట్‌మెంట్ గురించి బి.ఎ.సిలో పట్టుబడితే బాగుండేది. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చేది. కానీ అది జరగలేదు. నేను మనవి చేసేది, మీరు ఇచ్చిన రూలింగ్ బాగా ఉంది. ఈ రోజు చర్చించండి. మూడు, నాలుగు గంటంల తేడాతో చర్చిస్తే, రవీంద్ర హత్య ఉదంతానికి సంబంధించిన ఫ్యాక్ట్స్ సప్రెస్ చెయ్యబడవు. మూడు, నాలుగు గంటల తేడాతో పూర్తి విషయాలు చర్చిద్దాము. రాత్రి ఎంత లేటయినా సరే చర్చిద్దాము. ఈ హత్యకు కారణాలు, పూర్తి వివరాలు రావాలి. ఈ విధంగా ఫ్యాక్షనిజం వల్ల ఆంధ్రప్రదేశ్ నాశనం కారాదని నా అభిప్రాయం.

ఉ..9.10

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, మన తోటి శాసనసభ్యులు పరిటాల రవీంద్ర హత్య అతి దారుణమైనది. కాబట్టి దానిపై చర్చ జరగవలసిన అవసరం ఉంది. మొదటి నుండి అంటే ఫిబ్రవరి 14వ తేదీ నుండి , మొన్న కూడా బిఎసిలో సుదీర్ఘ చర్చ చేశాము బిఎసిలో. ఏమైనా ఆ అంశం గురించి చర్చించబడాలి. ఈ రాష్ట్రంలో ఫ్యాక్షనిజం మూలంగా అనేక దారుణాలు, హత్యలు జరిగిపోతున్నాయి. దాంతో మన రాష్ట్రంలో శాంతిభద్రతలకు ముప్పు రావడమే కాకుండా, ఒక సిట్టింగ్ శాసనసభ్యుడు, మన మధ్య ఉండవలసిన సహచర శాసనసభ్యుడు హత్యకు గురి కావడం దారుణము. దీనిపైన కూడా మొన్న బిఎసిలో అనుకున్నది ఏమిటంటే, మొన్న, నిన్న చర్చ ముగించాలి, వర్కింగ్ లంచ్ అయినా పెట్టుకుని ముగించాలనుకున్నాము. అనివార్యంగా నిన్న చర్చల్లో జాప్యం జరిగి, మూడున్నర వరకు జరిగింది. మరి ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరము ఇవ్వడం అనేది ఇప్పుడు మన ముందు ఉన్న ప్రశ్న. సార్, ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంకు సంబంధించి వారు ఈ అంశం మీద చర్చ జరగాలని పట్టుపడుతున్నారు. మేము కూడా బిఎసిలో పట్టుబట్టాము. కాంగ్రెస్ వారి మీద

అపవాదు పెట్టవలసిన అవసరం లేదు. ఎవరు హత్య చేసినా అది బయటకు రాకతప్పదు. కాబట్టి చర్చించవలసిందే. దానికి ప్రభుత్వం కూడా సంసిద్ధత వ్యక్తం చేసింది. మొన్న కూడా అంగీకరించారు. దీనికి సంబంధించి 304 నోటీసు ఇచ్చారా అని మేము 'వాళ్లను (తెలుగుదేశం పార్టీ వాళ్లను) అడిగాము, వారు ఇవ్వలేదని చెపుతున్నారు. ఈ రోజు ఇప్పుడు కూడా ఆలస్యమయింది. కాబట్టి ఇది ఇలాగే కొనసాగితే, ముఖ్యమంత్రిగారి రిప్లయ్ కూడా వచ్చే పరిస్థితి కనపడటం లేదు. ఏదేమైనా నిన్న జవాబు రాలేదు, ఈ రోజు కూడా వారు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. మేమూ కొన్ని అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. ఏదైనా ప్రాముఖ్యత కల్గిన ఈ పరిటాల రవి హత్యకు సంబంధించి, ఆ తదుపరి జరిగిన అంశాల గురించి , కేసు పూర్వాపరాల గురించి సుదీర్ఘంగా చర్చించవలసిందే. దానికేమి అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారి ప్రత్యుత్తరం అయిన తరువాత, అవసరమయితే మూడు నాలుగు గంటలు ఎక్కువ కూర్చొని చర్చిద్దాము. ఈ రాష్ట్రంలో ఫ్యాక్షనిజం అంతం కావాలి. గతంలో జరిగిన పరిణామాల మీద కూడా చర్చిస్తే మంచిదని నేను మనవి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker Sir, Discussion on Political Murders and the killing of our colleague Mr. Paritala Ravindra is very important and we should have a discussion on that. As rightly said by Mr. Y. Ramakrishnudu, it was decided in the BAC that today we will have a discussion. For that Mr. K. Rosaiah has also given an explanation about the situation. You have informed the House that this issue would be taken up today. So, it is very nice. We go by what you have said. We will have a discussion today.

Regarding the Adjournment Motion Notice given by us, it is a very senstive issue ie., about Nizamia College. There are a few mischevious people who are trying to instigage and start a communal riot over the issue of Unani Medicine and Tibbi College which has been pending since long time. This issue should also be taken up and the Minister may call for a meeting. I am very thankful to you.

శ్రీ జి.కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, ఇది శాంతిభద్రతలకు సంబంధించిన సమస్య . ముఖ్యంగా మన అసెంబ్లీకి సంబంధించిన సమస్య. మన తోటి శాసనసభ్యుడు, ఇదే సభలో తనకు రక్షణ కల్పించండని మీకూ, అందరికీ మొర పెట్టుకున్నాడు. మేమందరమూ శాసనసభ్యులుగా గెలిచి ఇక్కడకు వచ్చిన తరువాత మాకు అధిపతిగా మా రక్షణ విషయంలో మీ పైన బాధ్యత ఉంది. ఈ సభలో మాకు రక్షణ కల్పించవలసిన బాధ్యత మీపై ఉంది. నిన్న కూడా క్వశ్చన్ అవర్ రద్దు చేసుకున్నాము. మీకున్న అధికారాన్ని క్వశ్చన్ చేసే పరిస్థితి లేదు. స్పీకర్‌గా మీరు మాకందరికీ పెద్ద. పరిటాల రవిగారు ప్రభుత్వానికి అందరికీ మొరపెట్టుకున్నాడు, నన్ను చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని. ఆయన అన్నట్లుగానే చంపడం జరిగింది. కాబట్టి మీరు దయచేసి మీకు ఉన్న విచక్షణాధికారాలను ఉపయోగించండి. క్వశ్చన్స్ పోస్ట్‌పోన్ చేయండి. ఈ క్వశ్చన్స్ ఎలాగూ నిన్నటి క్వశ్చన్సే. ఈ రోజు డేట్ వేశారు. కాబట్టి దాని మీద మళ్లీ 23వ తేదీ వేస్తే ఏమీ కాదు. ఇది శాసనసభ్యులకు సంబంధించిన సమస్య. వారు ఏ పార్టీ వారైనా సరే, ప్రతిపక్షమూ, అధికార పక్ష సభ్యుడా అనే విషయాన్ని ప్రక్కన పెట్టి, ఈ అంశానికి ఉన్న అత్యంత ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని, మీ అధికారాలను ఉపయోగించి, ఈ రోజు ప్రభుత్వాన్ని ఆదేశించవలసిన అవసరం ఉంది. అందరికీ రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. మిగతా అన్ని విషయాలను వాయిదా వేసి, దయచేసి చర్చను వెంటనే ప్రారంభించాలని నేను కోరుతున్నాను.

SRI K. RAMULU (Metpally): Speaker Sir, as far as Adjournment Motions are concerned there is a definite rule governing the same. As regards my Adjournment Motion about setting up of a Bench of Supreme Court at Hyderabad, last time Sri Satyanarayana Rao made a submission that a resolution would be passed and it would be sent to the Supreme Court and the Government of India. That has not been taken up. My request to Mr. Satyanarayana Rao through you is to discuss this today.

డా.జి. విజయరామారావు : స్పీకర్ సార్, ప్రతి రోజూ శాసనసభ నియమాలకు, నిబంధనలకు అనుకూలంగా నడవడం లేదని మనమందరం చూస్తున్నాము. మరి ఈ రోజు గౌరవ సభ్యులు లేవనెత్తిన పరిటాల హత్య అంశం చర్చకు రావ్దదని ఎవరూ అనుకోవడం లేదు. ఇక్కడ అందరూ చర్చ కావాలనే అనుకుంటున్నారు. అయితే చర్చ ఏ నియమావళి కింద, ఎప్పుడు జరగాలి అనే దాని మీద రభస జరుగుతున్నది. అయితే ఈ సభలో రోజూ అనేక అంశాలకు సంబంధించి సమస్యలపైన చర్చలను నియమాలకు అనుకూలంగా లేవనెత్తడం లేదు. ఈ సభలో చాలా మంది సీనియర్ సభ్యులతోపాటు, కొత్త వారు కూడా ఉన్నారు. చాలా సందర్భాల్లో సీనియర్ మెంబర్లు నియమ నిబంధనలను పక్కన పెట్టేసి, ఆచార వ్యవహారాలంటూ, కస్టమ్స్ అంటూ గలటా చేశారు తప్ప సభను సక్రమంగా నిర్వహించడానికి సహకరించలేదు. సీనియర్ శాసనసభ్యులు చాలా సంవత్సరాల నుండి ఈ సభలో కొనసాగుతున్నారు. వాళ్లు నియమ నిబంధనలను పాటించడం ద్వారా కొత్త శాసనసభ్యులకు ఆదర్శంగా నిలబడాలి......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

సీనియర్ శాసనసభ్యులను చూసి కొత్త వాళ్లు నేర్చుకునేందుకు, సభా నియమాలను వంట పట్టించుకునేందుకు అవకాశం ఇవ్వాలి. ...

(తెలుగుదేశం నుండి అంతరాయం )

సహచర శాసనసభ్యుడి హత్య గురించి చర్చించవలసిందే. ఎవరూ దాంతో విభేదించడం లేదు. అలా ఎవరూ వ్యవహరించడం లేదు. ఎవరూ వద్దనడం లేదు. భవిష్యత్తులో కూడా ఈ శాసనసభ సక్రమంగా నడవాలి. నియమాలకు అనుగుణంగా నడవాలి. అయితే ఎవరయితే నియమాలను అతిక్రమిస్తున్నారో వారి పైన అవసరమయితే తమకు ఉన్న విశేషాధికారాలను మీరు వినియోగించవలసిన అవసరం ఉంది...

(ట్రెజరీ బెంచీల నుండి చప్పట్లు )

MR. SPEAKER: Before that, one suggestion is already expressed by Sri Devender Goud. He has already expressed.

(తెలుగుదేశం నుండి అంతరాయం )

శ్రీ ఇ. దయాకర రావు : మమ్మల్ని వెళ్లిపోమంటే వెళ్లిపోతాము.....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు పో ....పో ...అన్నారు)

శ్రీ ఇ. దయాకర రావు : మా బాధండీ ! మా తోటి శాసనసభ్యుడు చనిపోతే మాకు కాక ఇంకెవరికీ ఉంటుంది?

మిస్టర్ స్పీకర్ :అవునండీ, చర్చ గురించి మార్గం చెపుతున్నాను. ప్లీజ్ టేక్ యువర్ సీట్ .......

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : ఛైర్‌నే బెదిరించడం ఎంత వరకు న్యాయం ?

MR. SPEAKER: Members should aware. మీరు కూర్చోండి. రామకృష్ణుడుగారూ. నిన్న గవర్నర్ అడ్రస్ మీద ఆరు గంటల 28 నిమిషాల చర్చ జరిగింది. ఆ తరువాత ముఖ్యమంత్రిగారి రిప్లయ్ ఇవ్వవలసి ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రిగారి రిప్లయ్ అయిన తరువాత, ఆల్‌రెడీ బడ్జెట్ కూడా ప్రజెంట్ చేయబడింది కాబట్టి, దాని మీద కూడా ఈ రోజు డిబేట్ ఇనీషియేట్ కావలసి ఉంది. మీకు కూడా తెలుసు. ముఖ్యమంత్రిగారి రిప్లయ్ అయిన తరువాత formally we will launch the Budget and then take up discussion. ఈ రోజు టేకప్‌చేద్దాము. టేకప్ చేయాలంటే, I need the co-operation of all of you.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

నిన్న కన్‌క్లూడ్ కావాలి, ఎందుకు కన్‌క్లూడ్ కాలేదో మీకు తెలుసు. ...

(అంతరాయం )

శ్రీ ఇ.దయాకర రావు : ఈ రోజు రిప్లయ్ ఉంటుందని నిన్న మాకు మీరు చెప్పారా? నిన్ననే చెప్పవచ్చు కదా !

మిస్టర్ స్పీకర్ : అవునండీ, నిన్న మూడున్నర వరకు పూర్తి చేద్దామని ప్రయత్నం చేశాము....

(శ్రీ ఇ. దయాకర రావు నుండి అంతరాయం )

Take your seat, it is not proper. Now, we will finish the reply. After reply, initiation of discussion formally on the Budget. Then immediately we will take up discussion even though I have not received the notice. Government is also prepared to give some kind of statement on this. Kindly co-operate. We will finish the Question Hour, immediately CM's Reply and then I will take up the issue. You express your feelings on that.

ఉ.9.20

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, మనం బిఏసిలో అనుకున్నట్లుగా బిజినెస్ జరిగి, నిన్న రిప్లయ్ ఇచ్చి ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదు. రిప్లయ్ ఇవ్వకపోవడం వల్లే ఈ సమస్య వచ్చింది. గవర్నమెంట్ ఏమంటున్నది అంటే, మీరు ఫస్ట్ డే, సెకండ్ డే లేదా మూడో రోజు లేవనెత్తి ఉంటే చెప్పేవాళ్లము, ఈ రోజు రేయిజ్ చేశారు కాబట్టి మాకు ఇష్టం వచ్చిన రోజున జవాబు చెపుతామనే ధోరణిలో మాట్లాడుతున్నారు. ఈ రోజు చాలా ముఖ్యమైన ఇష్యూ ఉంది. ఒక సిట్టింగ్ మెంబర్ చనిపోయారు. అంచేత గవర్నర్ అడ్రస్ మీద రిప్లయ్ ఇవ్వాలంటే రెండు గంటలు పడుతుంది, కాబట్టి రిప్లయ్ తరువాత ఇచ్చినా ఏమి కాదు. కాబట్టి ముందుగా పరిటాల రవి హత్య విషయం తీసుకుని, దాని తరువాత గవర్నర్ అడ్రస్ మీద రిప్లయ్ ఇప్పించి, ఆ తరువాత బడ్జెట్ డిస్కషన్ ఇనీసియేట్ చేస్తే బాగుంటుంది. This is our submission. It is very

serious issue. మీరే అన్నారు తొమ్మిదన్నర వరకు క్వశ్చన్ అవర్ జరుగుతుంది, ఆ తరువాత రిప్లయ్ అన్నారు. We are asking as per the BAC decision. కాబట్టి ఇప్పుడే తొమ్మిదన్నర అవుతున్నది కాబట్టి ఈ ఇష్యూని చర్చకు తీసుకోండి.

MR. SPEAKER : I am sorry. I can't take it up now. This is not the way.

శ్రీ వై. రామకృష్ణుడు : గవర్నర్ అడ్రస్ మీద రిప్లయ్ తరువాత అయినా ఇవ్వవచ్చు. ఈ డిబేట్ అయిన తరువాత తీసుకోవచ్చు.

మిస్టర్ స్పీకర్ : తొమ్మిదిన్నర వరకే సభ నడిపిస్తాము, తొమ్మిదన్నర తరువాత నడవనీయం అనే విధంగా మాట్లాడుతున్నారు. This is not the way.

శ్రీ వై. రామకృష్ణుడు : తమరిని రిక్వెస్టు చేస్తున్నాను ....

Mr.Speaker : I am sorry. This is not the way.

Sri Y.Ramakrishnudu : I request the Chair to reconsider the decision of the Speaker.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా ....

శ్రీ ఇ.దయాకరరావు : చర్చకు పెడితే అయిపోతుంది కదా సార్ !

Mr.Speaker : It is not proper Dayakar Rao garu.

శ్రీ ఇ. దయాకరరావు : మమ్మల్ని వెళ్లిపోమంటే, వెళ్లిపోతాము.

(కాంగ్రెస్ సభ్యులు పో....... పో అని అన్నారు )

మైక్ అడిగితే ఇవ్వరు, చెప్పనీయరు ....

Mr.Speaker : Chandrababu Naidu garu, kindly advise your Member to take his seat.

(శ్రీ ఇ.దయాకరరావు మళ్లీ మమ్మల్ని వెళ్లిపోమంటే వెళ్లిపోతామంటూ వెల్ దగ్గరకు వచ్చి అనసాగారు)

(తిరిగి కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు పో ....పో.... అని అన్నారు)

డా.ఎన్. జనార్ధనరెడ్డి : (కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులనుద్దేశించి ) ★★* !

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం )

MR. SPEAKER: It is very un-becoming of a Senior Member. Please be restraint. It is not proper on your part.

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, శాసనసభలో వాడే భాషేనా అది?

మిస్టర్ స్పీకర్ : (డా.ఎన్. జనార్ధన రెడ్డినుద్దేశించి ) కనీస మర్యాద లేకుండా ఎట్లాండీ? What is this? Is this the way?

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు డా.ఎన్. జనార్ధనరెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాసాగారు )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇప్పుడే తమరు విన్నారు. వారు వాడిన భాష శాసనసభలో వాడదగిన భాషేనా ? వారు వాడిన మాటను నేను రిపీట్ చేయలేక సిగ్గుపడి తల వంచుకుంటున్నాను. వారు లేచి unconditionalగా I am sorry, నోరు జారానని మీకు చెప్పితే, వారికీ గౌరవం పెరుగుతుంది, వారి పార్టీ ప్రతిష్ఠ పెరుగుతుంది. ఆ అనాగరికమైన భాష మనుష్యులు వాడరు .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు కూడా డా.ఎన్. జనార్ధన రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు)

మిస్టర్ స్పీకర్ : (కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులనుద్దేశించి ) మీరు కూర్చోండి. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.....

(క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు పట్టుబడుతూనే ఉన్నారు )

అవునండీ I will ask him ...............

(ఈ దశలో శ్రీ జి.సూర్యారావు తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు )

Please take your seat. The Hon'ble Members are aware of all the rules and the procedure and the language to be used in the House. మైక్ ఉన్నా, లేకున్నా, మన రికార్డుల్లోకి ఎక్కినా, ఎక్కకపోయినా మాట్లాడేటప్పుడు కొన్ని సాంప్రదాయాలను పాటించాలి. I request all the Members to refrain from using the words which are not supposed to be used here. మీకు

---

* Expunged as per ruling given by the Chair on 23.2.05.

ఏదైనా ఆవేదన కాని, బాధ కాని ఉంటే, you have to express according to the the Parliamentary Practice. ఇక ముందు దయచేసి ఎవరూ కూడా ఆ విధంగా మాట్లాడవద్దు. So, please co-operate with the Chair.

(కాంగ్రెస్ సభ్యులు, డా.ఎన్. జనార్దనరెడ్డి క్షమాపణ చెప్పవలసిందే అంటూ పట్టుబట్టారు )

ప్లీజ్ టేక్ యువర్ సీట్స్ . మీరు కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : జనార్దనరెడ్డి తాను నోరు జారి మాట్లాడనని చెప్పి విత్‌డ్రా చేసుకుని, అన్‌కండిషనల్‌గా అపాలజీ చెప్పాలి. పాపం ఆయన లేచి చెప్పడానికి ప్రయత్నిస్తుండగా, రామకృష్ణుడుగారు చేయి పట్టుకుని కూర్చోపెడుతున్నారు. ఇదేమిటో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు :అధ్యక్షా .....

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )

(దానికి శ్రీ డి. నరేంద్రకుమార్ కూడా అంతరాయం కల్గిస్తూ మాట్లాడసాగారు )

శ్రీ కె.రోశయ్య : నరేంద్రా, ఆ భాష తప్ప ఇంకొక భాష రాదా?

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, రోశయ్యగారు లేచి మాట్లాడుతున్నారు. నేను ఏమన్నానో చెప్పమనండి. ఏమైనా అంటే వాళ్లు మా సభ్యులను అనరా? వారిని నేను ఒక్క మాట కూడా అనలేదు. చెప్పండీ, వారిని ఏమన్నానో రోశయ్యగారిని చెప్పమనండి. వారిని కూడా మీరు మందలిస్తే బాగుంటుంది. వాళ్లు ఎన్నిసార్లు ఇంతకంటే ఘోరంగా ప్రవర్తిసే, వారిని ఒక్కసారి కూడా మందలించలేదు. రోశయ్యగారిని చెప్పమనండి నేను ఏమన్నానో.

ఉ.9.30

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దీనిపైన చర్చ అనవసరం . వారు తమ గౌరవాన్ని నిలబెట్టుకోవాలంటే హుందాగా ప్రవర్తించాలి. వారు 'మిమ్మల్ని ఎవరినీ అనలేదు' అన్నారు. సంతోషం, మీరు ఎవరిని అన్నారు ఆమాట? నువ్వు వాడిన పదం మీ వారికి వర్తిస్తుందా? ' మిమ్మల్ని అనలేదు' అన్నావు. మీ పార్టీ వారిని అన్నావా?

మిష్టర్ స్పీకర్: ఎవరినీ అనడానికి వీలులేదు.

## తెలుగుదేశం పార్టీ సభ్యులు డా. ఎన్ జనార్ధన్ రెడ్డి ని సభ నుండి సస్పెండు చేయుట గురించి

SRI K.ROSAIAH: Sir, I beg to move:

"That under rule 300(2) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, Dr. N.Janardhan Reddy, the member named by the Hon'ble Speaker, be suspended from the service of the House for ten working days."

MR.SPEAKER: Ramakrishnudu Garu, please advise your member to express his regrets.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, రోశయ్యగారి నిజ స్వరూపం యిప్పుడు బయటపడుతోంది. జనార్దనరెడ్డిగారు హౌస్‌లో వున్నంతకాలం ఆయనకు భయం . అందువల్ల ఆయన్ను ఏదో ఒక విధంగా పంపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అధ్యక్షా, మీరు ఆయనకు మైక్ యివ్వలేదు. ఆయన ఏదో మాట్లాడారు. ఆయన క్షమాపణ చెప్పాలన్నప్పుడు, ఆయన లేచి ఏదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈలోపలే తీర్మానం పెట్టారు. జనార్దనరెడ్డి గారు ఈ హౌస్‌లో వుంటే వారి ఆటలు సాగవని వారి భయం . ఆయనను పంపించాలనే ప్రయత్నం, మంచి సాంప్రదాయం కాదు. మీరు ఆయనకు మైక్ యిచ్చి మాట్లాడనీయండి. ఆయనను చెప్పుకోనీయండి అధ్యక్షా.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తోటి శాసనసభ్యుడిని హత్యగావించడం ఎంత బాధాకరమో, తోటి శాసనసభ్యులను జంతువులతో పోల్చడం అంతే బాధాకరం . ఆరకంగా కాకుండా కొంత పొలైట్‌గా మాట్లాడవచ్చు. సాంప్రదాయాలకు అనుకూలంగా చెప్పవలసినవి చాలా వున్నాయి. అశోక్ గజపతిరాజు గారు మాట్లాడినప్పుడు మనం చూశాము. సుదీర్ఘంగా పరిపాలనలో వున్నప్పటికీ అల్లరి చేసే తీరు తామంటే ఇంతకంటే బాధాకరం మరొకటి లేదు. ఈ రోజు ప్రైవేట్ హాస్పిటల్స్‌కు సంబంధించిన అంశం ఎజెండాలో వుంది. ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రజలను మేస్తున్నాయి. చాలా యింపార్టెంట్ యిస్యూస్ వున్నాయి. మనకేమీ పట్టడం లేదు. ప్రజలు మనలను యిక్కడికి పంపించారు. జంతువులతో పోల్చడం చాలా బాధాకరం . మేము చాలా విచారిస్తున్నాము ఈ రకమైన ప్రవర్తనకు.

MR.SPEAKER: Motion moved. The question is:

"That under rule 300(2) of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, Dr. N.Janardhan Reddy be suspended from the service of the House for ten working days."

(Pause)

The motion was carried and Dr. N.Janardhan Reddy was suspended from the service of the House for ten working days.

( తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు పోడియం చుట్టూ గుమిగూడారు)

MR.SPEAKER: Today is a bad day. I request the Hon'ble Member to withdraw from the House.

(Interruptions)

MR.SPEAKER:  The House is adjourned for twenty minutes.

(The House then adjourned for twenty minutes at 9.30 a.m.)

( సభ తిరిగి 10.02 గంటలకు సమావేశమైనది.  గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR,.  SPEAKER :  Janardhana Reddy Garu, kindly withdraw from the House.  You are requested to withdraw from the House.

(గౌ. సభ్యులు సర్వశ్రీ కె. సుబ్బారాయుడు, కరణం బలరామ కృష్ణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, జి. సాయన్న, జి.ఎస్.ఎస్. శివాజి, ఇ. దయాకర రావు, పి. కేశవ్, బి.సి. గోవిందప్ప, భాంజ్‌దేవ్, డి. నరేంద్రకుమార్, కె. అచ్చన్నాయుడు, శ్రీమతి పి. అరుణ, పి. సుజాత  మరియు తెలుగుదేశం పక్షానికి చెందిన కొందరు సభ్యులు స్పీ కరు పోడియం వద్దకు వెళ్లి  *★★ **అంటూ నినాదాలిచ్చారు.**)

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : జనార్దన రెడ్డి గారూ, దయచేసి హౌస్ నుంచి విత్‌డ్రా కండి.  Please withdraw from the House.

( అంతరాయం)

* Expunged as per ruling given by  the Chair on 23-2-05

జనార్దన రెడ్డి గారూ మీరు విత్‌డ్రా కండి. I will ask you to kindly withdraw from the House.

(అంతరాయం)

జనార్దన రెడ్డి గారూ మీరు విత్‌డ్రా కండి. చంద్రబాబు నాయుడు గారూ ప్లీజ్ కూర్చోండి. (addressing the Members who were at the Podium) All of you kindly resume your respective seats. మీరు పోయి కూర్చోండి, నేను చెబుతాను.

(పోడియం వద్దకు వెళ్లిన గౌరవ సభ్యులందరూ తమ తమ స్థానాలకు వెళ్లారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

(అనుబంధము – 1)

**MR. SPEAKER : Except the questions which have been postponed, the rest of the questions are deemed to have been answered.**

(Interruptions)

## సభా కార్యక్రమముం

MR. SPEAKER : Janardhana Reddy Garu, I request you to kindly leave the House. Then I will ask the Leader of the Opposition to speak.

( పోడియం వద్దకు వెళ్లి తిరిగి వచ్చిన సభ్యులందరూ తిరిగి స్పీకరు పోడియం వద్దకు వెళ్లి గట్టిగా నినాదాలిచ్చారు. అంతరాయం)

జనార్దనరెడ్డి గారూ, మీరు హౌసు నుంచి విత్‌డ్రా కండి. తర్వాత చంద్రబాబు నాయుడు గారు మాట్లాడతారు. I am sorry. Otherwise, I am forced to name you. Kindly resume your seats. You are obstructing the proceedings of the House. మీరు కూర్చున్నాక లీడరాఫ్‌ద అపోజిషన్ మాట్లాడతారు. హౌసులో ఎథిక్స్ మెయిన్‌టెయిన్ చేయాలి. sorry I will not allow anything. జనార్దన రెడ్డి గారూ విత్‌డ్రా కండి.

ఉ 10 . 10

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు* ★★ అని నినాదాలు చేయసాగారు )

* Expunged as per ruling given by the Chair on 23-2-05

మిస్టర్ స్పీకర్ ః జనార్ధన రెడ్డిగారూ, ముందు మీరు విత్‌డ్రా కండి . తరువాత చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతారు . పోయి కూర్చోండి . ......... ఇక్కడ ఎథిక్స్, లాంగ్వేజ్ మెయిన్‌టెయిన్ చేయాలి . జనార్ధన రెడ్డిగారిని విత్‌డ్రా చేసుకోమనండి . ......... విత్‌డ్రా కావాలి . మీరు పోయి కూర్చోండి . జనార్ధన రెడ్డిగారు విత్‌డ్రా చేసుకుంటారు .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు ఏకపక్ష నిర్ణయం నశించాలి అని నినాదాలు చేయసాగారు )

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move :

" That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly the following Members to be named by Hon'ble Speaker be suspended from the service of the House for ten days with effect from today:

Sri N. Amarnath Reddy
Smt Padala Aruna
Sri K. Atchan Naidu
Sri Babu Ramesh
Sri Karanam Balarama Krishna Murthy
Sri R.P. Bhanjdev
Sri E. Dayakar Rao
Sri T. Devender Goud
Sri B.C. Govindappa
Sri K. Harishwar Reddy
Smt G. Jayalakshmamma
Sri P. Jaya Prakash
Sri K. Jogulu
Sri K. Kalavenkat Rao
Sri P. Kesav
Smt L. Lalitha Kumari
Sri A.S. Manohar
Sri S. Maruthi
Sri K. Mohan Rao
Sri V. Narendra Reddy
Sri D. Narendra Kumar
Sri Ch. Rajeswara Rao
Sri Y. Ramakrishnudu
Sri P. Ranganayakulu
Sri Kothapalli Subbarayudu
Kum. P. Sujatha
Sri G.S.S. Shivaji
Smt A. Uma Madhava Reddy
Sri Devineni Uma Maheshwar Rao "

MR. SPEAKER: Motion moved. The question is:

" That under sub rule 2 of Rule 300 of Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly the following Members to be named by Hon'ble Speaker be suspended from the service of the House for ten days with effect from today:

Sri N. Amarnath Reddy
Smt Padala Aruna
Sri K. Atchan Naidu
Sri Babu Ramesh
Sri Karanam Balarama Krishna Murthy

Sri R.P. Bhanjdev
Sri E. Dayakar Rao
Sri T. Devender Goud
Sri B.C. Govindappa
Sri K. Harishwar Reddy
Smt G. Jayalakshmamma
Sri P. Jaya Prakash
Sri K. Jogulu
Sri K. Kalavenkat Rao
Sri P. Kesav
Smt L. Lalitha Kumari
Sri A.S. Manohar
Sri S. Maruthi
Sri K. Mohan Rao
Sri V. Narendra Reddy
Sri D. Narendra Kumar
Sri Ch. Rajeswara Rao
Sri Y. Ramakrishnudu
Sri P. Ranganayakulu
Sri Kothapalli Subbarayudu
Kum. P. Sujatha
Sri G.S.S. Shivaji
Smt A. Uma Madhava Reddy
Sri Devineni Uma Maheshwar Rao "

{PAUSE}

The motion was adopted and the Members were suspended for ten days from the service of the House.

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు *★★ అని నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: I request the suspended Members to please withdraw from the House.

( సస్పెండ్ చేయబడి గౌరససభ్యులు మార్షల్స్ సభనుండి బయటకు తీసుకుని పోసాగారు )

I once again request the suspended Members to withdraw from the House.

{Interruptions}

ఉ.10.20

MR. SPEAKER: {Addressing the Leader of Opposition} You must have noticed the incidence that has taken place in the House, wherein the Hon'ble Member has expressed certain unparliamentary words.

* Expunged as per ruling given by the Chair on 23-2-05

{Interruptions}

SRI N. CHANDRABABU NAIDU (Kuppam): I have been asking for the mike for the past one hour. నాకు మైకు ఇస్తారా ఇవ్వరా అనేది ముందర చెప్పండి. I am requesting you.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

అది కాదండీ, ఈ హౌజ్‌లో అందరూ ఆలోచించుకోవాలి.

MR. SPEAKER: Kindly listen to me. I am asking you to withdraw the unparliamentary words that are expressed.

( అంతరాయం )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మీరు వినాలి కదా. దయచేసి మీరు వినండి. నేను ఇప్పుడే కాదు, జనార్ధన రెడ్డి గారిని మీరు నేమ్ చేసినపుడు, రోశయ్య గారు మా వాళ్లని సస్పెండ్ చేసినపుడు కూడా నేను లేచి మిమ్మల్ని అడిగాను. కాని మీరు నాకు అవకాశం ఇవ్వలేదు. మళ్లీ ఈ హౌజ్ రీ–అసెంబుల్ అయిన తరువాత నేను లేచి మీకు అపీల్ చేయడానికి ప్రయత్నం చేసాను. ఈ చెయిర్‌ను అట్రాక్ట్ చేయాలంటే ' ఆర్ట్ ఆఫ్ అట్రాక్షన్ ' నేర్చుకోవాలని మీరే అన్నారు.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఈ రోజు ఉదయం ఈ ఇస్యూ జరిగిన తరువాత, ఫ్లోర్ లీడర్స్ అందరూ కూడా ఆలోచించుకోవాలి. రాష్ట్రంలో వుండే ప్రజానీకం అందరూ ఆలోచించుకోవాలి. జరిగిన విషయం గురించి ఆలోచించుకోవాలి.

( తిరిగి అంతరాయం )

మీరు వెక్కిరించొచ్చు, మీ ఇష్ట ప్రకారమే చేయవచ్చు. కాని మీ యొక్క బెదిరింపులకు భయపడే వారు ఎవరూ లేరిక్కడ. ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. ఈ హౌజ్‌లో మనం ప్రజాస్వామ్యంలో వున్నాము కాని ఒక *★★ నాయకత్వంలో ఈ హౌజ్ లేదని అందరూ గుర్తు పెట్టుకోవాలి. కాని ఇక్కడ అదే జరుగుతున్నది. బయట మమ్మల్ని చంపుతున్నారు. ఈ హౌజ్‌లో మీరు మా నోరు నొక్కుతున్నారు. ' ఈజ్ ఇట్ ది వే ' అని అడుగుతున్నాను. ప్రజాస్వామ్యం ఈ హౌజ్‌లో ఖూనీ చేయబడింది. ఆ విషయంలో మా ఆలోచనా, మా బాధా మీకు చెప్పాలనుకున్నాము. కాని మీరు వినే పరిస్థితులలో లేరు. అందుకే చెబుతున్నాను.

పరిటాల రవీంద్రను హత్య చేస్తే, ఇదే హౌజ్‌లో మేము మాట్లాడాలని ప్రయత్నం చేస్తే మీరు మాట్లాడనివ్వరు. ఈ హౌజ్‌లో సభా సాంప్రదాయాల కోసం, ముఖ్యమంత్రి గారి కొడుకు పేరు ఎఫ్.ఐ.ఆర్.లో వుంటే కూడా, ఆయన సంతాప తీర్మానం ప్రవేశ పెడితే మేము విన్నాము.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : అది కాదండీ, మీరు రిగ్రెట్స్ చెబుతున్నారా ? You cannot get into the subject.

---

* Expunged as per ruling given by the Chair on 23-2-05

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మీరు అర్థం చేసుకోవాలి.

MR. SPEAKER: I am asking you to withdraw the unparliamentary words that are expressed.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అది కాదండీ, నేను ఎందుకు అంటున్నానో మీరు అర్థం చేసుకోవాలి. ఈ రోజు తెలుగుదేశం పార్టీ నాయకులకు కాని, కార్యకర్తలకు కాని ప్రాణాలు వుంటాయనే నమ్మకం లేదు. ఈ ముఠా నాయకుడి ....

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: Please listen to me. I have to clarify to you.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మేము ప్రజాస్వామ్యం కోసం పోరాడతాము, ప్రాణాలను అర్పిస్తామని మీకు మనవి చేస్తున్నాను. మేము చెప్పేది ప్రాణానికి భయపడి కాదు, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి. ఈ రోజు ఈ హౌజ్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ చేయబడింది. ఆ విషయం గురించి చెబుతున్నాను. బాధలు అందరికీ వుంటాయి.

MR. SPEAKER: Please take your seat Chandrababu Naidu garu. I have to clarify. దయచేసి మీరు వినండి. జనార్ధన రెడ్డిగారు ఏదైతే పదం వాడారో, ఆ తరువాత ఆ మాటను విత్‌డ్రా చేయమని నేను మైకు ఇచ్చాను. But he did not withdraw it. నేను చెబుతున్నాను కదా, దయచేసి మీరు వినండి. మోషన్ మూవ్ చేసిన తరువాత ఆయనను హౌజ్ నుంచి విత్‌డ్రా అవమని చెప్పాను.

( శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుచే అంతరాయం )

ముందు నేను చెప్పేది వినండి. ఆయన హౌజ్ నుంచి విత్‌డ్రా అయిన తరువాత I said that I will call the Leader of Oppostion to express regrets. ఏదైనా ఒక మాట జారినపుడు పొరపాటు జరిగిందని చెప్పడానికి అవకాశం ఇచ్చాను. But even after giving the mike, he did not express regrets. అందుకనే మోషన్ మూవ్ చేయడం జరిగింది. After adopting the motion, I asked the Member to withdraw from the House and then I will call the Leader of Opposition to speak.

ఎందుకంటే ఈ హౌజ్‌లో వారు ఏదైతే భాష వాడారో, దానిపైన రిగ్రెట్స్ చెప్పడానికి వారికి అవకాశం ఇచ్చాను, కాని వారు చెప్పలేదు. వారు చెప్పకపోతే మోషన్ మూవ్ అయింది. ఆ తరువాత వారిని హౌజ్ నుంచి విత్‌డ్రా అవమని చెప్పాను. అటు తరువాత లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌కు అవకాశం ఇస్తే, the Leader of Opposition can also express regrets on behalf of the Member అని చెప్పాను. కాని ఆ సభ్యుడు ఇక్కడనే కూర్చుని మాట్లాడతానంటే ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పాను. ఎందుకంటే, మోషన్ మూవ్ అయింది. ఒకసారి మోషన్ మూవ్ అయిన తరువాత -- this issue is relating to the House.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఈ హౌజ్‌లో అటువంటి సాంప్రదాయాలు లేవా ?

మిస్టర్ స్పీకర్ : దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. మీరు సబ్జెక్ట్ మాట్లాడండి ఈ రోజు. కాని ముందర మీ సభ్యుడి తరపున రిగ్రెట్స్ చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, సమావేశాలు ప్రారంభమై నేటికి 7 రోజులైంది. ఈ హౌజ్‌లో 9 నెలలుగా రెపీటెడ్‌గా మీ దృష్టికి తీసుకువచ్చాము, బి.ఎ.సి.లో మాట్లాడాము. పరిటాల రవిని చంపేయబోతున్నారు, హత్య జరగబోతోందని పదే పదే మీ దృష్టికి తీసుకువచ్చాము. అదే మాదిరిగా ఈ సభ దృష్టికి తీసుకు వచ్చాను.

మిస్టర్ స్పీకర్ : మీరు డీవియేట్ కాకండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఎందుకు జరిగిందో చెప్పాలి కదా. సీక్వెన్స్ అవసరం లేదా ?

MR. SPEAKER: It is a question of language used by your Member.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : మేము అదే విషయాన్ని ఇదే హౌజ్‌లో 9 నెలలుగా చెబుతూనే వున్నాము. 47 మంది తెలుగుదేశం కార్యకర్తల్ని, నాయకులని చంపితే .....

మిస్టర్ స్పీకర్ : ముందు మీరు రిగ్రెట్స్ చెప్పండి, ఆ తరువాత నేను ఈ రోజే డిస్కషన్ అలౌ చేస్తాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : ఎందుకు జరిగిందో చెప్పాలి కదా.

మిస్టర్ స్పీకర్ : లాంగ్వేజ్‌కు సంబంధించి మీరు చెప్పాలి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అసలు ఏ మి జరిగిందో మీరు వినాలి కదా.

మిస్టర్ స్పీకర్ : సబ్జెక్ట్‌ను చర్చిద్దామనే అంటున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :*★★

మిస్టర్ స్పీకర్ : మీరు రిగ్రెట్స్ ఎక్స్‌ప్రెస్ చేయాలి కదా.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : రాష్ట్ర ప్రజలకు జరిగిందేమిటో తెలియాలి కదా. మా వెర్షన్‌ను మీరు వినాలి కదా.

మిస్టర్ స్పీకర్ : లాంగ్వేజ్‌కు సంబంధించి, వారు వాడిన భాషకు మీరు రిగ్రెట్స్ చెప్పండి.

* Expunged as per ruling given by the Chair on 23-2-05

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అన్నీ చెబుతాను. వారు చెప్పలేదు, నన్ను చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ ః వారు వాడిన భాష మీద రిగ్రెట్స్ చెప్పమన్నాను, వారు చెప్పలేదు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః ★★

( అంతరాయం )

మీరు ఏది చెబితే అది జరగాలి, లేకపోతే తీర్మానం పాస్ చేస్తారు, సస్పెండ్ చేస్తారు. చెయ్యండి. ఇంకొక 10 రోజుల పాటు సస్పెండ్ చెయ్యండి. నిన్నా, మొన్నా కూడా మీరు చూసారు. ఈ హౌజ్‌లో మేము సభా సాంప్రదాయాల ప్రకారం, ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోవాలని, గవర్నర్ గారి అడ్రస్ మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడదామని మేము సంకల్పించాము. ప్రభుత్వం సంతాప తీర్మానం పెట్టినపుడు, ముఖ్యమంత్రి గారి కుమారుడి పేరు ఎఫ్.ఐ.ఆర్.లో వున్నా కూడా సభా సాంప్రదాయాల ప్రకారం ఆయన మోషన్ మూవ్ చేస్తే మేము వినడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః ముందు మీరు రిగ్రెట్స్ చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః మాకు ఎంత బాధ వుంటుందో అర్థం చేసుకోండి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో మీరు వినాలి కదా. ఈ రోజు గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడాలని .......

మిస్టర్ స్పీకర్ ః ముందు ఇవన్నీ అయిన తరువాత వారిని లోపలకు పిలుస్తానని చెబుతున్నాను. వారు వచ్చిన తరువాత మీరు సబ్జక్ట్ పై మాట్లాడవచ్చు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః *★★ అసలు ఏమి జరిగిందో నేను చెప్పాలి కదా.

MR. SPEAKER: I have asked you to express regrets. Kindly listen to me. I do not want to run the House without the Leader of Opposition. మీరు దయచేసి వినండి. మీరు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః ఉదయం నుంచీ ఏమి జరిగిందో అదైనా చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ ః మీకు ఇప్పుడు మైకు ఇచ్చింది, మీ సభ్యులు యూజ్ చేసిన లాంగ్వేజ్ పైన రిగ్రెట్స్ చెప్పడానికి.

ఉ.10.30

మిస్టర్ స్పీకర్ః మీరు దయచేసి వినాలి.

---

* Expunged as per ruling given by the Chair on 23-2-05

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మేము విన్నాము, మీరూ దయచేసి వినాలి..

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు ఏదయితే భాష వాడారో, అది పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో మంచిది కాదు. పార్లమెంటరీ సాంప్రదాయంలో ఇటువంటి భాష మాట్లాడితే బాగుండదు. నోరు తప్పారు, ఏదో అయిపోయింది. కాబట్టి వారికి రిగ్రెట్స్ చెప్పడానికిగాను అవకాశం ఇచ్చినా, మైక్ ఇచ్చినా వారు రిగ్రెట్స్ చెప్పలేదు. నోరు జారానని ఏదో ఒక మాట చెబితే అది రికార్డ్ స్ట్రైట్ అయ్యేది. సభ యొక్క ఉన్నత విలువలను కాపాడే బాధ్యత మన మీద ఉంది. నేను జనార్ధనరెడ్డిగారికి మైక్ ఇచ్చాను. వారు మాట్లాడలేదు. చెప్పలేదు. ఆ తరువాతనే మోషన్ మూవ్ అయింది. మాట్లాడండిఅని వారితో చెప్పాను. మీరు రిగ్రెట్స్ చెప్పండి. స్లిప్ ఆఫ్‌ది టంగ్ కావచ్చు, ఏదో పొరపాటు అయిందని చెప్పమని చెప్పాము. వారు మాట్లాడుతూ చెప్పలేకపోయారు. అటువంటి మాటలు సభలో అంటూ ఉంటే, ఎలా కొనసాగుతాము? It is not good in Parliamentary Practices. It is something which is degrading our own selves and degrading the dignity of the House and degrading the State. We cannot allow such things. We have moved a Resolution asking him to withdraw. మీరు రిగ్రెట్స్ చెప్పండని ఒక మాట చెప్పాను. వారు చెప్పలేదు. వారు అలా చెప్పనప్పుడు రెజల్యూషన్ చేయవలసి వచ్చింది. వారు వారి మాటలు విత్‌డ్రా చేసుకున్న తరువాత ప్రతిపక్ష నాయకులు మాట్లాడతారని చెప్పాను. వారు విత్‌డ్రా చేసుకోలేదు. వారిని వెళ్లమని చెప్పడం జరిగింది. వారు వెళ్లలేదు. మిగతా సభ్యులందరూ ఇక్కడకు వచ్చారు. . It is a question of degrading the House. I am not talking of the subject. సబ్జక్ట్ టేకప్ చేస్తానని చెప్పాను. Subject is equally important. We are not denying that. But the subject will be taken up today. ఏ విధంగా టేకప్ చేయాలో చెప్పాను. స్పీకర్ పవర్స్ యూజ్ చేసి 304 నోటీస్ లేకపోయినా కూడా అలా చేస్తున్నానని చెప్పాను. ఆ తరువాత ఆ మాట మాట్లాడినప్పుడు, అది బాగుండదు, ఇది మన గౌరవాన్ని మనం కోల్పోయిన వారమవుతామని చెప్పాను. ఒక్క మాట రిగ్రెట్‌అని చెబితే బాగుంటుంది. అందుకుగాను మీకు చెప్పాను. After removing everybody, I requested the Leader of the Opposition. మాట్లాడుతూ, regrets చెబితే వెంటనే వారిని పిలవవచ్చు అనుకున్నాం. Kindly express regrets. I will call them back. తరువాత ఆ సబ్జక్ట్‌ని చర్చించినప్పుడు మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఇదే హౌజ్‌లో ఉదయం నుండి మా సభ్యులు బాధలో ఉన్నారు. మా మెంబర్‌ని చంపారు. వారి మెంబర్‌ని చంపితే వారికి ఎంత బాధ ఉంటుందో, అప్పుడు వారికి అర్థమవుతుంది. మా కుటుంబ సభ్యులు పోతే ఎంత బాధ పడ్డామో, అంత బాధ మేము పడ్డాము.

( అంతరాయం )

ఉదయం సభ్యులు మాట్లాడారు. మీరు చెప్పారు. మేము కొంత మంది ఇక్కడ ఉన్నాము. మేము అంతా కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నాము. రికార్డ్‌లో, మైక్‌లో ఎక్కడా రాలేదు. సరే, అది వచ్చిన తరువాత మీరు అడిగారు, ఆయన చెప్పలేదు. మమ్ములను అడిగారు. ఏదయినా ఒక సభ్యుడిని సస్పెండ్ చేసేప్పుడు, ఆ లీడర్‌ని అడగడం సాంప్రదాయం, అది మీరు పాటించలేదు. అదే విధంగా రోశయ్యగారు చేశారు. ఇదే హౌజ్‌లో చాలా విషయాలు ఈ విధంగా వచ్చినప్పుడు, ఏదైనా రికార్డ్ కానప్పుడు ఆ విధంగా వచ్చిన తరువాత ఆయనను అడగాలి. అడిగారు. ఫ్లోర్ లీడర్స్ అందరిని అడగవచ్చు. మేము ఆయనను కన్విన్స్ చేసి మీరు చేసింది తప్పు, లేకుంటే ఇది కరెక్ట్ కాదు, మీరు కూడా చెప్పాలని చెప్పవచ్చు. అలా చెప్పేవారము. ఆ అవకాశం మీరు ఇవ్వలేదు.

అలా అవకాశం ఇవ్వకుండా వెంటనే సస్పెన్షన్ మూవ్ చేశారు. అదీ 10 రోజులకు మూవ్ చేశారు. హౌజ్‌ని కాసేపు అడ్జర్న్ చేశారు. మేము లోపల కూర్చొని ఇక్కడకు వచ్చాము. ఇక్కడ వచ్చిన తరువాత, మీ దృష్టికి రావడం కోసం చేయి పైకి ఎత్తాను. కొంత సమయం లేచి నిలబడ్డాను. మా మెంబర్స్ ఇక్కడకి వచ్చారు. ఇదే హౌజ్‌లో సస్పెండ్ తరువాత కూడా చర్చలు జరిగిన సంధర్భాలు చాలా ఉన్నాయి. ఆ విధంగా చర్చించిన తరువాత ఆ మెంబర్‌ని కన్విన్స్ చేసి సస్పెన్షన్ రివోక్ చేయడమూ, అసలు ఆ మెంబర్ ఒప్పుకోకపోతే, ఏమి చేయాలో ప్రొసీడ్జర్ ఉండేది. ఇది చాలా స్పష్టంగా కనబడుతోంది మా బాధ మీకు చెప్పాము. నేను ఈ సెషన్ ప్రారంభమయినప్పటి నుండి మా బాధను ఒక ప్రక్క బాధ పడుతూ, ఇంకో ప్రక్క మీకు సహకరిస్తూ వచ్చాము. మేము మీ బ్రేక్‌ఫాస్ట్‌కి కూడా రాలేదు. ఆ రోజు చెప్పాము. మాకు బాధగా ఉంది. మేము రాలేకపోతున్నామని చెప్పాము. కనీసం మా మెంబర్‌ని చంపినప్పుడు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉంది. మీరయినా సరే, మీ మెంబర్ చని పోయారు, మెంబర్ ఎన్నో సార్లు సెక్యూరిటి అడిగారు. ఐయామ్ సారీ ఫర్ దట్‌అని, మీరు ఒక్క మాట చెప్పలేకపోయారు. కనీసం ఆ కుటుంబాన్ని కూడా మీరు పరామర్శించలేకపోయారు. దానికి మేము బాధ పడుతున్నాము. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయకపోయినా, మంత్రులు చేయకపోయినా, మేము బాధ పడము. స్పీకర్‌గా ఉండే వ్యక్తి అందరిని సమానంగా చూస్తారని అనుకుంటున్నాము. అలాంటిది మీరు చేయలేకపోయారు. 6 రోజులు సభా సాంప్రదాయాన్ని మేము పాటించాము. నిన్న మీరు పూర్తి చేస్తామన్నారు. నిన్నటి అజెండా పూర్తి చేయలేదు. ఈ రోజు అదే తరహా వచ్చింది. ముందుగానే ప్రిపేర్ అయ్యారు. పరిటాల రవిది ఉంది, ఈ రాజకీయ హత్యలు, ప్రభుత్వ హత్యను ఖండించాలనే ఉద్ధేశ్యంతో ముందుకు వచ్చాము. కనీసం దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలనుకున్నాము. మా వాళ్లు చాలా సార్లు మాట్లాడుతున్నారు. ఫాక్షన్ మర్డర్స్ పోవాలని అన్నారు. దాని కోసం కూలంకషంగా దీని మీద చర్చ జరగవలసిన అవసరం ఉంది. మీరు దీనిని ప్రోత్సహిస్తున్నారు. ఒక ఫాక్షన్ లీడర్ ముఖ్యమంత్రి అయినప్పుడు దీనికి పరాకాష్ట......

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఆ విషయం చర్చ చేద్దామని చెప్పానుకదా. దయచేసి కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః దీని పైన మీకు తెలుసు. ఆల్ ఇండియా లెవెల్‌లో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టింది. ఢిల్లీకి వెళ్లి వచ్చాము. కాన్‌స్టిట్యూషనల్ అథారిటీని కలిసి వచ్చాము. ప్రజా ఉద్యమం చేశాము. అన్ని చేసిన తరువాత ఈ హౌజ్‌లో కూర్చొని మేము చెప్పలేనప్పుడు కనీసం మాకు అవకాశం ఇవ్వండి, ఒక్కసారి మాకు బాధ వచ్చినా, మరొకటి అయినా మీ ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. కనీసం ఇంత వచ్చిన తరువాత ఈ రోజు జరిగింది మీరు ఒక్కసారి ఆలోచించాలి. ఇది ప్రజాస్వామ్యానికి మంచిదా? ఈ రోజు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం హత్యకు హత్య సిద్ధాంతం. తెలుగుదేశం పార్టీ హత్యలు జరిగినా శాంతి కావాలనే కోరుకుంటున్నది...

MR.SPEAKER: Please conclude. I am sorry. This is not done. I have given you mike to express regrets. It is not proper. Kindly understand. I have allowed the discussion. The question here is సబ్జక్ట్ అంటున్నారు. ఆ సబ్జక్ట్ పైన మాట్లాడేటప్పుడు చెప్పవచ్చు. సభ్యులు సభలో మాట్లాడింది, అది మంచి సాంప్రదాయం కాదు. ఆ మాట్లాడిన మాటలు విత్‌డ్రా చేసుకోమని చెప్పాము. దయచేసి మీరు వినాలి.

శ్రీ కె. రోశయ్యః తమరిని క్లారిఫికేషన్ అడగదలచాను. ఇక్కడ సభలో ఏమి జరుగుతోంది? అజెండాలో ఉన్న అంశం ఏమయినా టేకప్ చేస్తున్నారా. సభలో జరిగిన తీరుకు నేను మోషన్ మూవ్ చేసేప్పుడు, గౌరవ ప్రతిపక్ష నాయకుల పట్ల ఉన్న గౌరవంతో వారి పేరు మినహాయించాను. ఎందుకంటే, వారు సభలో ఉంటే, జరిగిన పొరపాటు అనండీ, నోరు జారడం అనండీ, అలవాటు అనండి, దానికి ఏమి భాష్యం చెప్పినాకానీ వారు మాట్లాడిన మాట పైన ఏదయినా స్పందించి చెబుతారని అనుకుంటే, వారు అది వదిలిపెట్టి, సమర్ధించుకునే దోరణితో విషయాన్ని వెనకాల నుండి పూర్వం చర్చంతా తీసి అందులో కూడా సభా నాయకులైన ముఖ్యమంత్రిని పదే పదే వాడకూడని భాషతో అంటూ, అసలు విషయం ప్రక్కనపెట్టి మాట్లాడారు. అది సబబా? ప్రతిపక్ష నాయకులకి గౌరవప్రదంగా ఉంటుందా? వారు అసలు విషయం వదిలిపెట్టారు. ఒకవేళ జరిగిన సంఘటనపట్ల వారికి ఇష్టం లేకపోయినా, వారు అధికారంలో 9 సంవత్సరాలు ఈరాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్య మంత్రిగా ఒక మాట మందలింపుగా మా సభ్యుడు మాట్లాడిన మాట పొరపాటుఅని అంటారేమోనని అనుకున్నాము.అలా అనకపోగా ఏమిటి ఈ తిట్ల పురాణం? ఏ రూల్ క్రింద అలా చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులనే గౌరవం మేము ఉంచితే, వారు కూడా ఆ గౌరవాన్ని కాపాడుకోవాలి. అంతేకానీ, అవకాశం ఇచ్చారు కదాఅని అనేక ఇతర విషయాలను మాట్లాడడం కాదు. అవన్నీ ఇప్పుడు కాదు ప్రస్తావించేది. వారికి ఓపిక ఉంటే, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద గౌరవ ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పిన తరువాత మళ్లీ చర్చ వస్తుంది. అప్పుడు వారిని మాట్లాడమనండి.అప్పుడు తప్పకుండా పరిటాల రవి హత్య గురించి చర్చిద్దాము. అప్పుడు ఏమి మాట్లాడాలో మాట్లాడదాము. అంతేగానీ, ఇది అదునుగా తీసుకొని ఆ విషయాలలో దయచేసి వెళ్లనద్దని ఇప్పుడైనా సభను సవ్యంగా నడుపుకుందామనీ, దయచేసి అజెండా టేకప్ చేద్దామని తమద్వారా వారిని కోరుతున్నాను...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ప్రత్యేకంగా మీరు ప్రొటెస్ట్ అంటే ఇస్తాను. ప్రొటెస్ట్ కొరకే కాదు. రిగ్రెట్స్ చెబితే వారిని పిలుద్దామనే ఉద్ధేశ్యంతో చెప్పాము. మీరు ప్రొటెస్ట్ చేయాలనుకుంటే చేయండి.

ఉ.10.40

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ రోజు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము. ఎవరి దయాదాక్షిణ్యాలపైనా లేము. రోశయ్య గారి దయాదాక్షిణ్యాలపైన లేము. *★★ వారి దయాదాక్షిణ్యాల పైన లేము. ప్రజలు ఎన్నుకొంటే ఇక్కడకు వచ్చాము. ఈ సభలో అప్రజాస్వామ్యం చోటు చేసుకొంటోంది. టాలరెన్స్ లేకుండా పోయింది. ప్రధాన ప్రతిపక్షం యొక్క నోరు మూయించాలన్న ఉద్ధేశ్యమే తప్ప మరొకటి కనిపించడం లేదు. మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని ఎన్నిసార్లు అడిగినా మీరు మాకు అవకాశం ఇవ్వలేదు. ఎప్పుడైనా సభలో కొన్ని సంఘటనలు చోటు చేసుకొన్నప్పుడు, వెంటనే ఫ్లోర్‌లీడర్స్‌ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని, అవసరమైతే సభని కొంత సేపు వాయిదా వేసి, ఏమి చేయాలో ఆలోచిస్తారు. గతంలో ఇటువంటి సాంప్రదాయాలను పాటించారు. కానీ, ఆ విధంగా మీరు పాటించకుండా, మా పార్టీ సభ్యులను సస్పెండ్ చేశారు. ఇది ముందుగా ఊహించుకొన్నట్లు దీనిని బట్టే అర్ధమౌతోంది. ఏ విధంగానైనా ప్రతిపక్షం నోరు మూయించాలని డిటర్మిన్ చేసుకొన్నారు. ఏమైతే ప్రభుత్వ హత్యలు జరుగుతున్నాయో, ఆ ప్రభుత్వ హత్యలను చర్చించకుండా చేయడానికి ఒక పన్నాగం పన్ని ఈ విదాంగా చేశారని చెపుతున్నాను. రోశయ్యగారు ఇంతకంటే వల్గర్ ల్యాంగ్వేజ్‌ని ఇదే సభలో మాట్లాడారు. రాజశేఖరరెడ్డి గారు కూడా ఇంతకంటే 'ఫిల్తీ ల్యాంగ్వేజ్' అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడారు. అదే విధంగా సభయొక్క హుందాతనాన్ని పోగొట్టారు.

---

* Expunged as per ruling given by the Chair on 23-2-05

మిస్టర్ స్పీకర్ :- గౌరవసభ్యులు మాట్లాడిన దానిపైన చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఈ రోజు జరిగింది చాలా బాధాకరం. మా మెంబర్స్‌ని బయట చంపుతున్నారు. లోపల (సభలో) మా నోరు నొక్కుతున్నారు. మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఏ విధంగానైనా ప్రధాన ప్రతిపక్షం నోరు మూయిస్తే తప్ప, మీరుచేసే అవినీతి కార్యక్రమాలు, ప్రభుత్వ హత్యలు ఎదుర్కోలేమని అనుకొంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 7కోట్ల60లక్షల జనాభా ఈ హౌజ్‌లో ఏమి జరుగుతోందో గమనిస్తున్నారు. రోశయ్య గారు.....

మిస్టర్ స్పీకర్ :- దయచేసి వినండి. It is not proper Chandrababu Naidu Garu. ఒక సభ్యుడు మాట్లాడిన మాటలపై ఇష్యూ ఉంది. I have given you ample time. I have asked the Leader of the Opposition to stay back.

SRI N.CHANDRABABU NAIDU : [*]★★

MR.SPEAKER : Kindly complete. It is not proper. I have told that నార్మల్ సాంప్రదాయం ప్రకారంగా అపోజిషన్‌లో ఉంటూ మీరు సస్పెండ్ అయ్యేప్పుడు the entire opposition is named. But here, I have not named the Leader of the Opposition so that you will have a chance. ఒక అవకాశం ఉంటుంది. మీరు రిగ్రెట్స్ చెపుతారు. మిగతా సభ్యులని పిలుస్తారు. You have to maintain the tradition. But you did not do that.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :-మా ఉద్దేశ్యం ఏమంటే, వారు, మీరు తొందర పడ్డారు. తొందరపడి మళ్లీ నన్ను రిగ్రెట్స్ చెప్పమంటారా? మీరు చేసిన తప్పుకి నన్ను రిగ్రెట్స్ చెప్పమంటారా? ఇదంతా కావాలనే రూలింగ్ పార్టీ వారు చేశారు. ముందుగా ప్లాన్ చేసుకొని వచ్చారు. రోశయ్య గారు సభలో లేని సభ్యుల పేర్లు చదివే పరిస్థితికి వచ్చారు. మీరు చేసింది అప్రజాస్వామిక చర్య. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఈ విధంగా బెదిరించి మా నోరు మూయించలేరని మనవి చేస్తున్నాను. మీరు 5నిమిషాల్లోనే తెలుగుదేశం శాసనసభ్యులను సస్పెండ్ చేయాలనే ఒక నిర్ణయం తీసుకొన్నారు.

మా శాసనసభ్యుని కాపాడమని ముఖ్యమంత్రి గార్ని, ప్రధానమంత్రి గార్ని, మిమ్మల్ని, గవర్నర్ గార్ని కోరాము. మానవ హక్కుల కమీషన్‌ని కోరినా కాపాడలేకపోయారు. ఆ విషయంపై సభలో చర్చించాలంటే 5 నిమిషాలు కూడా వినే ఓపిక లేకుండా, వినకుండా మమ్మల్ని సస్పెండ్ చేశారు. ఈ అప్రజాస్వామిక చర్యని గర్హిస్తూ, తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజాస్వామ్యంలో న్యాయనిర్ణేతలు ప్రజలే తప్ప మరొకరు కాదు.

MR.SPEAKER : You have made your point very clear. You have registered your protest. Protest cannot be a speech. You should know. What more do you want?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- కాంగ్రెస్ పార్టీ వారు మా నోరు మూయించలేరు. మా నోరు నొక్కలేరు. దీనిని తీవ్రంగా ఖండిస్తూ వాకౌట్ చేస్తున్నాను.

---

[*] Expunged as per ruling given by the Chair on 23-2-05

(శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు సభ నుండి నిష్క్రమించారు)

శ్రీ జి. కిషన్ రెడ్డి :- గౌరవ శాసనసభ్యులు శ్రీ జనార్ధనరెడ్డి గారు ఏదైతే మాట్లాడారో దానితో నేను ఏకీభవించడం లేదు. జనార్ధనరెడ్డి గారి వాఖ్యలపై రోశయ్య గారు రిజల్యూషన్ మూవ్ చేశారు. జనార్ధనరెడ్డి గారు వాడిన పదాలు రికార్డుల్లో లేవు. రోశయ్య గారు జనార్ధనరెడ్డి గారు ఏమి మాట్లాడారో చెప్పలేదు. కానీ తీర్మా నాన్ని మూవ్ చేశారు.

మిస్టర్ స్పీకర్ :- అటువంటి పదాలు వాడినప్పుడు, తిరిగి ఆపదాలను చెప్పాలంటే ఎట్లా చెపుతారు. అన్‌పార్లమెంటరీ పదాలను వాడరాదండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి :-అధ్యక్షా, ఈ రోజు ప్రతిపక్ష పార్టీ ఒక వేళ పొరపాటు చేసినా, జనార్ధనరెడ్డి గారు మాట్లాడిన పదాలను ఎవరూ సమర్ధించరు. It is not the question of on record or off the record ఆయన ఆ రకమైన పదాలు మాట్లాడడం చాలా తప్పు. ఈ సభా సాంప్రదాయాలను పాటించే విధంగా అందం కృషి చేయాలి. శాసనసభ అంటే ప్రజలు గౌరవించే విధంగా మనందరం నడచుకోవాలి. ఇది ఒక్క జనార్ధనరెడ్డి గారి భాధ్యతే కాదు, మనందరి బాధ్యతని తెలియజేస్తున్నాను. సభలో ఎవరూ కూడా ఆ రకమైన పదాలు మాట్లాడరాదు. స్పీకర్ గార్ని గౌరవించాలి. స్పీకర్ గారు చెప్పినా మధ్యలో లేచి కొంత మంది సభ్యులు మాట్లాడుతుంటారు. సభా గౌరవాన్ని పెంచడం కోసం, సభా ప్రాముఖ్యాన్ని పెంచడం కోసం కృషి చేయాలి. టివీలో సభా కార్యక్రమాలను ప్రజలు వీక్షించి ఏమనుకొంటున్నారో అందరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. సభా గౌరవాన్ని, సాంప్రదాయాలను పెంచే విధంగా ప్రయత్నం చేయాలి. మీరు ప్రతిపక్ష సభ్యులను మాట్లాడనీయకుండా, అంతా మేమే మాట్లాడుతామని, ఏమి మాట్లాడినా చెల్లుతుందని అనుకొంటే అది మీ పొరపాటే అవుతుందని తెలియజేస్తున్నాను.

ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ప్రతిపక్ష పార్టీలోని సభ్యులు ఎవరైతే సస్పెండ్ అయ్యారో, వారు తిరిగి సభా సమావేశాలకు హాజరయ్యే విధంగా వారిపై పెట్టిన సస్పెన్షన్‌ని ఉపసంహరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, మిత్రులు కిషన్‌రెడ్డి గారు సలహా చెప్పారు. అది వేరే విషయం. వారు ముందు ఏమన్నారంటే, జనార్ధనరెడ్డి గారు ఏమన్నారో ఎవరికీ తెలియదు, నేనూ వినలేదని అన్నారు. తరువాత ఆయన (జనార్ధనరెడ్డి) మాట్లాడింది తప్పు, తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఇది ఎట్లా? కిషన్ రెడ్డి గారు ఆవిధంగా మాట్లాడు తున్నారు.

నేను మోషన్ మూవ్ చేసే ముందు, 'వారు వాడిన అనారోగ్యకరమైన భాషని తిరిగి వాడడం నాకు చేతకాదు, నేను ఆ భాషను వాడనని' చాలా క్లియర్‌గా చెప్పాను. ఈ సభ అంతా కూడా విన్నది. రికార్డులోకి వెళ్లిందా, లేదా అనే టెక్నికాలిటీ కాదు. మేము ample opportunity ఇచ్చి, ఇది తప్పని అంటూ ఉంటే వారి పార్టీకి సంబంధించిన వారు, అది తప్పు అని మందలించక పోవచ్చు అది వారి ఇష్టం. కానీ, ప్రక్కన ఉన్న వారైనా చెప్పాలి కదా. మీరు జాతీయ పార్టీకి సంబంధించిన వారు. ఇది మంచిది కాదు జనార్ధనరెడ్డి గారు, విత్‌డ్రా చేసుకోండని చెప్పి ఉండాల్సింది. అది లేకపోగా, రిజల్యూషన్ మూవ్ చేసేప్పుడు, అసలు ఆయన మాట్లాడిన మాటలు ఎవరికీ తెలియవు, మళ్లీ చెప్పవచ్చు, రికార్డుల్లోకి వెళ్లలేదు అని చెప్పడం పద్ధతి కాదు.

ఉ.10.50

శ్రీ జి.కిషన్ రెడ్డి : గౌరవ మంత్రి గారు అధ్యక్షా, నేను అన్నది అది రికార్డులలో లేదు అన్నాను. వారనలేదనలేదు. నేను వినలేదు అనలేదు. కాదు నేను విన్నాను. వారు మాట్లాడింది తప్పు. వారు ఆ రకంగా ఎవరూ కూడా అనకూడదని చెప్పాను. ఏ సభ్యుడూ ఆ విధంగా మాట్లాడ కూడదని అన్నాను. వారు మాట్లాడింది రికార్డుల్లో వారు మాట్లాడింది రాలేదు, కనీసం మీరు కూడా విషయం చెప్పలేదని అన్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ రోజు సభలో జరిగిన పరిణామాలు చాలా బాధాకరమైన పరిణామాలు. సరే జనార్దన రెడ్డి గారు ఏమన్నారు ఏమిటి అన్నది కాకుండా అవకాశం ఇచ్చినప్పుడు దానిని ఎంతో కొంత చెప్పి ఉంటే వారు పశ్చాత్తాప పడ్తున్నామన చెప్పి ఉంటే బాగుండేది అని అనుకున్నాం . మా వైపు నుంచి విచారణను కూడా వెలిబుచ్చాము. తర్వాత కూడా వారు అటువైపు నుంచి రాకుండా ఉన్నారు. ఈ రోజు సమస్యల్లా వాళ్ల పార్టీలో జరిగిన మన శాసన సభ్యుడు చనిపోయిన దానిని మీద వాళ్లు వాల్ పోస్టర్స్ తెచ్చి గొడవ చేశారు. ఆ ఇష్యూ ప్రక్కకు పోయి జనార్దన రెడ్డి ఎందుకు మాట్లాడారో, ఏ ఆలోచనతో మాట్లాడారో తెలియదు. తమరు ఒక రూలింగ్ ఇచ్చారు. దానికి సంబంధించి మాట్లాడకుండా, అసలు పరిటాల రవి హత్యకు సంబంధించిన అంశాన్ని ప్రక్కకు పెట్టి , అసలు పుండుకు మందు ఒకటైతే మందు వేరొకటి వేసిన పరిస్థితితో మాట్లాడటం జరిగింది. కానీ సస్పెండ్ అయినటువంటి అంశానికి సంబంధించినప్పుడు , సస్పెండ్ కావడం బాధాకరమైనదే. ఇది గతంలో చూసినప్పుడైనా, ఇప్పుడైనా బాధాకరమైనదే. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఈ సభలో ప్రజా సమస్యలు, విద్యుత్ సంస్కరణల గురించి మాట్లాడుతూ వుంటే, ఆ మాట్లాడుతున్న వారిని ఎత్తి అవతల పారేశారు. అది బాధాకరమైన విషయం . దాని తర్వాత పోయిన సారి ఏరకమైనది లేకుండా అక్కడ డజన్ల కొద్ది సభ్యులను బైటకు వేశారు. అది బాధాకరమైన విషయం భవిష్యత్తులో కూడా మన వైపు నుంచి అలా జరుగకుండా ఉండాలని నేను భావిస్తున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఉదయం నుంచి సభలో మనం ఎలాంటి ఎజెండా తీసుకోకుండా చర్చలు అనవసం అయినటువంటి వాటిని మాట్లాడితే, తర్వాత జనార్దన రెడ్డి అనాగరికమైన పదాన్ని వాడి ఈ సభలో గందరగోళం సృష్టించిన పరిస్థితి ఉంది. మీరు అవనకాశం ఇచ్చినప్పటికీ వారు దానికి కనీసం ఏదో నోరు జారి అన్నాను అనిగానీ, ఏదో రకంగా చెప్పి ఉంటే బాగుండేది. మా అభిప్రాయం . మీరు కూడా మా అభిప్రాయం కరెక్టు కాదు. అది వేరే విషయం . కానీ మీరు అందరు ఫ్లోర్ లీడర్సు యొక్క అభిప్రాయాన్ని తీసుకోవలసిన అవసరం ఉంది. తీసుకోకుండానే సస్పెన్షన్‌కు సంబంధించి రోశయ్య గారు తీర్మానం ప్రవేశపెట్టారు. దానిని మీరు ఆమోదించిన తర్వాత కూడా కొంత మా అభిప్రాయం తీసుకునేందుకు అవకాశం ఇవ్వలేదు. అది కొంచెం బాధాకరం . మేము జాతీయ పార్టీలో ఉన్నాము. ఏదైనా సభను హుందాతనంగా, ప్రజల సమస్యలను చర్చించుకునే విధంగా నడుపవలసిన అవసరం ఉందని మేము అభిప్రాయపడుతున్నాము. ఏదయినా మీరు మళ్లీ అవకాశం ఇచ్చారు. ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకులకు చాలా అవకాశం ఇచ్చినా వారు దానిని ఉపయోగించుకోలేదు. ఇది ఒక రకంగా మన సభలో, గత శాసన సభలో ఎలా జరిగాయి అన్నది వేరే అయినప్పటికీ, వీలైనంతవరికూ ఈ సభలో ఎవరినీ సస్పెండ్ చేయకుండా సభను సజావుగా నడపడానికి మీరు ప్రయత్నాలు సాగించాలి. ఆ విధంగా మీరు ప్రయత్నం చేస్తున్నారు. మీ ప్రయత్నాన్ని నేను తప్పు పట్టడం లేదు. అయితే దానిని మీరు మరింత హుందాతనంగా నడపడానికి ఇప్పటికైనా వారు మార్పు తెచ్చుకుంటే, మీరు విధించిన 10 రోజులు కాదు, సస్పెన్షన్‌ను రేపో లేక మేము మాట్లాడిన తర్వాత అయినా వారిలో ఏదైనా మార్పు తెచ్చుకుంటే వెంటనే, వారు మన తీర్మానాన్ని మార్చుకుంటే బాగుంటుంది. మార్పు

వచ్చి వుంటే, విచారణ వ్యక్తం చేస్తే , వెంటనే మీరు చేసిన 10 రోజుల సస్పెన్షన్ తీర్మానానికి విచారిస్తున్నామున్న భావన వారికి వస్తే నాయకుడు,శాసన సభ నాయకులు, అలాగే శాసన సభా వ్యవహారాల మంత్రి గారు తీసుకున్న సస్పెన్షన్ తీర్మానాన్ని ఉపసంహరించుకోవడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది, సభ సజావుగా నడవడానికి అవకాశం ఉంటుందని సి.పి.ఐ తరపున నేను తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, the happenings of today in this House are very saddening and it is very sad that Mr.N.Janardhana Reddy's words are not the words of a law maker. People have sent us here hoping that we would be good law makers and it is very sad to hear the words he has used. In spite of that, an ample opportunity was given to him to rectify. But I am sorry to say that the rest of the House was not taken into confidence before moving the Resolution of Suspension in respect of Dr.N.Janardhan Reddy and other Members belonging to Telugu Desam Party for 10 days. Speaker Sir, it would have been better if the Floor Leaders would have been given an opportunity to put across their opinion with regard to suspension. The House should have a healthy Opposition and healthy discussions and it is very sad that now the House is going to run without the main Opposition Party. On behalf of MIM Party, through you, I request the Treasury Benches as also the Opposition. They might be hearing me out. I request them to please sort out this issue and let this House runs smoothly and have healthy discussions in the presence of all the political parties. My learned friend, Sr Nomula Narasimhaiah has just now told that when Sri Chandrababu Naidu was in power, during such discussions, he also did the same thing. I am a junior and an youngster. But what I feel is that two wrongs cannot make one right. We are here. (Pointing towards the Opposition and the Treasury Benches) But the people there can come over here and the people here can go there. But always, we have to set an example which would be fruitful for the future generations. If the Congress is going to behave like this justifying its stand stating that the Telugu Desam Party had behaved like this earlier, this is not good. That does not mean that I am standing here and saying that what has happened today is right. No sir. Mr.Janardhan Reddy should not have used such words. At the same time, the entire political parties should have been taken into confidence before moving the Resolution for suspension. The Resolution was moved in a very hasty manner without giving an opportunity to other political leaders. I hope and request to please reduce the period of suspension from ten days to one or two days and let the House has its full strength and let all the legislators sit here and discuss public related problems.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సోదరుడు ఎమ్ఐఎమ్ సోదరుని ఆలోచన ఈ రోజు సస్పెన్షన్ ఇంతకు ముందు సస్పెన్షన్ రెండూ కలిస్తే రైట్ అయింది అన్నట్లుగా ఆయన అభిప్రాయ పడ్డారు. ఆయన ప్రాపర్‌గా అర్థం చేసుకోలేదు. నేను చెప్పింది, గతంలో జరిగినా, ఇప్పుడు జరిగినా, భవిష్యత్తులో జరిగినా హుందాగా ఉండాలని . ప్రభుత్వం వైపున శాసన సభను సజావుగా మనం నిర్వహించాలని చెప్పాను. దానిని వారు సక్రమంగా అర్థం చేసుకోలేదని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, యువ మిత్రులు అక్బరుద్దీన్ మాట్లాడుతూ, ఉపసంహ రించుకునే విషయం వేరు, ప్రతిపాదన అది కాదు. మరొకటి. వారు హౌస్‌ను కాన్ఫిడెన్సులోకి చేసుకుని చూసే మోషన్ మూవ్ చేయాలి అన్నారు. అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చి 9 మాసాలు అయింది. శాసన సభలో ఎన్నో సంఘటనలు చూస్తూ ఉన్నాం . ఎంత ఓర్మి వహిస్తున్నా మో తమకంటే ఇంక ఎవరికీ ఎక్కువ తెలియదు. కానీ శాసన సభలో సమావేశాలు జరుపుతున్నాము. మనకు ఒక ఎజెండా ఉంది. మీరు కూడా కూర్చుని ఉండగా చేసుకున్న

ఒప్పందం ఉంది. గవర్నర్‌గారి ప్రసంగం అయిన తర్వాత మోషన్ ఆఫ్ థ్యాంక్స్ మూవ్ చేసి సెకండ్ చేసిన తర్వాత నార్మల్‌గా ప్రతిపక్ష నాయకులు మాట్లాడాలి.
ఉ.11.00

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు ఏమన్నారు, నాకు కుదరదు సోమవారం నాడు టైము కావాలన్నారు. చాలా గౌరవంగా వారి మాటల్ని అంగీకరించాము. సోమవారం రోజునే మాట్లాడమన్నాము. సోమవారం మాట్లడమంటే మరల వేరే సందర్భాలు రావడం ఆలశ్యం అయిపోయింది. ముఖ్యమంత్రిగారు అప్పుడప్పుడు ఎదన్నా ప్రోగ్రామ్ పెట్టుకుని వెళితే మీరు కాని మరొకరు కాని ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పడానికి ఎవాయిడ్ చేశారని అపోహపడడానికి ఆస్కారం వుంటుంది. National Games is a pre-arranged thing. ఈ ఫెస్టువల్‌కి కేంద్ర మంత్రిగారు, గవర్నరుగారు, ముఖ్యమంత్రిగారు ఎప్పుడో సమయం ఇచ్చి పెట్టుకున్న ప్రోగ్రాము. ప్రతిపక్ష నాయకులు నాకు టైము చాలదు సోమవారం మాట్లాడుతాను అంటే అంగీకరించిన మేము, సభా నాయుకుడు నిన్న మాట్లాడడానికి వీలు లేక మనం ఇవాళ మాట్లాడుకుందాము అని మాట్లాడుకున్న తరువాత కూడా స్పష్టంగా చెప్పాము. అయ్యా మీరు పరిటాల రవి హత్య గురించి మాట్లాడుకున్నారా, మొట్టమొదటి రోజు నుంచి చెబుతున్నాము. You have failed to run the Government. మీరు ఉన్నారు, మీరే స్కాక్షి, ఏ ఫార్మ్‌లో ఎప్పుడు మీరు ఏ అంశాన్ని తీసుకొని వచ్చినా ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. కాని ఆ కోర్సు ఏమి ఎన్నుకోకుండా సభా సమయం ఇలా వృధా చేస్తావుంటే, స్పీకర్‌గారి పోడియం దగ్గరకు రావడం, నిన్న చూశారు, నిన్న కొందరు మార్కిస్టు మిత్రులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు, వారి బిహేవియర్ ఎట్లా వున్నది మీరు చెప్పండి. వాళ్లు ఎట్లా ఉన్నారు, ప్రొటస్టు, ప్రొటస్టుగా వుంటే అది వేరు. స్పీకర్‌గారి పైకి యాక్టువల్‌గా టేబుల్ మీదకు వెళ్లి మాట్లాడుతూవుంటే ఇవి అన్ని జరిగిన తరువాత కూడా మేము చూసి, మీ అందరితో విడిగా సమావేశమై చర్చించి తీర్మానం చేసుకొనే అవకాశం లేదు. ప్రభుత్వం నడపాలి, కనుక మేము నడపడంలో బాధ్యత వహించకుడా పొరపాటు చేస్తే మరలా మీరే అంటారు. You have failed to administer the things. కనుక ఇవి అన్ని దృష్టిలో పెట్టుకుని చేశాము తొందరపాటు కాదు. సంతోషం అంతకంటే కాదు. బాధతప్త హృదయంతో తప్పని పరిస్థితులలో ప్రజాస్వామ్యాన్ని రక్షించే దానికి ఈ శాసన సభ గౌరవాన్ని కాపాడే దానికి అంతే తప్ప మరొకటి కాదు. వారు వాడినటువంటి పదప్రయోగం ఒకటికి రెండు సార్లు చెప్పాను. దయచేసి విత్‌డ్రా చేసుకోండి అని అంటే వారు విత్‌డ్రా చేసుకోకుండా మొరాయిస్తే ఏమి చేయాలి? అది కూడా దిగిమింగి మళ్లీ ఏమి అనుకోకుండా ఫర్వాలేదు అని సర్దిపెట్టుకొని సభ నడపడం క ష్టం .దయచేసి యువకులు మీరు అర్థం చేసుకోండి ప్రభుత్వం తొందరపాటు కాదు. అనాలోచితం కాదు. మీ అందరి మీద , తెలుగుదేశంలో ఉన్న విజ్ఞులైన పెద్దలు మీద వారి ఆలోచనల మీద కూడా గౌరవం వుంది. వారు ఎక్కడన్నా మాట్లాడతారేమోనని చూశాము. దురదృష్టవశాత్తు అలాంటి ఆలోచన లేకుండా పోయింది తప్ప, ఇది కావాలని చేసింది కాదు. మీరు 9 మాసాలుగా చూస్తున్నారు ఎంత ఓపిక పడుతున్నామో ఆలోచించండి.

శ్రీ ఎం .సత్యనారాయణరెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ఈ రోజు సభలో జరిగిన దురదృష్టకరమైన దృ శ్యాలు చూసిన తరువాత ఒక మంచి కార్యక్రమం ఇవ్వాళే మొదలైనది. నేను సంతోషపడుతున్నాను. 9 మాసల నుండి ఈ శాసన సభ మొదలైన మొదటి రోజు నుండి అసలు సమస్యలు ఏమిటి, ప్రజల సమస్యల మీద ఏమి మాట్లాడుతున్నాము. ప్రతిపక్ష నాయకులు కాని మిగతా పక్షాలు వారు కాని ప్రభుత్వ పక్షం కాని సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అడ్డుగోలుగా 9 మాసాలు నుంచి చూస్తున్నాము. నేను ఊరికే అనుకొనేది మన

స్పీకర్‌గారు సర్దిచెప్పుడు, బుజ్జగించుడు, సరిదిద్దే ప్రయత్నం చేసుడే వచ్చుడు నేను అనుకున్నా కాని మీకు దండించే నేర్పు వుందని నాకు ఇవ్వాలనే అనిపించింది, ఇది శుభారంభం . ఇప్పుడు జనార్దనరెడ్డిగారిని సస్పెండు చేయడం దారితీసిన పరిస్థితులు నాకు కూడా బాధాకరమే కాని తప్పని పరిస్థితులల్లో సభ జరగాలి. ఇది కేవలం ఈ సభను టి.వి. వాళ్లు చూపిస్తున్నారు కాబట్టి ఏది మాట్లాడినా ప్రచారం అవుతుందని, రావణాసురుడికి ప్రచారం వున్నది, రాముడుకు కూడా ప్రచారం వున్నది. ప్రచారం కాదు ముఖ్యం , జనార్దనరెడ్డిగారు తప్పు చేస్తే వాళ్ల లీడర్ చంద్రబాబునాయుడుగారు గుర్తెరిగి జనార్దనరెడ్డిగారు పొరపాటు అయినది అని మన అందరి కంటే ముందే చెప్పవలసిన పెద్దమనిషే మౌనంగా కూర్చొన్నారు. మిగతా వాళ్లు మిమ్మలను చుట్టుముడుతారు, మేము అంతా మౌన ప్రేక్షకులులాగా చూసుకుంటూ కూర్చున్నాము. తండ్రి సంతలో ఏరుకుంటే కొడుకుపోయి కోనేట్లో ఏరుకున్నట్లు, వాళ్ల లీడరును నేను ఒకటి అడుగుతున్నాను. పరిటాలరవీంద్ర ,తోటి శాసన సభ్యుడను దారుణంగా హత్య చేసిన సంఘటన మేము అందరం కలతచెందినాము. కాని ఆ వార్త వచ్చిన తక్షణమే అయ్యో ఎట్లా చచ్చినాడు అనేది కాకుండా అయ్యో చంపబ డ్డాడే అనే బాధకంటే ఎక్కువ అరే ఈ కేసులో మూక దొరికింది ఎవరెవర్ని ఇరికించాలి ఆలోచనతోనే మొదలై ఈ సభను స్థంబింప చేయాలనే ఒక ప్లాన్ ప్రకారం రిహార్సులు చేసుకొని ఈ విధంగా ప్రతిరోజు సభా సమయాన్ని వృ ధా చేస్తున్నారు. కాబట్టి ఇవాళ మీరు కరెక్టు నిర్ణయం తీసుకున్నారు. రోశయ్యగారు సరైన సమయంలో తీర్మానం ప్రవేశ పెట్టారు. మీరు జనార్దనరెడ్డిగారికి సమయం ఇచ్చారు. సమయం ఇచ్చిన తరువాత కూడా దానిని సద్వినియోగం చేసుకోలేదు. ఒకవేళ వాళ్ల పార్టీ లీడరు వాళ్ల పెద్దలు ఇన్‌క్లూడింగ్‌జనార్దనరెడ్డిగారు మీ దగ్గరుకు వచ్చి మన్నించండి మహాప్రబో పొరపాటు అయింది అంటే దీనిని పునర్విచారించి 10 రోజులకు కొద్దిగా తగ్గించండి.

SRI AKBARUDDIN OWAISI: Through you, I would once again like to draw the attention of the Hon'ble the Finance Minister. I would like to make myself clear. Speaker Sir, I said very clearly that before moving the Resolution of Suspension, an opportunity should have been to Communist Parties, MIM and other parties. I have said that a chance should have been given to Opposition Parties. It is not that we would not support you. We would have definitely supported you. Sir, just now the sentence used by our TRS Member also does not suit the House. Speaker Sir, we are law makers. Let us behave like law makers. We stand here and say that we want live telecast. Thousands of crores of people are watching us. Once again, I request that suspension of ten days be reduced and we should have a healthy discussion.

MR.SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

1. A copy of the amendment to Andhra Pradesh Minor Mineral Concession Rules, 1966 issued in G.O.Ms.No.320, Industries and Commerce (MI) Department, dated 31.2.2004, as required under Section 28(3) of the Mines and Minerals (Development and Regulation) Act, 1957.
2. A copy of the 40th Annual Report and Accounts of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2001 in compliance with Section 619(3) of the Companies Act, 1956.

మిస్టర్ స్పీకర్: కిషన్‌రెడ్డిగారు మీరు మాట్లాడారు కదా, సలహా ఇచ్చారా? ఇప్పుడు నిరసన తెలుపుతారా, ఓ.కె.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను ప్రతిపాదన సభ ముందు పెట్టడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాలు లేకుండా కార్యక్రమాలు నిర్వహించడంలో దానికి హుందా వుండదు, స్థానం కూడా లేదు. కాబట్టి ప్రతిపక్ష పార్టీలు మైనస్ జనార్ధనరెడ్డి మిగిలిన వాళ్ల సస్పెండు విత్‌డ్రా చేసుకోవాలని చెప్పి ప్రతిపాదన పెట్టడం జరిగింది. కాని ప్రభుత్వం దానికి స్పందించలేదు. ఈ రోజు మేజర్‌గా ఉన్న ప్రతిపక్ష పార్టీలకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. ప్రభుత్వం, మైనస్ జనార్ధనరెడ్డి మిగిలిన వాళ్ల అందరి సస్పెషన్ ఎత్తివేయవలసిందిగా కోరితే ప్రభుత్వం ముందుకు రావడం లేదు.. కాబట్టి ప్రతిపక్ష పార్టీలను ఈ రకంగా బయటకు పంపించి సభా కార్యక్రమాలు నిర్వహించుకుంటామని అనుకోవడం చాలా తప్పు. ఇది భారతీయ జనతా పార్టీ తరుపున ప్రభుత్వ వైఖరిని మేము తీవ్రంగా తప్పుపడుతున్నాము.కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా ముందుకు రానట్లైతే మేము మాయొక్క నిర్శన ప్రదర్శన చేసి మేము వాకౌట్ చేస్తున్నాము.

( శ్రీ జి. కిషన్‌రెడ్డిగారుసభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, డిగ్నిటి ఆఫ్ ద హౌస్, అందరం కలసి మన డిగ్నిటిని రక్షించుకొనే కర్తవ్యం వున్నది. ఒక వ్యక్తి డిగ్నిటి ఆఫ్ ద హౌస్ అందరిని కించపర్చే విధంగా మాట్లాడారు. మీరు చాలా అవకాశం ఇచ్చారు. తరువాత ఆయన ఇంకా మార్చుకోకున్నా వారి లీడర్‌కి అవకాశం ఇచ్చిన తరువాత వారు ఒకసారి కూడా చింతించకున్నా మీ పైన ప్రతి రోజు స్పీకర్ డిగ్నిటిని యాస్పర్షన్స్ చేస్తే ఇది మంచి పద్దతి కాదు. డిగ్నిటి ఆఫ్ ద హౌస్ కాపాడవలసిన బాధ్యత మనందరకు వున్నది. మనం ఈ రోజు వుంటాము, రేపు వుండము. All of us are legislators. We are temporary. But the dignity of the House should be maintained.

ఉ.11.10

I request that those things should be expunged Sir. అపోజిషన్ లీడర్ ఏదైతే అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడారో అది విత్‌డ్రా కావాలి. అసెంబ్లీలో అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ ఏదైతే వాడకూడదో అది వాడారు. I request you to expunge those words.

MR. SPEAKER: The issue of suspension is before us. Without wasting further loss of time, I request the Hon'ble Chief Minister to start the reply to the discussion on the motion of thanks on the Governor's Address. In the meantime we will try to sort out the issue.

SRI K. RAMULU: Expunging of remarks made by Leader of Opposition should be considered.

MR. SPEAKER: It goes without saying that anything unparliamentary or any allegations made without proper notices will be expunged from the record of the House.

All the remarks which are unparliamentary, which are made without proper notice and which are going against the rules are expunged from the records.

# గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు సమాధానం

---

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశానికి ముందు గవర్నర్‌గారు రాష్ట్ర అసెంబ్లీని ఉద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైన చర్చ జరుగుతోంది. గవర్నర్‌గారు మంచి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం రాష్ట్ర అసెంబ్లీలో ఇచ్చారు. ఈ ప్రభుత్వం గడచిన 9 సంవత్సరాలుగా ఏయే కార్యక్రమాలు చేసిందీ, చేయబోయే కార్యక్రమాలు ఏమిటి, ఈ ప్రభుత్వానికి సంబంధించిన ప్రాధాన్యాలు ఏమిటి అనే విషయాలు చాలా కూలంకషంగా ప్రసంగించటం జరిగింది. గవర్నర్‌గారి ప్రసంగం ఆదిలోనే, తన ప్రసంగం మొదలుపెట్టినప్పుడే భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎంత చక్కగా వేళ్లూనుకున్నది, సమాజంలో అట్టడుగున ఉన్నవారికి అన్ని రంగాలలో అవకాశాలు రావటానికి ఈ ప్రజాస్వామ్యం ఏవిధంగా తోడ్పడుతున్నది అనే విషయం చాలా చక్కగా వివరించటం జరిగింది. సమాజంలో అట్టడుగున ఉన్న బలహీనవర్గాలవారికి, దళితులకు ఏవిధంగానూ తక్కువపాటి అవకాశాలు రాకుండా, ధనవంతులు మరియు గొప్పవారికి వచ్చే ఏ అవకాశమైనా బీదవారికి కూడా వచ్చేవిధంగా ప్రజాస్వామ్యం రూపకల్పన జరిగింది. దీనిని మరింత ప్రోదిచేయాలి, మరింత పటిష్టం చేయాలనే విషయాలు చెప్పారు.

అధ్యక్షా, గడచిన కొన్ని రోజులుగా గవర్నర్‌గారు ఇచ్చిన ప్రసంగంపైన ప్రతిపక్ష సభ్యులందరూ మాట్లాడటం జరిగింది. ప్రతిపక్ష నాయకులు, ఫ్లోర్‌లీడర్స్ అందరూ మాట్లాడటం జరిగింది. ఇది ప్రజా అభిప్రాయమని, ప్రజలనుండి వచ్చిన అభిప్రాయమని భావించి వారు మాట్లాడిన ప్రతి మాట పొల్లుపోకుండా, ఏ ఒక్కటి తక్కువచేయకుండా వినటం జరిగింది. వీలైనంత ఎక్కువసేపు ఇక్కడే ఉండి వారు చెప్పిన ప్రతి మాటను వినే ప్రయత్నం చేశాను. చాలామటుకు పార్టీలకు సంబంధించిన ఆలోచనా విధానాలు గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా ఎంతో కొంత ప్రొజెక్ట్‌చేసుకోవలసి వస్తుంది కాబట్టి పార్టీలకు సంబంధించిన ఆలోచనా విధానాలను ముందుకుతీసుకుపోతూనే గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే ప్రయత్నం చేశాము. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను కొన్నిచోట్ల అభినందించటం, కొన్నిచోట్ల క్రిటికల్‌గా, ఫలానావిధంగా ఈ కార్యక్రమం చేసి ఉంటే బాగుండేది, మీరు ఇంకా కొంత ఇంప్రువైజ్ చేసుకువటానికి ప్రయత్నంచేయండి, మీ ప్రాధాన్యాలను మరియు ఆలోచనా విధానాలను తప్పుపట్టటంలేదు, కాని ఆచరణలో కొన్నిచోట్ల ఇబ్బందులు ఉన్నాయి, మరింత మేలైన విధంగా పరిపాలన అమలుచేయండి, మీకు చిత్తశుద్ధి ఉన్నది, పరిపాలనలో మరింత ఎక్కువగా పారదర్శకత అవసరమని చాలామంది ఫ్లోర్‌లీడర్స్ మాట్లాడటం జరిగింది. వారందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడుగారు గవర్నర్ ప్రసంగంగురించి నిన్న అసెంబ్లీలో మాట్లాడటమేకాకుండా గవర్నర్‌గారు ప్రసంగించిన రోజు 14వ తేదీన మాట్లాడుతూ అసలు ఈ ప్రసంగానికి దశ, దిశ లేదని అన్నారు. అదే మాట నిన్న కూడా చెప్పారు. నిన్న మాట్లాడేప్పుడు మొత్తం సమయంలో దాదాపు 90% సమయాన్ని వ్యవసాయదారులగురించి, వ్యవసాయాన్నిగురించే మాట్లాడటానికి ఉపయోగించారు. ఆయనగారు ముఖ్యమంత్రిగా ఉన్న గడచిన 9 సంవత్సరాలలో ఇందులో సగంగాని, పావు సమయంగాని ఈ సమస్యకు కేటాయించి ఉన్నట్లయితే ఈరోజు ఈ రాష్ట్రం ఈ పరిస్థితిల్లో ఉండి ఉండేది కాదని సవినయంగా మనవిచేస్తున్నాను. 1994లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మొదటి సంవత్సరంలో రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. తరువాతి 9 సంవత్సరాలు ఈయనగారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మొత్తం మీద దాదాపు 10 సంవత్సరాలు తెలుగుదేశం పరిపాలన చేసిన తరువాత స్వర్ణాంధ్రప్రదేశ్ అని, విజన్ 2020 అని రకరకాల మాటలుచెప్పి జన్మభూమి అని, ఈ రాష్ట్రం బీదలస్వర్గం

కాబోతోందని, ఎక్కడా ఏవిధమైన ఇబ్బందులు ఉండవని, అసలు రాష్ట్రంలో బీదవాడు ఉండడు, ఈ రాష్ట్ర ప్రజలు నిజంగా స్వర్గంలో ఉంటారు అనే రకరకాలైన భ్రమలు కల్పించి ఈరోజు ఈ రాష్ట్రంలో ఎన్నో రకాలైన ఇబ్బందులుకలగటానికి కారణమైన చం ద్రబాబు కేవలం 9 నెలల మా పరిపాలనలో పూర్తిగా అన్యాయమైపోయిందని, భ్రష్టుపట్టిపోయిందని, రాష్ట్రం నాశనమైపోయిందనే మాటలు మాట్లాడే నైతికస్థైర్యం వీరికి లేదు. 1994లో ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్‌పార్టీకంటే మేలైన ప్రభుత్వాన్ని, పరిపాలనను ఇచ్చేవిధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోమని ప్రజలు తెలుగుదేశంపార్టీకి అధికారం ఇచ్చేనాటికి ఈ రాష్ట్ర ఆర్థికపరిస్థితి ఎలా ఉన్నది, 10 సంవత్సరాల తరువాత చంద్రబాబునాయుడుగారు మాకు అవకాశం ఇచ్చిన నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధం గా ఉందనే విషయాన్ని ఒక్క క్షణంపాటు ఆలోచనచేయండి. ఆనాడు కాంగ్రెస్ అధికారంలో ఉండగా తెలుగుదేశంపార్టీ ఎన్నికల్లో గెలిచినప్పుడు రాష్ట్రానికి సంబంధించి రెవెన్యూ సర్‌ప్లస్ రూ.234 కోట్లుగా ఉండగా 10 సంవత్సరాల తరువాత ఈరోజు రెవెన్యూ డెఫిసిట్ రూ.22,000 కోట్లు ఉన్నది. అధ్యక్షా, ఆనాడు రాష్ట్రం ఆర్థికంగా పటిష్టంగా ఉండి ప్లానింగ్ కమిషన్ ఇచ్చిన హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో మన రాష్ట్రానికి 1991లో 9వ స్థానం ఇవ్వగా ఈనాడు అది 10వ స్థానానికి పడిపోయింది. చంద్రబాబునాయుడుగారూ, దీనికి కారణం ఎవరనే విషయం ఇప్పటికైనా ఆలోచన చేశారా?
ఉ.11.20

అధ్యక్షా, దీనికి కారణాలేమిటనే ఆలోచన చేశారా కనీసం చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా అని అడుగుతున్నాను. ఆయన నిన్న మాట్లాడిన మాటలన్ని కూడా వ్యవసాయదార్లకు సంబంధించి గత తొమ్మిది మాసాల్లో మేము ఎంతో అన్యాయం చేసినట్లు మాట్లాడారు. ఆయన గారు తన పది సంవత్సరాల పరిపాలనలో వ్యవసాయం ఏ విధంగా క్షీణించి పోయిందన్న విషయాన్ని ఒక్కసారి కూడా గుర్తు చేసుకునే ప్రయత్నం చేయలేదు. ఇంటరప్షన్స్‌తో కలిపి నిన్న తమరిచ్చిన మూడున్నర గంటల సమయంలో ఇరిగేషన్ టెండర్స్ గురించీ మాట్లాడారు. సుప్రీం కోర్టులో ఇరిగేషన్ టెండర్స్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం చేసిన చర్యను సమర్థించే జడ్జిమెంట్ వచ్చిన తరువాత కూడాఈ విధంగా మాట్లాడారు. డోలేంద్ర ప్రసాద్ వేసిన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ పిటిషన్‌పై ఇది పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్‌గా లేదు..... ప్రైవేట్ ఇంటరెస్ట్ లిటిగేషన్‌గా వుందని కామెంట్ చేసిన సుప్రీం కోర్టు రాష్ట్రప్రభుత్వం చేస్తున్న మంచి పనులను అడ్డుకునే ప్రయత్నాలు మానుకోవాలని నిర్ద్వంద్వంగా చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోకుండా మాట్లాడం జరిగింది. నిన్న మాట్లాడిన మాటలలో ఒకవైపు ఇరిగేషన్‌కు సంబంధించి నాన్ ప్లాన్ క్రింద రు. 4,200 కోట్లు చూపించినప్పటికీ ఖర్చు అయింది కేవలం రు. 1500 కోట్లే అని మాట్లాడారు. మరో వైపు ఇప్పటికే ఇచ్చిన టెండర్స్ పైన నాలుగు వేల కోట్ల రూపాయలు మాకు ముడుపులుగా ముట్టాయన్నారు. అధ్యక్షా, పాపం ఆయనగారు అంతకు ముందు ఏ విధంగా ముడుపులు అందుకున్నారో అదేవిధంగా ముడుపులు మేము కూడా తీసుకుంటున్నామని అనుకుంటున్నారేమో!

అధ్యక్షా, రాష్ట్రంలో ఈ రోజు ప్రతి ఒకరికి తెలుసు. గడచిన పది సంవత్సరాల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఎన్నెన్ని రకాలుగా హైకోర్టు, సుప్రీం కోర్టు తప్పు పట్టినా లెక్క లేకుండా, మేము ఎన్ని సార్లు అడిగినా ఏ ఒక్క ఎంక్వయిరీ కూడా వేసిన పాపాన పోలేదు. తనకు అత్యంత సన్నిహితుడు, మాజీ మంత్రి ఆ రోజున శాసనసభ్యునిగా వున్న కోడెల శివప్రసాద రావు ఎన్నికల సమయంలో తన ఇంట్లో బాంబులు తయారు చేస్తున్న సందర్భంలో ఆ బాంబులు పగిలిపోతే, ఆసమయంలో ఆ పని చేస్తున్న నలుగురు చనిపోతే, దానిపై సీ బీ ఐ ఎంక్వయిరే వేయమని కోరితే పట్టించుకోనే లేదు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కోర్టుకు వెళ్లి సీ బీ ఐ ఎంక్వయిరీ వేయమని కోరితే, ఆ కోర్టు ఆ విషయమై సీ బీ ఐ ఎంక్వయిరీకి ఆదేశిస్తే, సీ బీ ఐ వారు కొన్ని నెలల

పాటు కొన్ని వందల సాక్షులను విచారించి శ్రీ కోడెల శివ ప్రసాద రావును ముద్దాయిగా చేరుస్తూ కేస్ ఛార్జ్‌షీట్ ఫైల్ చేయాలని కేంద్ర ప్రభుత్వ పర్మిషన్ కోసం అడిగితే, అప్పుడు కేంద్రంలో తనకున్న పరపతిని వుపయోగించి కేంద్ర ప్రభుత్వం చేత సీ బీ ఐ ఎంక్వయిరీ అవసరం లేదని, ఛార్జ్ షీట్ వేయవలసిన అవసరం లేదని సీ బీ ఐ కి ఆదేశాలిప్పించిన ఘనత వారిది అధ్యక్షా.

(అధికార పక్షం వైపు నుంచి చప్పట్లు)

ఏ విధంగా ఈ రోజు మమ్మల్ని విమర్శించడానికి ఆయనకు అవకాశముందన్న విషయాన్ని ఒక్కసారి ఆలోచించుకోవాలని గుర్తు చేస్తున్నాను. నిన్న మాట్లాడిన సందర్భంలో నేను బాగా గమనించాను. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. అయినా మేము పంటలు బాగా పండించలేదని అంటారు. మళ్లీ అదే స్పీచ్‌లో వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు చాలా తీవ్రంగా వున్నప్పటికీ ఈ రాష్ట్రంలో కరువు పనులే చేపట్టలేదని అంటారు. నిన్న ఆయన చేసిన స్పీచ్‌లో కేవలం మమ్మల్ని విమర్శించడానికే వుపయోగించుకొని రెండు రకాలుగా మాట్లాడుతూ ద్వంద్వ నీతిని వుపయోగించారు. It is absolutely double talk.

అధ్యక్షా, ఆయన గారు మా మానిఫెస్టో గురించి మాట్లాడారు. 1994లో ఒక సారి, 1996లో ఒక సారి, 1998లో ఒక సారి మళ్లీ 1999లో ఒక సారి ఈ విధంగా నాలుగు సార్లు జరిగిన ఎన్నికల సమయంలో తన ఎన్నికల మానిఫెస్టోతో ప్రజల ముందుకొచ్చారు. ఆ ఎన్నికలు అయిన తరువాత తన ఎన్నికల మానిఫెస్టోలోని అంశాలను ఏ మేరకు అమలు పరచామన్న విషయాలను తమ గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావించిన సందర్భాలు తన తొమ్మిది సంవత్సరాల పాలనా కాలంలో ఎన్ని వున్నాయన్న విషయం ఆ పెద్ద మనిషి ఒక్కసారి ఆలోచించుకోవాలని గుర్తు చేస్తున్నాను. తొమ్మిది మాసాల క్రితం అధికారంలోకి వచ్చిన మా పార్టీ మానిఫెస్టోలో చేసిన వాగ్దానాలను ఇంకా పూర్తిగా అమలు చేయలేదని మాట్లాడే పద్ధతి పద్ధతా అని అడుగుతున్నాను. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల గురించి మాట్లాడతారు అధ్యక్షా. రైతుల ఆత్మహత్యలు ఎప్పటి నుంచి ఈ రాష్ట్రంలో మొదలయ్యాయో ఒక్క క్షణం ఆలోచించమనండి.రైతుల ఆత్మహత్యలు కేవలం గడచిన ఏడు సంవత్సరాల్లోనే మొదలయ్యాయి. అంతకుముందు లేవే? చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాతనే మొదలయ్యాయి కాని అంతకుముందు లేవే. దీనికి కారణం నూటికి నూరుపాళ్లూ ఆ ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా నేల విడిచి సాము చేయడమే తప్ప మరొకటి కాదని మనవి చేసుకుంటున్నాను.

(అధికార పక్షం వైపు నుంచి చప్పట్లు)

అధ్యక్షా, ఆయన గారు ఏమన్నారు? వ్యవసాయం దండుగ అన్నారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుంటూ వ్యవసాయం దండుగ అన్నారు. వారి పార్టీచెందిన మంత్రివర్గ సభ్యులు నాగం జనార్ధన రెడ్డి గారు....... అదే...... ఇవాల్టి హీరో...... ఆయన గారన్నారు....... రైతులకు పిచ్చి పట్టి ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. వారు మద్దతు ఇచ్చిన వారి మిత్ర పక్షానికి సంబంధించి ఈ రాష్ట్రానికే అగ్ర నాయకులైన దత్తాత్రేయ గారు రైతులు తిన్నది అరక్క ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాట్లాడారు. గడచిన తొమ్మిది మాసాలుగా మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నెన్నో రకాలుగా రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్న విషయాలకు తరువాత వస్తాను. అధ్యక్షా, ఒకటే చెబుతున్నాను. ఈ రోజు వరకు ఇంకా రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయంటే దీనికి కారణం గడచిన తొమ్మిది, పది సంవత్సరాలుగా ఇంతకుముందున్న ప్రభుత్వం అమలు చేసిన రైతు వ్యతిరేక విధానాలే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. మేము వచ్చిన తరువాత ఒక్క రైతు వ్యతిరేక విధానం అమలు చేశామేమో చెప్పమనండి?

వారి గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్రం ఏ విధంగాఅప్పుల పాలైంది, ఏ విధంగా ఆస్తుల కంటే అప్పులు పెరిగిపోయాయి, రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం ఎంత? స్థూల ఆదాయం ఎంత? ఎంప్లాయ్‌మెంట్ గ్రోత్ రేట్ ఎంత? ఈ విషయాలన్నీ ఇప్పటికైనా విశ్లేషణ చేసి తొమ్మిది మాసాల మా పాలనలో రాష్ట్రం ముందుకు పోయిందా లేక వెనక్కు పోయిందా? రాష్ట్రం పురోగమన దిశలో వుందా లేక తిరోగమన దిశలో వుందా అన్న విషయాలను తేల్చి చెప్పడానికి చంద్రబాబు నాయుడు గారిని అడుగుతున్నాను. తనకు కావలసిన ఆర్థిక శాస్త్రవేత్తలతో ఒక కమిటీని వేసుకోమని చెప్పండి. కాగ్ రిపోర్టుకాన్నీ, ప్లానింగ్ కమీషన్ రిపోర్టు కానీ , రాష్ట్రానికి సంబంధించి స్థూల ఉత్పత్తులకు సంబంధించి కాని, పర్ క్యాపిటా ఇన్‌కం గురించి కాని, ఎంప్లాయ్‌మెంట్ గ్రోత్ రేట్ గురించి కాని విశ్లేషణ చేయించుకొమ్మని చెప్పండి.

ఉ.11.30

ఆ విశ్లేషణలో నూటికి నూరు పాళ్లు వాళ్లు ఖచ్చితంగా చెబుతారు – చంద్ర బాబూ, నీ పరిపాలన అన్యాయమైన పరిపాలన అని . అందులో ఏమాత్రం తేడా ఉండదు. అధ్యక్షా, నేను కాగ్ రిపోర్టును కొంచెం విశ్లేషణ చేస్తాను. 1994 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ వారికి అధికారం ఇచ్చినపుడు ఆరోజు ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆస్తులు, అప్పుల నిష్పత్తి 103 ః 100 ఉంటే, అనగా అప్పులకంటె ఆస్తులే ఎక్కువగా వున్నాయి. 2004 వ సంవత్సరానికి వచ్చేసరికి అప్పులేమో 100 ఉంటే ఆస్తులు కేవలం 63 వున్నాయి . ఆస్తులు, అప్పుల నిష్పత్తి 63 ః 100 అయింది. అంటే అంతకు ముందు 103 ఉన్నది 63 అయింది. కేవలం ఈయనగారి పది సంవత్సరాల కాలంలో , తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పది సంవత్సరాల వ్యవధికి సంబంధించి ఆస్తులు, అప్పుల పరిస్థితిని విశ్లేషణ చేస్తే , కేవలం 50 శాతం ఆస్తులున్నాయి, వంద శాతం అప్పులున్నాయి. గడచిన పది సంవత్సరాల కాలంలో దాదాపు రూ. 50వేల కోట్ల అప్పులు తీసుకొస్తే, అందులో 22వేల కోట్లు రెవెన్యూ డెఫిసిట్ వుంది. మీరు సక్రమంగా ఆర్థిక విధివిధానాలను అమలు పరచకపోవడం వల్ల పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నది. కనీసం తీసుకొచ్చిన రూ. 50వేల కోట్ల అప్పులను ఆస్తులుగా మార్చలేక పోయారు. తీసుకొచ్చిన అప్పులను మీరు రెవెన్యూ ఖర్చులకు వాడారు. స్నో రాసుకోవడానికి, పౌడర్ రాసుకోవడానికి, సెంట్ రాసుకోవడానికి, జన్మభూమికి సంబంధించిన క్యాపులు పెట్టుకోవడానికి, జన్మభూమికి సంబంధించిన పచ్చ చొక్కాలు వేసుకోవడానికి మొదలైన వాటికి తీసుకొచ్చిన అప్పులను వాడుకున్నారే తప్ప ఏ కొంచెం ఆస్తులను కూడా తయారుచేయ లేదు. మేము అధికారంలోకి వచ్చిన తొమ్మిది మాసాల నుంచి , ఎంతో గొప్పగా అన్ని కార్యక్రమాలు జరగలేదు, ఇంతకు ముందు ఎంతో అన్యాయంగా చేసిన వాటిని పూర్తిగా nullify చేయలేకపోయారని వారికి మామీద చాలా ఎక్కువగా ఆశలు పెట్టుకున్నట్లుంది. ఈ తొమ్మిది మాసాలలో అంతకు ముందు పది సంవత్సరాలలో చేసిన అన్యాయాలను ఎందుకు మీరు పూర్తిగా మార్చలేకపోతున్నారని చంద్రబాబుగారు అడుగుతున్నారు. ఆయనకు మా పార్టీ మీద ఉన్న నమ్మకాన్ని with all humility we take, respectfully we take. But ఎక్కడైనా ఇంత అన్యాయంగా దిగజారిపోయిన ఆర్థిక వ్యవస్థను బాగు పరచాలంటే ఇంకా కొంచెం సమయం పడుతుంది. మొత్తం ఈ భూప్రపంచంలో, ఏ ఒక్క రాష్ట్రంలో, ఏ ఒక్క దేశంలో గాని అంతకు ముందు పూర్తిగా దిగజారిన ఆర్థిక వ్యవస్థను తిరిగి రైలు కమ్మీలపైన కేవలం తొమ్మిది మాసాల కాలంలో ఎవ్వరూ కూడా పెట్టలేకపోయారు. కాని మేము రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడానికి ఏవిధమైన ప్రయత్నాలు చేస్తున్నామనే విషయాన్ని కొంత సమయం తర్వాత ప్రస్తావిస్తాను. చంద్రబాబు నాయుడు గారు అంతకు ముందు తన పది సంవత్సరాల పరిపాలనలో ఏవిధంగానైతే మసిపూసి మారేడు కాయ చేసి, ఏవిధంగానైతే గోబెల్స్ ప్రచారంతో కాలం వెల్లబుచ్చాడో , అదే విధంగా నిన్నటి వరకు కూడా మాట్లా

డారు, ఆయన మైండ్‌సెట్ నిన్నటి వరకు కూడా ఏమాత్రం మారలేదు. అదే విధమైన పద్ధతిలో వ్యవహరిస్తున్నా రు. 1980 నుంచి 1991 వ సంవత్సరం వరకు Gross State Domestic Product growth rate అంటే రాష్ట్ర స్థూల ఆదాయం యొక్క పెరుగుదల రేటు ఆంధ్రప్రదేశ్‌లో 6.43 శాతం ఉంటే, ఆల్ ఇండియాలో 5.68 శాతం ఉండేది. ఆల్ ఇండియా కంటె 0.8శాతం మన గ్రోత్ రేటు ఎక్కువగా వుండేది 1991 వసంవత్సరం వరకు కూడా . 1995 నుంచి 2002 వరకు విశ్లేషిస్తే, ఆంధ్రప్రదేశ్ యొక్క రాష్ట్ర స్థూల ఆదాయం యొక్క పెరుగుదల రేటు 5.07 శాతానికి తగ్గిపోయింది. అంతకు ముందున్న 6.43శాతం నుంచి దాదాపు 1.4 శాతం తగ్గింది. కాని ఆల్ ఇండియా రేటు 5.68 శాతం నుంచి 6.13 శాతానికి పెరిగింది. ఆల్ ఇండియా యావ రేజ్ అంటే including States like Bihar, U.P. వంటి రాష్ట్రాలను లెక్కలోకి తీసుకున్నప్పటికీ ఆల్ ఇండియా యావరేజ్ పెరిగితే ఆంధ్రప్రదేశ్ యొక్క పెరుగుదల రేటు తగ్గిపోయింది. ఎంత తగ్గిందంటే ఆల్ ఇండియా యావరేజ్ కంటే more than 1.06 %.. మరీ ముఖ్యంగా పోయిన రెండు సంవత్సరాలలో 2002-2004 మార్చి వరకు చూస్తే, ఆల్ ఇండియా యావరేజ్ 5.7శాతం అయితే, మన రాష్ట్రానికి సంబంధించిన స్థూల ఆదాయ పెరుగుదల రేటు 4.8శాతం వుంది. 1995 నుంచి 2002 వరకు 5.07 శాతం అయితే 2002 నుంచి 2004 వరకు 4.8 శాతానికి మరింత తగ్గింది. కాని చంద్రబాబుగారు మాట్లాడుతూ దాన్ని ఏవిధంగా విశ్లేషిస్తున్నారంటే, ఆంధ్ర ప్రదేశ్‌లో 2003-04 లో 7.6 శాతం పెరుగుదల రేటుంటే, 2004-05 అంటే ఈ సంవత్సరం ఇంకా పూర్తి కాలేదు - ఈ సంవత్సరంలో కేవలం 4.96 శాతం వస్తోంది, మేము అంతకు ముందు చాలా గొప్పగా చేశాం కదా అని అంటున్నారు. 2003-04 సంవత్సరానికి 7.6శాతం వచ్చిన మాట వాస్తవమే. కాని ఎక్కడి నుంచి వచ్చింది? అంతకు ముందు సంవత్సరం 2002-03 కు కేవలం 2.59శాతం వుంది. ఆ 2.59శాతం ఈ 7.61శాతం మొత్తానికి తీసుకుంటే ఎంత అవుతుంది? అది చెప్పరు. 2002 - 03 కు సంబంధించి గ్రోత్ కేవలం 2.59శాతం వుందనే విషయాన్ని విస్మరించే ప్రయత్నం చేస్తున్నా రు. ఎవరిని మోసం చేయడానికి ఈ ప్రయత్నాలు? అలాగే కేంద్రం గురించి కూడా మాట్లాడారు ఆయన . అంతకు ముందున్న ఎన్‌డిఏ పరిపాలనలో 8.51 శాతం గ్రోత్ రేటు ఉంటే ఈ సంవత్సరం 2004-05 లో ఇది 6.91 శాతానికి తగ్గుతోందని ఒక టెంటేటివ్ ఫిగర్‌ను కోట్ చేశారు . అక్కడ కూడా అంతకు ముందు సంవ త్సరం కేవలం 3.99 శాతం వుంది. ఆ 3.99 శాతం నుంచి 8.56శాతం తీసేస్తే, రెండూ కూడా కలిపినా ఆరు శాతం కంటె లోపే అనే విషయాన్ని భ్రమింపజేసే ప్రయత్నం చేస్తున్నారు, ఇంకా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నా రు. ఇక్కడ(అధికారంలో) ఉన్నపుడు మోసం చేశారు, కనీసం అక్కడ(ప్రతిపక్షం) ఉన్నప్పుడైనా చిత్తశుద్ధితో పనిచేయకపోతే ఎలా? కొంచెం ఆలోచన చేసుకో వలసిన అవసరం ఉందనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. ఉపాధి కల్పనా అవకాశాలలో పెరుగుదల రేటు ఎంత భయంకరంగా తగ్గిపోయిందో చూడం డి. Human face అనే ఆలోచన లేకుండా , ఉపాధి లేని వారి పరిస్థితులు ఏవిధంగా ఉంటాయనే ఆలోచన లేకుండా కేవలం లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ అంటూ, we are for globalization and liberlization, it does not mean that we are against it కాని రాష్ట్రం యొక్క వాస్తవిక పరిస్థితులను అర్థం చేసు కో కుండా, ఆయన చేసిన వ్యవహారం వల్ల growth in employment 1984 నుంచి 1994 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 2.41 శాతం వుండేది. 1994 నుంచి 2004 వరకు వచ్చేసరికి అది 1.1శాతానికి తగ్గిపోయింది. ఉపాధి కల్పనా పెరుగుదల రేటు అంతకు ముందు వున్న పది సంవత్సరాల కంటె 0.31 శాతం తగ్గింది. దీనికి కారణం ఆయనగారి వ్యవహార శైలి. ఆనాడు ఆయనగారు ఏమన్నారంటే, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెక్టారులో, టూరిజం లోనే ఉపాధి కల్పనా అవకాశాలు ఎక్కువగా వస్తాయి, వ్యవసాయం దండగ, వ్యవసాయానికి ఎంత ప్రాధాన్యతను ఇచ్చినా ఏమీ ప్రయోజనం లేదు, బేసిక్ ఇండస్ట్రీ అనవసరం అన్నారు. టూరిజం, సర్వీసు సెకార్ ఈ రెండింటి మీదే నేను ఎక్కువగా కాన్‌సంట్రేట్ చేస్తానని ఆయనకంతకు ఆయనే చెప్పడం జరిగింది.

ఉ.11.40

ఆయన ఒకటి మరచిపోయారు. వ్యవసాయం బాగా ప్రొడక్టివ్‌గా ఉండాలి. వ్యవసాయంలో నూటికి 66 శాతం మంది ప్రజలు ఆధారపడి ఉన్నారు. వ్యవసాయానికి ఎక్కువ ఖర్చు పెట్టగలిగిన నాడే ఎక్కువ అభివృద్ధి జరుగుతుంది. ఆ విధంగా ఇండస్ట్రియల్ గూడ్సును కొనడానికి అవకాశం ఉంటుంది. పరిశ్రమలలో ఎక్కువ ఉత్పత్తి జరుగుతుంది. ఆ విధంగా ఇండస్ట్రీస్ సెక్టార్ బాగా అభివృద్ధి చెందుతుంది. వ్యవసాయం, ఇండస్ట్రీస్ ప్రధానమైనటువంటివి. ఈ రెండింటిని పూర్తిగా మరచిపోతే రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి, పురోగాభివృద్ధి ఎలా సాధించగలరని అడుగుతున్నాను. వారు ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను , ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడానికి ప్రయత్నం చేశారు. ఆల్విన్ కంపెనీని, షుగర్ ఫ్యాక్టరీలను మొదలైన వాటిని అమ్మారు. ప్రభుత్వానికి సంబంధించిన వందల వేల ఎకరాల భూములను అప్పనంగా అప్పచెప్పారు. ఆర్‌టిసిని, ఎలక్ట్రిసిటీ బోర్డును నష్టాల ఊబిలోకి నెట్టి వేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు పరిచే విషయంలో ఏ మాత్రం ముందుకుపోలేదు. పోయిన సారి ఎన్నికలలో వారు చేసిన వాగ్ధానం 1999-2004కు సంబంధించిన ఐదు సంవత్సరాలలో 35 లక్షల ఇళ్లు కట్టిస్తామన్నారు. పేద వారికి సంవత్సరానికి ఏడు లక్షల కట్టిస్తామని వాగ్ధానం చేసి, దానిలో కనీసం 20 శాతం కూడా ఆచరణలో పెట్టడానికి సాధ్యం కాలేదు. కనీసం మంచినీటి సమస్యను కూడా వారు తీర్చలేదు. రంగారెడ్డి, నల్గొండ, ప్రకాశం జిల్లాలలో ఫ్లోరోసిస్‌తో తీవ్రమైన బాధపడుతున్నారు. టి.వి.లలో, వార్తా పత్రికలలో దానికి సంబందించి ఘోషిస్తూనే ఉన్నాయి. ఫ్లోరోసిస్ వల్ల 20 సంవత్సరాల వయస్సుకే 50 లేక 60 సంవత్సరాల వయస్సు వాళ్లలాగా కనిపిస్తారు. అటువంటి వారిని ప్రదర్శనకు తీసుకువస్తే వారి గురించి స్పందించలేదు. అసెంబ్లీలో, గవర్నర్ దగ్గరకు కూడా తీసుకువెళ్లి చూపించితే, వారి కోసం ఒక్క కార్యక్రమం అయినా చేశారా? అని అడుగుతున్నాను. అటువంటి పెద్ద మనిషి, మా ప్రభుత్వానికి గడచిన తొమ్మిది మాసాలుగా దశ, దిశ లేదని అంటున్నారు. దశ, దిశ అంటే ఆయనకు అర్థం తెలుసా? దశ అంటే మహర్దశ, లేదంటే దుర్దశ ఉంటుంది. దిశ అంటే ఏవిధంగా పోతున్నామనే డైరెక్షన్. గడచిన తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉండి ఇటువంటి దుర్ధశకు తీసుకువచ్చి ఈ రోజు మమ్ములను అంటున్నారు. మాకు డైరెక్షన్ లేదనా? మేము వచ్చిన తరువాత దశ మారలేదనా? మేము తప్పకుండా దశ మార్చే దిశగా ముందుకు పోతున్నాము. ఆ దిశలో మేము ప్రయత్నం చేస్తున్నాము. ఆ విధంగా దిశ ఉందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

చైనా పర్యటన గురించిః ఇంతకుముందు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చైనాకు వెళితే ఏమి నేర్చుకున్నారో నాకు తెలియదు కాని నేను మాత్రం చైనాకు వెళ్లక ముందు, వెళ్లిన తరువాత చెప్పేది ఒకటే. మన దేశ జనాభా కంటే ఎక్కువ జనాభా గల దేశం చైనా. వైశాల్యంలో మన దేశం కంటే పెద్ద దేశం . కాని సేంద్రియానికి ఉపయోగ పడగలిగే భూమి వారి కంటే మనకే ఎక్కువగా ఉంది. 1978వ సంవత్సరంలో వారు రిఫార్మ్స్ మొదలు పెట్టిన తరువాత సరళీకృత ఆర్థిక విధానాలు మొదలు పెట్టారు. వారు మొట్టమొదటిగా వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చారని మనవి చేస్తున్నాను. వ్యవసాయానికి సంబందించి మేలైన విత్తనాలు, క్రెడిట్ లోన్సు, యంత్రీకరణ గురించి, అవసరమైన మేరకు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పైన ఖర్చు పెట్టారు. ఆ విధంగా ప్రొడక్టివిటీ పెంచగలిగారు. ప్రపంచ దేశాలలో ఈ రోజు ఫాస్టెస్టు గ్రోయింగ్ ఎకానమీగా నిలబడడానికి కారణం కాగలిగింది. మొట్టమొదట they have concentrated on agriculture. అగ్రికల్చర్, ఇరిగేషన్‌ను కాన్‌సంట్రేట్ చేశారు. ఆ విధంగా ఇండస్ట్రీస్‌పై కాన్‌సంట్రేట్ చేయడం వల్ల సర్వీసెస్ కూడా పెరిగాయి. ఆయన చైనా వెళ్లినా నేర్చుకోలేదు. నేను అక్కడికి వెళ్లక ముందు, వెళ్లినా తరువాత కూడా నా అభిప్రాయం

ఒకటే. త్రీ గాడ్జెస్ అనే ఇరిగేషన్ ప్రాజెక్టు మన లెక్కల్లో రు.90 వేల కోట్ల ఇరిగేషన్ ప్రాజెక్టు. 18 వేల మెగావాట్ల పవర్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టు. ఇప్పటికి నలబై శాతం విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. మరో రెండు, మూడు సంవత్సరాలలో అది పూర్తి ఉత్పత్తిని సాధిస్తుంది. మన లెక్కల ప్రకారం సగటున యూనిట్‌కు రు.2 లు ధర వేసుకుంటే రు.18 వేల కోట్లు కరెంట్ ఉత్పత్తి చేస్తుంది. మన రాష్ట్రం చేసే మొత్తం ఉత్పత్తి కంటే ఎక్కువ. ఆల్‌మోస్ట్ డబుల్. అంత ప్రగతి సాధించినా వారు వ్యవసాయాన్ని, బేసిక్ ఇండస్ట్రీస్‌ను మరచి పోలేదు. వాటి వల్ల సర్వీసెస్ , ఐటి, టూరిజమ్ పెరిగాయి. వారు న్యూ మిలీనియమ్ బ్లూ ప్రింట్‌లో 2010 వరకు వారు వ్యవసాయానికి ఏ మాత్రం ప్రాధాన్యత తగ్గకూడదని నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచ దేశాలలో ఉన్న ప్రొడక్టివిటీ 1.6 రెట్లు ఉంది. పాడీ ప్రొడక్షన్, వీట్, మెయిజ్ , గ్రౌండ్‌నట్ కాని ప్రతి ప్రొడక్టివిటీలో 1.6 రెట్లు ఎక్కువ ఉన్నా ఇంకా పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. వ్యవసాయదారులకు డైరెక్టుగా సబ్సిడీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరైతే మూడు పంటలు పండిస్తారో వారికి క్యాష్ సబ్సిడీ ఇస్తున్నారు. వారు వ్యవసాయానికి, ఇండస్ట్రీస్‌కు పెద్ద పీట వేశారు కాబటి గత దశాబ్ధంలో యావరేజ్ ఇండస్ట్రియల్ గ్రోత్ 11.1 శాతం ఉంది. మనది 6.9 శాతం మాత్రమే ఉంది. ఏ సంవత్సరం అయితే వ్యవసాయం నెగిటివ్ గ్రోత్ ఉందో ఆ రోజు ఇండస్ట్రియల్ గ్రోత్, స్టేట్ డొమెస్టిక్ గ్రోత్ పడిపోయింది. దీసీజ్...... ఇం ఇది పెద్దగా నేర్చుకోవలసిన అవసరం లేదు. కామన్‌సెన్స్‌తో కూడినటువంటిది. జనరల్ నాలెడ్జ్ . ఇది చేయకూడదనే వారు కొందరున్నారు. గవర్నర్‌గారు ఈ ప్రభుత్వం యొక్క దిశ నిర్దేశిస్తూ చెప్పారు.ఈ ప్రభుత్వం రైతాంగంలో గ్రామీణ పేదల్లో ఒక కాన్ఫిడెన్సును నెలకొల్పాలని ప్రయత్నం చేస్తున్నాము. వ్యవసాయానికి సంబందించిన ప్రతి పనిలో ముందుకుపోయే ప్రయత్నం చేస్తున్నాము. ఫిస్కల్ మేనేజ్‌మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ద్రవ్య వినియోగంలో మేలైన విధానాలు అవలంబించి, ఇతర ప్రాంతాల నుండి వివిధ ఆర్థిక వ్యవస్థల నుండి మనకు అవసరమైన మేరకు తక్కువ వడ్డీకి రుణాలు ఇప్పించే ప్రయత్నం చేస్తాము. మన ఆర్థిక వ్యవస్థ బాగా ఉందంటే ఇతరులు వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారు. ఆర్థిక వ్యవస్థ బాగుంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్స్ పెరుగుతాయి. పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వస్తారు. ఆ విధంగా క్వాలిటీ పవర్, క్వాలిటీ వాటర్, కనీస సదుపాయాలు మంచి రోడ్లు ఇవ్వగలుగుతామని మనవి చేస్తున్నాను. అవన్నీ ఉంటేనే ఎవరైనా ముందుకు వస్తారు.

ఉ.11.50

Totally prudent financial management చేయాలనేది రెండవ ప్రధానమైన అంశము. మూడవ ప్రధానమైన అంశము ఏమనగా గడచిన కొన్ని దశాబ్దాలుగా వున్న ఈ తీవ్రవాద సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం చేసే ప్రయత్నం చాలా గట్టిగా ప్రయత్నం చేయాలని మేము విశ్వసిస్తున్నాము. దానిని కూడా ప్రధానంగా చెప్పాము. వ్యవసాయం గడచిన పది సంవత్సరాలుగా ఎంత అన్యాయంగా దిగజారి పోయిందో, వ్యవసాయ ఉత్పత్తుల గురించి మరలా ఒకసారి చెప్పవలసిన అవసరమున్నదని నేను అనుకుంటున్నాను. 1994వ సంవత్సరములో రాష్ట్ర స్థూల ఆదాయంలో వ్యవసాయానికి సంబంధించి ఉత్పత్తిలో 25 శాతంగా వుంటే 2004వ సంవత్సరము వచ్చేసరికి 13 శాతానికి తగ్గిపోయింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తులు పదమూడు శాతానికి తగ్గిపోయినవి. రాష్ట్రంలో 67 శాతం దీని పైన ఆధారపడి నివసించే వారికి వచ్చిన పరిస్థితి అధ్యక్షా. Even the prices also 94వ సంవత్సరము కంటే 2004వ సంవత్సరములో 3,000 కోట్ల రూపాయలు తగ్గడం జరిగింది. మొత్తం మీద 1994 నుండి 2004వ సంవత్సరానికి ఇంత ఇబ్బందికరమైన పరిస్థితుల నుంచి బయట పడాలనే ఉద్దేశ్యముతో వ్యవసాయానికి, సేద్యపు నీటి రంగానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమైన పీట వేసింది. పెద్ద పీట వేసింది. ఇందులో ఏ మాత్రం తేడా లేదు. ఇంతకు ముందు ప్రభుత్వానికి, మా ప్రభుత్వానికి

తేడా చూడండి. ఇంతకు ముందు ప్రభుత్వం అయితే వ్యవసాయాన్ని ఎంత, అసలు ప్రభుత్వానికి సంబంధించి ప్రతి సంవత్సరమూ కొన్ని ఫిగర్స్ వస్తాయి. ఎకనామిక్ సర్వేస్ లాంటివి వస్తాయి. వాటిని ఎప్పుడైనా ఇంతకు ముందు వున్న ముఖ్యమంత్రి, పది సంవత్సరాలుగా వున్న ముఖ్యమంత్రి వాటిని ఎప్పుడైనా విశ్లేషణ చేశాడా? అని అడుగుతున్నాను. ఎట్లా వుండేది అంటే ఉదాహరణకు చాలా చిన్న ఉదాహరణ చెబుతాను. మా ప్రాంతములో అంటే రాయలసీమ ప్రాంతములో, తెలంగాణా ప్రాంతములో కంటే ఎక్కువవగా గ్రౌండ్ నట్ అంటే వేరుసెనగ విత్తనం వేస్తారు. ఖరీఫ్‌లో వేరుసెనగ బాగా ఎక్కువగా వుంటుంది. వర్షాధారమైన వేరుశెనగ వుంటుంది. ఖరీఫ్‌లో వచ్చే దిగుబడి కంటే రబీలో వచ్చే దిగుబడి కనీసం రెట్టింపు కంటే ఎక్కువగా వుంటుంది. దీనికి కారణం ఏమిటని చెప్పి ఎప్పుడైనా కూడా ఎకనామిక్ సర్వేలను, రికార్డులను ఏ ఒక్క రోజైనా ఇంతకు ముందు వున్న ముఖ్యమంత్రి విశ్లేషణ చేశాడా? మేము అక్కడ కూర్చొని విశ్లేషణ చేసి చెప్పినా కూడా వాటిని గురించి పట్టించుకున్నాడా? కారణం ఏమిటంటే ఖరీఫ్‌లో వేరుశెనగ కేవలం వర్షపాతం మీదే ఆధారపడి వుంటుంది. చాలా సంవత్సరాలు అవసరమైన మేరకు వర్షాలు రాక 30,40,50 రోజులు వర్షాలు బిగించివేసి ఈల్డ్ బాగా తగ్గిన పరిస్థితులు వున్నాయి. కాని రబీ వచ్చేసరికి తప్పనిసరిగా కేవలం నీటి ఆధారం వున్న చోటే వేస్తారు కాబట్టి ఆ నీటి ఆధారం వుంటే చాలా ఎక్కువగా ఈల్డ్ వస్తుంది. కాబట్టి ఖరీఫ్‌లో ఏరియా చాలా ఎక్కువగా వుంటుంది. రబీలో చాలా తక్కువగా వుంటుంది. కాని ఒక్కొక్క ఎకరా ఈల్డ్ మాత్రం ఖరీఫ్‌లో చాలా తక్కువగా వుంటుంది. రబీలో చాలా ఎక్కువగా వుంటుంది. దీనికి కారణం అవసరమైన మేరకు సేద్యపు నీరు సరఫరా కావడం తప్ప, మరొకటి కాదు. అందుకే ఎన్ని రకాలైన ఇబ్బందులు వున్నా కూడా మనం అనుకున్న సోకాల్డ్ మెట్ట పైర్లకైనా, మనం అనుకుంటున్న సోకాల్డ్ వర్షాధార పంటలకు అయినా కూడా ఎంతో కొంత కనీసం ఒక్క తడికి అయినా నీళ్లు ఇప్పించగలిగితే రాష్ట్రంలోని పరిస్థితులు పూర్తిగా మారతాయనడంలో నాకు ఏ మాత్రం అనుమానం లేదు. అది బెటర్ అగ్రికల్చర్ ప్రాక్టీస్. అవసరమైన మేరకు కనీసం ఒక్క ఆరుతడికి అయినా నీళ్లు ఇప్పించే ప్రయత్నం చేయాలి. అందుకే ఇరిగేషన్‌ను నేను అత్యంత ప్రధానమైన అంశముగా తీసుకున్నాను. 1994 నుండి 2004 వరకు ఆ పది సంవత్సరములలో మొత్తం రాష్ట్రం యొక్క ఆదాయం 55,257 కోట్ల రూపాయలు అయితే అందులో కేవలం 18 శాతం మటుకే ఇరిగేషన్ పైన ఖర్చు పెట్టడం జరిగింది. కాని గడచిన రెండు సంవత్సరాలలో అంటే ప్రస్తుత సంవత్సరము, వచ్చే సంవత్సరములో 2004-06 వరకు ఈ రాష్ట్రానికి సంబంధించిన సొంత ఆదాయం 32,382 కోట్ల రూపాయలని అనుకుంటున్నాము. అంటే ఈ రాష్ట్రానికి సంబంధించి సొంత ఆదాయం మటుకే I am not asking about the central revenues such as loans, debts and borrowings etc. రాష్ట్రానికి సంబంధించి సొంత ఆదాయం ఈ రెండు సంవత్సరములలో 32,382 కోట్ల రూపాయలు వుంటుందని అనుకుంటే అందులో 10,400 కోట్ల రూపాయలు అంటే 40 శాతం కేవలం ఇరిగేషన్ పైన, సేద్యపు నీటి రంగము పైన ఖర్చు పెడుతున్నాము. We want to focus our attention on these items. ఈ విషయం నేను ఈ రోజు చెబుతున్నది కాదు. నేను ఎప్పుడో 1996వ సంవత్సరములో అనుకుంటాను. అప్పుడప్పుడే కొత్తగా చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచిన తరువాత, ముఖ్యమంత్రి అయిన సందర్భములో ఆయన గారు పార్లమెంట్ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ సభ్యులకు ఏర్పాటు చేసిన చివరి సమావేశం అదే అనుకుంటాను. ఆ సమావేశములో నేను చెప్పాను. పార్లమెంట్ సభ్యులకు బడ్జెట్ సమావేశాలకంటే ముందు అక్కడ వున్న సమస్యల గురించి విశదముగా వివరించడానికి ఏర్పాటు చేసిన సమావేశములలో ఆ రోజే చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రానికి అత్యంత ప్రధానమైన అంశము వ్యవసాయం. ఈ వ్యవసాయం పైన మీరు దృష్టి నిలపడం లేదు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం లేదు. అదృష్టవశాత్తూ మీకు మంచి అవకాశం వచ్చింది. వెనుకబడిన ప్రాంతాలకు సంబందించి ప్రత్యేకమైన కృషి చేయండి. కృష్ణా జలాల వివాదం మరలా

2000 సంవత్సరము తరువాత తిరగతోడబడుతుంది. ఎన్ని రకాలైన ఇబ్బందులు వున్నా మీరు రాష్ట్రానికి సంబంధించి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండని చాలా గట్టిగా చెప్పాను. నాకు అప్పుడప్పుడు కొంచెము పరుషముగా మాట్లాడే అలవాటు. ఆ మాటలు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టులు పూర్తి చేస్తే చరిత్రలో మీ పేరు సువర్ణాక్షరాలతో మిగిలి పోతుంది. చేయలేకపోతే చరిత్రలో మీ పేరు చరిత్రహీనులుగా మిగిలిపోతారు అంటే ఆ రోజు తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది పార్లమెంట్ సభ్యులు నా మీద ఉరికారు, నన్ను చాలా గట్టిగా విమర్శించారు. అదే విధమైన కమిట్‌మెంట్‌తో ఈ రోజుకీ చెబుతున్నాను. ఈ ఐదు సంవత్సరాల మా పాలనలో మేము అనుకున్నట్లుగా ఈ ప్రాజెక్టులు పూర్తి చేయలేకపోతే చరిత్రహీనులుగా మేము మిగిలిపోతాము. ఇందులో ఏ మాత్రం తేడా లేదు. I am not shirking away of my responsibility. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ అనేది ఎంత ఎక్కువగా చేయగలిగితే you have cycling of it. ఎంత ఎక్కువగా పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ వుంటే అంత ఎక్కువగా ఎకానమీ గ్రోత్ వుంటుంది. ప్రాజెక్టులు కడితే బోలెడంత ఎంప్లాయిమెంట్ వస్తుంది. డీజిల్ సేల్స్ పెరుగుతాయి. సిమెంట్ సేల్స్ పెరుగుతాయి. స్టీల్ సేల్స్ పెరుగుతాయి. వాటి వలన గవర్నమెంట్‌కు ఆదాయం వస్తుంది. ఆదాయం తోబాటు ఎంప్లాయిమెంట్ వస్తుంది. ఓవరాల్ గ్రోత్ వస్తుంది. ప్రైవేటు ఎంప్లాయిమెంట్ వస్తుంది. ప్రైవేటు గ్రోత్ వస్తుంది. ప్రైవేటు ఇండస్ట్రీ వస్తుంది. ఉదాహరణకు చాలా చిన్న ఎగ్జాంపుల్ చెబుతాను. నాగార్జునసాగర్ కట్టేటప్పుడు ఆ రోజున రాష్ట్రానికి నాగార్జున సాగర్ కట్టగలిగినంత ఆర్థిక స్తోమత లేదు. ఆ రోజున మిషన్‌లు లేవు. కేవలం It was a man-made project. ఆ కాలంలో దీనిని కట్టడానికి సుమారు ఐదు, పది సంవత్సరములు పట్టింది. నాగార్జున సాగర్ కట్టడం మొదలు పెట్టేసరికే, కడుతున్నామనే విషయం తెలిసే సరికే మాచెర్లలో సిమెంట్ ఫ్యాక్టరీ వచ్చింది. మాచెర్ల నుండి నాగార్జున సాగర్‌కు సిమెంట్‌ను తీసుకొని రావడానికి ఒక రైల్వే లైను వచ్చింది. Is it not a good thing for the Government? ఆ సిమెంట్ ఫ్యాక్టరీల వలన సేల్స్ ట్యాక్స్, మరొకటి రాదా? ఎక్కడైనా పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ అన్నది చాలా అవసరం. We are committed to public investment. ఈ పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఎంత ఎక్కువగా వీలుంటే అంత ఎక్కువగా పబ్లిక్ ఇన్వెస్టిమెంట్ చేయాలనేది మాకు వుంది. అందుకే మీరు ఎక్కువ ప్రాజెక్టులు కడతామని అంటున్నారు, ఏ విధంగా మీరు కడతారు, మీకు ఎలా వీలౌతుంది అని మీరు అడగవచ్చు. మేము అప్పులు కూడా మాకు ఇష్టం వచ్చినంత తీసుకొని రావడానికి అవకాశం లేదు. ఎ.ఫి.ఈ.ౡ. డొమెస్టిక్ ప్రాజెక్టులకు 3 నుండి 3.5 శాతం కంటే ఎక్కువ అప్పులు తీసుకొని రావడానికి అవకాశం వుండదు.

మ.12.00

2007-08 ఆర్థిక సంవత్సరానికల్లా రాష్ట్రానికి సంబంధించి రెవెన్యూ లోటు పూర్తిగా లేకుండా చెయ్యాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఆ విధమైన పద్ధతులలో పోతుంటే, కనీసం ఈ మేరకైనా అప్పులు పుడతాయి. మన రాష్ట్రానికి సంబంధించి స్థూల ఆదాయం, గడచిన సంవత్సరం ఐతే ఉజ్జాయింపుగా లక్షా ఎనభై వేల కోట్లు ఉందనుకుంటే ఈ సంవత్సరం రెండు లక్షల కోట్లు ఉంటుంది, వచ్చే సంవత్సరానికి రెండు లక్షల ఇరవై అయిదు వేల కోట్లు అవుతుంది. ఆ మేరకు 3 నుండి 3.5 శాతం అప్పులు తీసుకురావడానికి అవకాశం ఉంది. అంటే around ఏడు వేల కోట్ల రూపాయలకు ఏ మాత్రం అప్పులు తీసుకురావడానిరి ఇబ్బంది ఉండదు. ఆ మేరకు అప్పులు తీసుకొచ్చి, సర్వీసింగ్ చేసుకోడానికి రాష్ట్రానికి అవకాశం ఉంటుంది జి.ఎస్.డి.పి వల్ల. రాష్ట్ర స్థూల ఆదాయంలో మనం ఎంత తక్కువ అనుకున్నా కనీసం 15 శాతం పన్నుల రూపంలో వస్తుంది. ఆ విధంగా వస్తుంది కాబట్టి ఈ మేరకు అప్పులు.. సర్వీసింగ్ చేయడానికి అవకాశం ఉంటుందని ఆర్థిక శాస్త్రవేత్తలు విశ్లేషణ చేసిన అంశం ఇది. ఎన్ని రకాలుగా ఆలోచనలు చేసి రెవెన్యూ డెఫిసిట్

అనేది లేకుండా చేసుకోండి, మీకు అప్పులు తీసుకురావడంలో ఇబ్బందులుండవన్నారు. జి.ఎస్.డి.పికి 3 నుండి 3.5 శాతం మేరకు అప్పులు వస్తాయి. కేంద్ర ప్రభుత్వం కూడా ఆ మేరకు జి.ఎస్.డి.పి క్రింద ఎక్కువ కార్యక్రమాలు చెయ్యకపోతే, ఇన్‌ఫ్లేషన్ చెయ్యకపోతే చాలా రకాలుగా ఇబ్బందులు రావచ్చు. సంవత్సరానికి ఏడు వేల కోట్లు రెవెన్యూ డెఫిసిట్ తగ్గించాలి. ఆ రెవెన్యూ డెఫిసిట్ తగ్గించే విషయంలో ఈ రాష్ట్రప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుందని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అది మాకు కొత్త కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, ఇంతకు ముందు మేము చెప్పినట్లుగా, 1994 సంవత్సరంలో, వారికి మేము అధికారం అప్పగించినప్పుడు... మా రోశయ్య గారు కూడా ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అప్పుడు 234 కోట్ల రూపాయల రెవెన్యూ సర్‌ప్లస్‌తో వారికి అధికారం అప్పగించాము. ఎప్పుడైనా, ఎక్కడైనా ఒక ఆర్థిక ఫిలాసఫీ ఏమిటంటే, the best of the economical philosophy. నాకు వంద రూపాయలు ఆదాయం వస్తుందంటే 99.9 రూపాయలు ఖర్చు పెట్టడానికి ఇబ్బంది లేదు. రు. 99.99 పైసలు ఖర్చు పెట్టడానికి ఇబ్బంది లేదు. కాని వంద రూపాయల ఆదాయం వచ్చినప్పుడు, నూరు రూపాయల కంటే ఎక్కువ ఖర్చు పెడితే మనం అప్పుల ఊబిలో కూరుకుపోతాము. తెలియకుండానే అప్పుల ఊబిలో కూరుకుపోతాము. ఇన్‌సాల్వెంట్ అవుతాము, దివాళా తీస్తాము అనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకు ముందు కూడా గమనించుకుంది. ఇవ్వాళ కూడా గమనిస్తుంది. ఆ విధమైన పద్ధతులలో పోతున్నామనే విషయాన్ని మనవి చేస్తున్నాను. గత ఐదు, పది సంవత్సరాలైతే దాదాపు యాభై వేల కోట్ల రూపాయలు అప్పులు తీసుకోస్తే అందులో ఇరవై రెండు వేల కోట్ల రూపాయలు రెవెన్యూ డెఫిసిట్ అయితే, తీసుకొచ్చే అప్పులు ప్రాజెక్టులకు వాడలేదు. కాని రెవెన్యూ డెఫిసెట్‌కు వాడాలి. ఇప్పుడు స్పెసిఫిక్‌గా 21 వేల 994 కోట్ల రూపాయల రెవెన్యూ డెఫిసెట్ in the past 10 years. 1996-97 సంవత్సరంలో అయితే, అప్పులు తీసుకొచ్చింది మూడు వేల 111 కోట్లు, రెవెన్యూ డెఫిసెట్ మూడు వేల 199 కోట్లు. అప్పులు తీసుకొచ్చినా కూడా రెవెన్యూ డెఫిసిట్‌కి చాల లేదు. అప్పులు తీసుకొచ్చింది మూడు వేల 111 కోట్లు, రెవెన్యూ డెఫిసిట్ మూడు వేల 199 కోట్లు, ఇంకొక ఎనభై కోట్లు చాల లేదు. ఆ విధమైన పరిస్థితుల నుండి మేము బయట పడే కార్యక్రమంలో ఉన్నాము. గడచిన పది సంవత్సరాలలో అయితే ఇరవై రెండు కోట్ల రూపాయలు రెవెన్యూ డెఫిసిట్, పోయిన సంవత్సరం అయితే 2961 కోట్లు అయితే, అక్కడ నుండి మాకు ఈ సంవత్సరం పూర్తిగా బడ్జెట్ ప్రెసెంట్ చేయడానికి అవకాశం లేదు. మేము అధికారంలోకి వచ్చింది మే నెలలో! బడ్జెట్ ప్రెజెంట్ చేసింది జూలైలో. అప్పటికే ఈ 2961 కోట్ల రెవెన్యూ డెఫిసిట్‌ను 1900 కోట్ల రూపాయలకైనా తగ్గించాలని మేము ప్రయత్నం చేద్దామనుకున్నాము. ఆ మేరకు బడ్జెట్ ఎస్టిమేట్ ఇచ్చాము. కాని ఈ తొమ్మిది మాసాల మా పరిపాలనలో 19 వందల కోట్ల రూపాయలు ఇవ్వాళ రివైజ్డ్ ఎస్టిమెట్ ఇచ్చాము హౌస్‌కు. 1461 కోట్లకు తగ్గిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

(అధకార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

This is what is called prudence. Prudence Fiscal Management. I specially, congratulate the Finance Minister on this occasion. ఎవరు ఎంత మంది ఇబ్బంది పడ్డా, బాధ పడ్డా, రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌కు, క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్‌కు తేడా చూడవలసిన అవసరం ఉంది. రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ వీలైనంత వరకూ తగ్గించే ఏర్పాట్లు చేస్తున్నాము. ఉన్న డబ్బులో అంతో, ఇంతో రెవెన్యూ డెఫిసిట్ ఉన్నా 2004-2005 సంవత్సరానికి ఇరిగేషన్‌లో నాలుగు వేల రెండు వందల కోట్ల రూపాయలు ప్లాన్‌లో ఖర్చుపెడదామనకుంటున్నాము. కొత్త ప్రాజెక్టుల పైన. మూడు మాసాలు courts చుట్టూ తిరగడానికి

పోయింది. దానికి కారణాలు ఏమిటి? 4200 కోట్ల రూపాయలు ఖర్చు పెడదామనుకున్నప్పటికీ ఖర్చు పెట్టే పరిస్థితులలో లేము. నాలుగు వేల కోట్ల రూపాయలు కనీసం ఖర్చు పెడదామని, రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో 4002 కోట్లు చూపించాము. అంతకు ముందు వాళ్లు పది సంవత్సరాలలో ఇరిగేషన్‌కు చాలా తక్కువ ఖర్చు పెట్టారు. మేము ఈ ఒక్క సంవత్సరంలోనే 31 శాతం ఇరిగేషన్‌కు ఖర్చు పెడుతున్నాము. వచ్చే సంవత్సరానికి 6350 కోట్లు ఖర్చు పెట్టాలని అనుకుంటున్నాము. రెవెన్యూ డెఫిసిట్ ఈ సంవత్సరం 1461 కోట్లకు వస్తుందనుకుంటే అది వచ్చే సంవత్సరానికి 1400 కోట్ల రూపాయలకు గ్రాంట్ చెయ్యాలని అనుకొంటున్నాము, which is only 16% of the total fiscal deficit. మేము చేస్తున్న అప్పుల్లో రెవెన్యూ డెఫిసెట్ కాస్ట్ 16 శాతం ఉంటుంది. కాని ఇంతకు ముందు పది సంవత్సరాలలో వారు చేసిన అప్పుల్లో రెవెన్యూ డెఫిసిట్ 44 శాతం ఉంది. వంద రూపాయలు అప్పు చేస్తే 44 రెవెన్యూ డెఫిసిట్, వారి పరిపాలనలో వారి నిర్వాకం అయితే మేము చేస్తున్న అప్పులు వంద రూపాయలలో కేవలం 16 శాతం రెవెన్యూ డెఫిసిట్ ఉంటే, మిగతా 88 శాతం కూడా వచ్చే సంవత్సరం ప్రాజెక్టుల పైన, రోడ్ల పైన ఖర్చు పెట్టడం జరుగుతోంది. చాలా మందికి ఇప్పటికి కూడా రెవెన్యూ డెఫిసిట్‌కు ఫిస్కల్ డెఫిసిట్‌కు తేడా తెలుసో తెలియదో నాకు తెలియదు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన పెద్ద మనిషి నిన్న, మీరు రెవెన్యూ డెఫిసిట్ తగ్గించారు, ఎందుకంటే మీరు ఖర్చు పెట్టలేదంటారు. రెవెన్యూ డెఫిసిట్‌లో ఖర్చు పెట్టకపోతే, తగ్గించడానికి అవకాశం ఉంటుందా? జీతాలు ఎవరికైనా ఇవ్వకపోతే ఊరుకుంటారా? రెవెన్యూ ఎక్సపెండీచర్‌లో మోస్ట్‌లీ జీతాలే కదా! ఫిబ్రవరి నెల 1వ తేదీన ఇవ్వవలసిన వారికి జీతాలు ఇచ్చాము, జనవరిలో ఇచ్చాము. ఫిబ్రవరి నెల జీతం మార్చి 1కి ఇస్తాము. మార్చి నెల జీతం ఏప్రిల్ 1కి ఇస్తాము. గడచిన సంవత్సరంలో ఒక్క రోజు కూడా ఓవర్ డ్రాఫ్ట్‌కు పోకుండానే చేస్తున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మ. 12.10

వారు అధికారంలో ఉండగా 10 సంవత్సరాల కాలంలో వందల సార్లు ఓవర్ డ్రాఫ్ట్‌లు తీసుకున్నారు. రు. 10 వేల కోట్లకు అది పెరిగి, రు. 20 వేల కోట్లకు పైగా ఓవర్ డ్రాఫ్ట్‌లు తీసుకున్నారు. మాకు తెలుసు. నేల విడిచి సాము చేసే వారం కాదు. శాసన సభ్యులకు చాలా వరకూ చెబుతున్నాను. ఎక్కడయినా ప్రాజెక్టు గురించి అడిగితే, అవసరమయిన మేరకు అప్పు తేవడానికయినా అభ్యంతరం లేదు. తప్పకుండా చేద్దాము అంటాను. కానీ ఎక్కడయినా గ్రాంట్–ఇన్–ఎయిడ్ పోస్ట్ అడ్మిట్ కావాలంటే , క్రొత్త పోస్టు కోరితే, క్రొత్త పోర్ట్ లేదా మరొక ఆఫీసో క్రియేట్ చెయ్యాలంటే, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ అవుతుంది కనుక రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌ను పెంచడానికి అవకాశం లేదు. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్‌ను పెంచితే బీహార్ లాగానో, యు.పి లాగానో తయారవుతాము, దయచేసి వద్దు అంటాము. నా సహచర శాసన సభ్యులను అందరినీ కూడా ప్రత్యేకంగా గమనించాలని కోరుతున్నాను. రు. 1900 కోట్ల నుండి రు. 1400 కోట్లకు రెవెన్యూ డెఫిసిట్ తగ్గించిన కారణం బెటర్ ఫిస్కల్ మేనేజిమెంట్. ఎక్కడెక్కడయితే కాలువల ద్వారా, మురికి కాలువల ద్వారా కొట్టుకు పోతున్న ప్రభుత్వ ధనాన్ని ఆపివేశాము. మరింత మేలయిన విధంగా వ్యవహరించాము. ఒక్క రూపాయి కూడా అదనంగా పన్ను వెయ్యకుండానే, పన్నుల వసూలును స్ట్రీమ్‌లైన్ చేశాము. ఆ విధంగా ప్రయత్నం చేశాము కానీ మరొకటి కాదు. ఆ విధంగా ప్రయత్నం చేసినా, అది కూడా తప్పుగా కనిపిస్తోంది ప్రతిపక్షనాయకుడికి ఇవాళ. రెవెన్యూ డెఫిసిట్ గురించి మాట్లాడాల్సి వస్తే, గడచిన పది సంవత్సరాలలో మన రాష్ట్రం రు. 22 వేల కోట్ల డెఫిసిట్‌లో ఉందంటే, పోయిన సంవత్సరం వారు అధికారంలో ఉండగా – అంటే ఆఖరి సంవత్సరంలో రు. 43 వేల కోట్ల రెవెన్యూ డెఫిసిట్ ఉంది. మిగతా రాష్ట్రాలు ఇంకా గొప్పగా ఉన్నాయి. ఇంకా గొప్పగా ఉన్న రాష్ట్రాలు కొన్ని ఉన్నాయి. వెస్ట్

బెంగాల్‌లో రెవెన్యూ డెఫిసిట్ రు. 7300 కోట్లు, ఉత్తర ప్రదేశ్‌లో రెవెన్యూ డెఫిసిట్ రు. 5520 కోట్లు, మహారాష్ట్రలో రెవెన్యూ డెఫిసిట్ రు. 7747 కోట్లు, కేరళలో రెవెన్యూ డెఫిసిట్ రు. 4212 కోట్లు – ఈ విధంగా మనకంటే ఎక్కువగా ఉంది. వారికి కూడా రెవెన్యూ డెఫిసిట్ అంత ఉంటే అప్పులు పుట్టడం కష్టమవుతుంది. కనుక ఆ విధమైన పరిస్థితులకు పోకుండా, మేలయిన ఫిస్కల్ మేనేజిమెంట్‌తో, క్రమశిక్షణతో, చాలా పద్ధతిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము తప్ప మరొకటి కాదు. రాష్ట్రంలో చాలా రకాలయిన ఇబ్బందులున్నాయి. ఉదాహరణకు నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలో ఫ్లోరోసిస్ నిర్మూలనకు గాను వందల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఈ మధ్య కాలంలో 331 గ్రామాలకు అనుకుంటాను ఫ్లోరోసిస్ సమస్య తీర్చడానికి చాలా పెద్ద యెత్తున హడ్కో ద్వారా రు. 250 కోట్ల రుణం తెచ్చాము. మరింత రుణం తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము, ఆ కార్యక్రమం చేస్తున్నామంటే ఆ ప్రాంత ప్రజల కళ్లలో వెలుగు చూసి, చాలా సంతోషం అనిపిస్తోంది. గడచిన ఇన్ని సంవత్సరాలలో అధికారంలో ఉండి, మంచి నీరు లేకపోతే ఈ ప్రభుత్వం కృష్ణ నీరు తెచ్చే ఏర్పాటు చేస్తోందని వారి కళ్లలో వెలుగు చూస్తే జన్మ తరించిపోతుంది. మేము కమిట్ అయి ఉన్నాము. అవసరమయితే, ఇంకా అప్పు చేసయినా గ్రామాలలోని పేద ప్రజలకు మేలు చెయ్యాలి. బాగా ధనవంతులు హైదరాబాదులోనో, మరొక చోటో ఉంటారు. గ్రామాలలో మిగిలి ఉన్న వారు పేద ప్రజలే. అటువంటి బీద వారికి మేలు చెయ్యాలని ఉంది. గ్రామాలలో ఇప్పటికి కూడా భూసమస్యలు చాలా ఉన్నాయి. చాలా చోట్ల చాలా మంది చిన్న చిన్న వారు భూములను చేసుకుంటున్నారు. ఒకరికి రెండు ఎకరాలు ఉంటే ప్రక్కన గల ఎకరమో, అరెకరమో ఆక్రమించుకుంటున్నారు. సేద్యం చేస్తున్నా పట్టా ఇప్పించుకోలేక, ప్రభుత్వం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టాలు రాలేదు. ఇంకా ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో, సర్‌ప్లస్ భూములు ఉన్నాయో అవన్నీ కూడా ఐడింటిఫై చేసి , చాలా పెద్ద యెత్తున అవైలబుల్‌గా ఉన్న భూములు బీదలకు పంచాలి. పంచితే మహిళల పేరుతోనే ఇవ్వాలనేది ప్రత్యేకమైన కార్యక్రమం. రోజూ చెబుతూనే ఉంటాము, చేస్తూనే ఉంటామని అధికారులు అంటారు. కానీ ప్రత్యేకమైన డ్రైవ్ కావాలని జనవరి 26వ తేదీ గణతంత్ర దినం నాడు 1 లక్ష ఎకరాలు ఐడింటిఫై చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తే, మా రెవెన్యూ శాఖ మంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని ఒక లక్ష ఎకరాలు ఇస్తామని ముందుకు వచ్చారు. డిపార్ట్‌మెంట్ ముందుకు వచ్చింది. వారి కృషి ఫలితంగా ఒక లక్ష ఎకరాలకు బదులుగా 1,55,000 ఎకరాలు చెయ్యగలిగాము. 1,00,005 మందికి మహిళల పేరుతో ఇచ్చాము. వారికి ఒక సాధికారత. ఒక గౌరవము. " మేము కూడా భూస్వాములం అయ్యాము, మొన్నటి వరకూ వ్యవసాయ కూలీలుగా ఉన్నాము, ఈ రోజున భూస్వాములు అయ్యాము" అనేది ఒక గౌరవం, ఆత్మతృప్తి. కేవలం భూములు ఇచ్చి ఊరుకోలేదు. గడచిన 20, 30 సంవత్సరాలలో ఈ ప్రక్రియను ఇందిరాగాంధీగారు మొదలు పెట్టారు. భూసంస్కరణలు తెచ్చింది ఇందిరాగాంధీనే. కానీ చాలా చోట్ల ఇచ్చిన భూములు పైరుకు నోచుకోకపోతే, రాళ్లు రప్పలతో ఉంటే, అటువంటి భూములను అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశంతో రు. 500 కోట్లు నాబార్డ్ నుంచి ప్రత్యేకంగా రుణం తెచ్చాము. పేదల రైతులు 20, 30 సంవత్సరాల నుంచీ పట్టాలు పొందినా, వాటిలో ముళ్ల పొదలు, రాళ్లు ఉండి, ఎందుకూ పనికి రాకుండా, పట్టా కాగితం నాలుక గీసుకోడానికి కూడా పనికి రాకుండా ఉన్న పరిస్థితులలో రు. 500 కోట్లు అప్పు తెచ్చి, అభివృద్ధి చేసే కార్యక్రమం చేశాము. 10 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారే, ఎప్పుడయినా ఒక్కసారయినా పొరపాటున వారికి అటువంటి ఆలోచన వచ్చిందా? వారికి రాలేదు. వారి ఆలోచనలు ఎంత సేపూ హైటెక్ వైపు. నేల విడిచి సాము చెయ్యడమే. మేము సామాన్య ప్రజలతో ఉండి, వారి కష్ట సుఖాలను తెలిసిన వారం కనుక ఈ కార్యక్రమం చేశామని మనవి చేస్తున్నాను.

యువతకు ఉద్యోగావకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. స్వయం ఉపాధి కార్యక్రమాలకు ప్రత్యేకంగా కృషి చెయ్యాలి. వాటి కోసం అవసరమయిన మేరకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకు రావాలి. రుణం ఇప్పించాలంటే ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి. ఈ సంవత్సరం రు. 60 కోట్లు ప్రభుత్వం నుంచి సబ్సిడీ ఇప్పించాము. ట్రెయినింగ్ ప్రోగ్రామ్ ఇచ్చాము. బ్యాంకుల రుణాలు టైఅప్ చేశాము. మొత్తం మీద రు. 321 కోట్ల ప్రోగ్రామ్‌తో యువకులకు, ఉద్యోగావకాశాలు లేని వారికి ఒక లక్ష మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం ఉన్న కార్యక్రమం చేశాము. ఈ కార్యక్రమాన్ని మరింత పెద్దగా చేస్తున్నాము. రాజీవ్ యువశక్తి ద్వారా వచ్చే సంవత్సరం రు. 120 కోట్లు పెడుతున్నాము. ఈ సంవత్సరం రు. 321 కోట్లను బ్యాంకుల ద్వారా, బడ్జెట్ నుంచి వచ్చే దాని ద్వారా ఇప్పించి, వచ్చే సంవత్సరం రాజీవ్ యువశక్తి ద్వారా రెట్టింపు చేస్తాము. బడ్జెటులో కేటాయింపును రెట్టింపు చేశాము. దాని గురించి నిన్న ప్రతిపక్ష నాయకులు అంటారు. సి.ఎం.ఇ.వైని పేరు మార్చారని అంటారు.దానిని వారు గడచిన 1999 ఎన్నికల కంటే ముందు మొదలు పెట్టారు. 1, 2 సంవత్సరాలు డబ్బులు ఇచ్చారు. గడచిన 3, 4 సంవత్సరాలుగా ఇచ్చింది బండిసున్న. డబ్బులేమయినా ఇచ్చారా అసలు? కేవలం యువతను మోసం చెయ్యడానికి వాడుకున్నారు. ఎక్కడ ఇచ్చారు? అటువంటి డీఫంక్ట్ పథకానికి రాజీవ్ యువశక్తి అని పేరు పెడితే తప్పు వచ్చిందా?

డ్వాక్రా మహిళల గురించి చెప్పాలి. దురదృష్టం. ఈ రోజు ప్రతిపక్ష నాయకులు లేకపోయారు. ఆయన ఉంటే బాగుండేది. ఆయన అప్పుడప్పుడు కామెంట్స్ చేసేవారు. బహుశా వినడానికి ఇబ్బంది అవుతుందని వెళ్లిపోయినట్లున్నారు. డ్వాక్రా మహిళలకు కేవలం టోపీలు పెట్టి, మీటింగ్స్‌కు తెచ్చి, మహిళలు తమతో ఉన్నారని, వారికేదో చేస్తున్నామని ఆశ చూపి, మోసం చేశారు.

మ 12.20

వారు రూపాయి, రూపాయి కూడగట్టుకుంటే, వారు కూడగట్టుకున్న డబ్బుకు బ్యాంకులు కేవలం 25 పైసలు వడ్డీ ఇస్తున్నది. వారు బ్యాంకుల దగ్గర నుంచి అప్పు తీసుకుంటే రుపాయి పావలా వడ్డీ. మమ్ములను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు అని డ్వాక్రా మహిళలు అంటే మేము పాద యాత్రల ద్వారా మహిళల దగ్గరకు చాలా సార్లు పోయినప్పుడు ప్రధానంగా వారు చెప్పింది చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకోవాలంటే రెండు వేల రూపాయలు అప్పు కావాలంటే బ్యాంకులు సక్రమంగా ఇవ్వవు. బ్యాంకులు కాకుండా బయట ఎక్కడో అప్పులు తీసుకుంటే గిర గిర వడ్డీ అని చెప్పి 5 శాతం, 6 శాతం వడ్డీ వ్యాపారస్థులు వడ్డీలు వసూలు చేస్తున్నారు, మాకు తక్కువ వడ్డీ రేటుకు వచ్చే ఏర్పాటు చేయించండి అన్నారు. కొంత డబ్బు వెయ్యో, రెండు వేలో బ్యాంకులలో పెట్టుకుంటే డ్వాక్రా గ్రూపుకు మొత్తం ఇచ్చేది 25 పైసలు వడ్డీ. బ్యాంకుల దగ్గరకు డబ్బు ఇవ్వమని ఒకవేళ అడిగితే వారు ఇచ్చేది వడ్డీ రూపాయి ఇరవై అయిదు పైసలు. అందుచేత చాలా గట్టిగా ఆలోచన చేశాము. బ్యాంకర్స్‌ను పిలిపించి ఒక మంచి డిసిప్లిన్ కావాలని ఆలోచన చేశాము. ఎప్పుడైనా, ఎవరైనా బ్యాంకర్స్ బాగా ముందుకు ఎప్పుడు వస్తారంటే తీసుకున్న డబ్బు ఏ ఒక్కటైనా లక్ష్మణ్ లాంటి వారు ఎవరైనా తీసుకున్న డబ్బు వెనుకకు పోకుండా చెల్లిస్తున్నారు అంటే, బాగా మంచి పరపతి కలవాడు అనుకుంటే బాగా ఎక్కువ డబ్బు ఇస్తారు. ఆ విధంగా డ్వాక్రా మహిళలు కూడా బాగా ఎక్కువ డబ్బు ఇవ్వాలని, వారు తీసుకున్న డబ్బు సక్రమంగా వెను వెంటనే నిర్ణీత కాల పరిమితిలో చెల్లిస్తున్నారు అనే కార్యక్రమం జరుగుతుంటే ఎంత డబ్బు ఇవ్వడానికైనా మేము సిద్ధం అన్నారు. ఇంతకు ముందు రు.20 లక్షలు, రు.30

లక్షలు ఒక్క మండలంలో కూడా ఇవ్వకపోతే ఇవ్వాళ కోటి, కోటిన్నర రూపాయలు కూడా ఇప్పించే కార్యక్రమం చేస్తున్నాము. దీనికి కారణం ఫైనాన్షియల్ డిసిప్లిన్ తెచ్చాము కాబట్టి ఆ ఆలోచనా విధానాన్ని పెంపొందింప చేశాము. మహిళలు పోయిన సంవత్సరం జులై 1 వ తేదీ నుంచీ తీసుకున్నా బ్యాంకుల నుంచీ వడ్డీకి తీసుకున్నప్పుడు, బ్యాంకులు ఏ మేరకు ఛార్జీలు చేసినా ఫర్వాలేదు, మీరు బ్యాంకులకు నిర్ణీత కాలంలో కట్టవలసిన రోజున 25 పైసలు వడ్డీ కట్టారంటే మిగిలిన డబ్బు మేము కడతాము అని చెప్పి మహిళలకు చెప్పాము. బ్యాంకులకు చెప్పాము. ఆ విధంగా చెప్పాము కాబట్టి మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు. ప్రతి మహిళ ఏదో ఒక విధంగా గేదెను కానీ, బర్రెను కానీ ఒక చిన్న వ్యాపారం కానీ, కుట్టుమిషన్ కానీ ఏర్పాటు చే సుకోగలుగుతుంది. ఆ విధంగా చేస్తున్నాము కాబట్టి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఎప్పుడైనా కరవు వచ్చినా కూడా ఆ కరవును తట్టుకునే విధంగా పంటలు పండకపోయినా బర్రెల, గొర్రెల ద్వారా వచ్చే ఆదాయంతో బ్రతకడానికి అవకాశం ఉండేట్లు మేము ప్రత్యేకమైన కార్యక్రమం చేస్తున్నాము.

హౌసింగ్ కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున తీసుకుంటామని ఎన్నికలలో వాగ్దానం చేశాము. ఆ వాగ్ధానాన్ని నిలబెట్టుకుంటున్నాము. మొత్తం 5 సంవత్సరాలకు 40 లక్షల ఇళ్లు నిర్మిస్తాము అన్నాము. సంవత్సరానికి సగటున 8 లక్షల ఇళ్లు అన్నాము. మొదటి సంవత్సరం 6 లక్షలు అన్నాము. రెండు, మూడు, నాలుగు, అయిదు సంవత్సరానికి పెంచుకుంటూ పోయి మొత్తం 5 సంవత్సరాలలో 40 లక్షల ఇళ్లు పేద వారికి నిర్మిస్తామని చెప్పాము. ఆ కార్యక్రమం తప్పక చేస్తున్నాము అని మనవి చేస్తున్నాను. నిన్న ఆయన గారు మాట్లాడుతూ ఎకనమిక్ సర్వే కోట్ చేస్తూ – ఆ ఎకనమిక్ సర్వే వచ్చేది 31 డిసెంబరు. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన వాడికి ఎకనమిక్ సర్వే ఎప్పుడు వస్తుందో కూడా తెలియకపోతే బాధగా ఉంది. మేము అప్పుడు ఎప్పుడో మొదలు పెట్టిన ఇళ్లు మీరు పూర్తి చేశారు తప్ప మీరు కొత్తగా ఎన్ని ఇళ్లు ఇచ్చారు అన్నారు. మీరు ఎన్నికలలో ముగ్గు వేశారు. మనుషులను మోసం చేయడానికి ఎప్పుడో ఒక చోట ముగ్గు వేసి వోట్లు దండుకోవడానికి ప్రయత్నం చేశారు. అయినా అటువంటివి కూడా ఎక్కడెక్కడ మొదలు కాబడ్డాయో ఎక్కడెక్కడైతే కనీసం పునాదులు పైకి వచ్చాయో అవన్నీ కూడా కంటిన్యూ చేశాము. రెండు లక్షల పైచిలుక కంటిన్యూ చేశాము. కట్టించింది మేము కానీ మీరు కాదు. రెండు లక్షలు కాకుండా వచ్చే నెల మార్చి చివరకు మేము అనుకున్న 6 లక్షల టార్గెట్ తప్పనిసరిగా పూర్తి చేసే ప్రయత్నం చేస్తాము. ఒకవేళ అంతో ఇంతో 20, 40 వేలు తగ్గినా మరి కొన్ని రోజులలో ఆ ఇళ్లు పూర్తి అవుతాయి అనే నమ్మకం, విశ్వాసం నాకు ఉంది. ముందైతే ప్రత్యేకమైన కాలనీలు చేద్దాము అనుకున్నాము. కాలనీలు చేయడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కాలనీలుగా చేయకపోతే జరిగిన దుర్వినియోగం ఇంతకు ముందు తెలుసు కాబట్టి వీలైన చోట కాలనీలుగా గృహ నిర్మాణం కట్టే ఏర్పాటు చేయమని కాలనీలు ఐడెంటిఫికేషన్‌లో ల్యాండ్ అక్విజిషన్, మరో చోట ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి కాబట్టి కొంత రూల్స్ రిలాక్సేషన్ ఇచ్చి చేయడంలో కార్యక్రమం కొంత ఆలస్యంగా మొదలు అయింది కాబట్టి మార్చి ఆఖరు లోపల మొత్తం 6 లక్షలు కాకపోయినా మరి కొన్ని రోజుల లోపల ఆరు లక్షల ఇళ్ల కార్యక్రమం తప్పనిసరిగా పూర్తి చేస్తాము.

ఇది కాకుండా పట్టణాలలో రాజీవ్‌గృహకల్ప అనే కొత్త కార్యక్రమం పెట్టాము. హైదరాబాదు, రంగారెడ్డి ఈ రెండు జిల్లాల కు సంబంధించి హైదరాబాదు చుట్టూ ఉన్న మునిసిపాలిటీలలో కనీసం లక్ష ఇళ్లు ప్రత్యేకంగా రాజీవ్ గృహకల్ప క్రింద కట్టించే ఏర్పాటు చేద్దాము అనుకున్నాము. ఒక్కోటి లక్ష రూపాయలు. ప్రభుత్వానికి సంబంధించి రు.30 వేలు ఉచితంగా ఇస్తాము. ఇది భూమికి ఆ ప్రాంతానికి సంబంధించిన రోడ్లకు, మంచినీళ్లకు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. మిగిలిన రు.70 వేలల్లో 10 శాతం లబ్ధిదారులు

కంట్రిబ్యూట్ చేయాలి. మిగిలిన 90 శాతం బ్యాంకుల ద్వారా రుణం తీసుకుంటారు. ఆ విధంగా లక్ష ఇళ్లు కట్టించే ఏర్పాటు చేస్తున్నాము. కేవలం నెలకు రు.400 లు కిరాయి మాదిరి కడితే 15, 20 సంవత్సరాలలో ఆ ఇంటికి స్వంతదారులు అవుతారు. పట్టణాలలో చాలామంది ఉన్నారు. చిన్న చిన్న వారు ప్రతి నెలా 400 లు, 500 లు, 600 రూపాయలు కిరాయి కట్టుకుంటూ వారి జీవితాలు వెళ్లబుచ్చుతున్నారు. మా జీవితం ఇంతేనా, ఇల్లు కానీ, తలమీద గూడు కానీ ఉండడానికి అవకాశం లేదా అనుకుంటున్న వారికి ఇది ఒక వినూత్నమైన కార్యక్రమం. ఇంతవరకు భారతదేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఇటువంటి కార్యక్రమం చేయలేదు. ఇటువంటి కార్యక్రమం మొదలు పెట్టిన ఘనకీర్తి మా రాష్ట్ర ప్రభుత్వానిదే అని చెప్పడానికి గర్విస్తున్నాను. This is our initiative. మేము ఆ విధమైన కార్యక్రమం చేస్తుంటే పేదవారికి ఇళ్లు కట్టలేని ముఖ్యమంత్రి రు.10 కోట్లు పెట్టి ఇల్లు కట్టుకుంటున్నారు అంటున్నారు. ఆయన గారు ముఖ్యమంత్రిగా ఉండగా అంతకు ముందు ఉన్న ముఖ్యమంత్రి నివాసం పడగొట్టారు. ఆ నివాసం ఉంటే ముఖ్యమంత్రిగా ఈ రోజు దానిలోనే ఉండేవాడిని. ఆరోజు బ్రహ్మానంద రెడ్డి గారు కట్టించిన C.M"s residence. దానిని పడగొట్టిన ఘనత ఆయనది అయితే ఇవ్వాళ మళ్లీ ముఖ్యమంత్రి కో రెసిడెన్స్ కడుతుంటే దానిని అభినందించకుండా విమర్శిస్తుంటే ఏమిటి? ప్రతి దానికీ విమర్శ కోసం విమర్శ చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. ఒక భవంతిలా కడుతున్నారు అంటున్నారు. రు. 10 కోట్లు అంటున్నారు. ఇంకా ఒక మాట అన్నది పేపర్లో చూశాను కానీ, సరిగా ఫాలో అయ్యానో, లేదో I am subject for correction నాకు రెండు ఇళ్లు ఉంటే ఈ 9 మాసాలలో రెండు కోట్లు ఖర్చు పెట్టుకున్నాను అని అన్నాడని ఇవ్వాళ పేపర్లలో ఎక్కడో చూసిన గుర్తు. నేను ఒక్క ఎర్ర ఏగానీ ఆ ఇళ్ల పైన ఖర్చు పెట్టుకోలేదు. సి ఎమ్ రెసిడెన్స్ ఉండాలని చెప్పి ఒక ఆలోచన ప్రభుత్వం చేసిన మాట మాత్రం వాస్తవం. ఆ ఇల్లుకు సంబంధించి క్యాంప్ ఆఫీస్‌కు రు.1.20 కోట్లు, సి.ఎమ్. రెసిడెన్స్‌కు రు.1.80 కోట్లు అవుతుంది. ఆ రెండిటికీ కలిపి రు.4.00 కోట్లు అయితే సెక్యూరిటీ అరేంజ్‌మెంట్స్ మిగిలిన లేఅవుట్ ప్లాన్స్ ఇవన్ని చేయడానికి మరొక రు. 2.00 కోట్లు అవుతుంది. మొత్తం రు.6 కోట్లు అవుతుంది అన్న విషయం ఆయనకు తెలిసి కూడా దానిని రు.10 కోట్లు అవుతుంది, రు.2.00 కోట్లు అవుతుంది, రెండు కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి స్వంత ఇళ్ల మీద ఖర్చు పెడుతున్నాడు అని ఈ హౌస్‌ను వాడుకుని మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాడు అంటే ఆయన ఏదో ఒక విధంగా మా మీద బురద చల్లే కార్యక్రమం తప్ప మరొకటి ఉందా అని అడుగుతున్నాను.

అధ్యక్షా, 12 సంవత్సరాల లోపు వయసు ఉన్న గుండె జబ్బు ఉన్న పిల్లలకు గవర్నమెంటు పూర్తిగా ఖర్చు భరించి ఆపరేషన్స్ చేయించే కార్యక్రమం మొదలు పెట్టింది. ఈ విషయం మా దృష్టికి వస్తూనే దారిద్ర్య రేఖకు దిగువన ఎంతమంది పిల్లలు ఉన్నా 12 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ కూడా ప్రభుత్వ ఖర్చుతో ఈ కార్యక్రమం చేస్తాము. అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేసే కార్యక్రమం చేశాము. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఈ కార్యక్రమం కొంచెం తక్కువ రేటుతో చేయడానికి ఒప్పించి ఆపరేషన్స్ చేయడానికి ఏర్పాటు చేశాము.

మ.12.30

అవసరమైన మేరకు రు. 20 కోట్లు బడ్జెట్ కావాలంటే యిచ్చే ఏర్పాటు చేశాము. ఇటువంటి వ్యాధిగ్రస్తులు ఎంతమంది వుంటారంటే సుమారు 20 వేలమంది వుంటారని అధికారులు అన్నారు. తీరా ప్రతి జిల్లాలోను క్యాంప్ పెడితే, 12 సంవత్సరాల లోపు చిన్నపిల్లలను క్యాంపుకు రమ్మంటే 5550 మంది – సబ్జెక్ట్ టు కరెక్షన్ – వస్తే, వారిలో 900 మందికి పోయిన నెల వరకు ఆపరేషన్స్ చేయించాము. మిగిలిన వారికి ఈ సంవత్సరం ఆపరేషన్స్ పూర్తి చేయించే ఏర్పాటు చేస్తూవుంటే విమర్శించడం సరికాదు. ఆయన

ముఖ్యమంత్రిగా వుండగా , 10, 12 సంవత్సరాల లోపు వయసుగల హృద్రోగ బాధితుల తల్లిదండ్రులు వారికి ఆపరేషన్స్ చేయించలేక, తమ కళ్లముందు పిల్లలు చనిపోతూ వుంటే, కేవలం డబ్బు లేక చనిపోతూ వుంటే , ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితిలో వుంటే, వారెవరూ ఆయనకు కనబడలేదా? ఈ విషయం మా దృష్టికి వచ్చి పెద్ద కార్యక్రమం చేస్తూ వుంటే మమ్మల్ని అభినందించాలా, లేదా? దీన్ని కూడా విమర్శించే కార్యక్రమం చేయాలా? ఇదెక్కడి న్యాయం అధ్యక్షా . మేము ప్రతిపక్షంలో వుండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం పొందడం కోసం ఏ ఒక్కరైనా ప్రతిపక్షానికి సంబంధించిన శాసనసభ్యుడు ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి సియం రిలీఫ్ ఫండ్ ద్వారా యిచ్చే 25 శాతమో, 33 శాతమో రిలీఫ్ ఫండ్‌ను పేద వారికి హార్ట్ ఆపరేషన్స్ కోసమో, మరో యిబ్బంది కోసమో హాస్పిటల్ ఛార్జెస్ కొరకు కావాలని అడిగితే, వారు కాంగ్రెస్ పార్టీనా, కమ్యూనిస్టు పార్టీనా లేక తెలుగుదేశం పార్టీనా అనేది చూసి కేవలం తన పార్టీకి చెందిన వారికి మాత్రమే యిచ్చి, మిగిలిన పార్టీల వారికి యివ్వని ఘనకీర్తి ఆయనదే కదా.

( అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు )

తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక్క శాసనసభ్యుడినైనా చెప్పమనండి నా దగ్గరకు వచ్చిన ఏ పార్టీ వారినైనా రిఫ్యూజ్ చేశానేమో. కిషన్‌రెడ్డిగారు కూడా నాతో ఏకీభవిస్తారనుకుంటా.

హాస్పిటల్స్‌లో యూజర్ ఛార్జెస్ రద్దు చేస్తామని ఎన్నికల వాగ్దానంలో చెప్పిన విధంగానే రద్దు చేశాము. రద్దు చేసిన మేరకు ఈ సంవత్సరం దాదాపు రు. 5 కోట్లు యిచ్చాము. అంటే యూజర్ ఛార్జెస్ ద్వారా పోయిన సంవత్సరం ఏమేరకు డబ్బు వసూలు చేశారో ఆ డబ్బును, ప్రభుత్వం భరిస్తుందని చెప్పిన మేరకు చేశాము అధ్యక్షా. ఇందులో ఏమాత్రం తేడా లేదు.

సునామీ లాంటి యిబ్బందులు వచ్చాయి. పోయిన డిసెంబర్ 26 తేదీన నేచురల్ కెలామిటీ –సునామీ – వచ్చింది. వచ్చిన వెనువెంటనే మా ప్రభుత్వం ఎంతో గొప్పగా రెస్పాండ్ అయిన విషయం మనవిచేస్తున్నాను. ఉదయం 9, 10 గంటలకు విషయం తెలుస్తే మా ప్రభుత్వ యంత్రాంగం వెంటనే రెస్పాండ్ అయింది. జిల్లా కలెక్టర్స్, రెవిన్యూసిబ్బంది, మిగిలిన యంత్రాంగం వెనువెంటనే ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించడం జరిగింది. ఆ విధంగా తరలించడమే కాకుండా మధ్యాహ్నం రెండున్నర గంటలకల్లా , క్యాంప్స్‌లోని వారికి భోజనాలు తయారుచేసి పెట్టడం జరిగింది. నేను ఒంగోలు క్యాంప్‌లో భోజనం టేస్ట్ కూడా చేశాను వంటలు ఏవిధంగా వున్నాయనే విషయంలో. మా ప్రభుత్వ స్పందన ప్రతి విషయంలోను ఆవిధంగా వుంది. అదృష్ట వశాత్తు పక్క రాష్ట్రాలకు జరిగినంత అపకారం, అన్యాయం, యిబ్బంది సునామీ వల్ల మనకు జరగలేదు. 125 మంది చనిపోయారనే బాధ చాలా ఎక్కువగా వుంది. చనిపోయిన వారి ప్రాణాలను తిరిగి తీసుకురాలేము. వారికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం రు. 1 లక్షచొప్పున ఎక్స్‌గ్రేషియా యిచ్చింది. , బాధితులకు, నష్టపోయిన వారికి నెట్స్, బోట్స్ యిప్పించే ఏర్పాటు యుద్ధప్రాతిపదిక మీద జరుగుతోంది. వారి నుండి ఒక్క రూపాయి కూడా ఆశించకుండా రెండు, మూడు మాసాల్లో కేంద్రం నుండి వచ్చిన డబ్బు, సియం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన డబ్బు, మరొక 25 శాతం బ్యాంకుల నుండి రుణం తీసుకొని వారు కోల్పోయిన నెట్స్, బోట్స్ యిప్పించే ఏర్పాటు చేస్తున్నాము. ఇదే సందర్భంగా 40 వేల ఇళ్లు కట్టించే ఏర్పాటు చేస్తున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఒక్కొక్క ఇల్లు రు. 40 వేలతో 40 వేల ఇళ్లు కట్టించే ఏర్పాటు చేస్తున్నాము. ఇంతకుముందు ఎప్పుడైనా ఇటువంటి కార్యక్రమాలను గురించి ఆలోచన చేశారా? ఇంత పెద్ద ఎత్తున ఇళ్లు కట్టించే కార్యక్రమం ఎప్పుడైనా చేశారా?

అధ్యక్షా, ఇరిగేషన్ పొటెన్షియల్ గురించి ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రతి సంవత్సరం 2 లక్షల 50 వేల ఎకరాల భూమికి యిరిగేషన్ పొటెన్షియల్ క్రియేట్ చేస్తామని చెప్పినవిషయం వాస్తవం . కేవలం 2 లక్షల 50 వేల ఎకరాల కోసమే మేము కార్యక్రమం రూపొందించలేదు. సంవత్సరానికి 2 లక్షల 50 వేల ఎకరాల చొప్పున ఐదు సంవత్సరాలకు 12 లక్షల 50 వేల ఎకరాలు అవుతుంది. కానీ మేము అంతటితో తృప్తిపడలేదు. నేరుగా యిబ్బందులు చూసిన వారం కాబట్టి ఈ ఐదేళ్లలో 62 లక్షల ఎకరాలకు నీరు యిప్పించే ఏర్పాటు చేస్తున్నాము అధ్యక్షా. ఈ సంవత్సరం 2 లక్షల 30 వేల ఎకరాలకు నీరు యిప్పించాము. వచ్చే సంవత్సరం దీన్ని 5 లక్షల ఎకరాలు చేస్తాము. ఐదు సంవత్సరాల కాలంలో చెప్పినమేరకు 62 లక్షల ఎకరాల భూమికి తప్పనిసరిగా, నూటికి నూరు పాళ్లు కాకపోయినా 80 నుండి 90 శాతం వరకు తప్పకుండా చేస్తాము. మాకు కమిట్‌మెంట్ వుంది. మేము తప్పకుండా చేసితీరతాము.

( అధికారపార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

చేసే కార్యక్రమానికి సంబంధించి రాష్ట్రంలో కొన్ని సమస్యలు వున్నాయి. రీజినల్ యింబ్యాలెన్సెస్ వున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మరీ ఎక్కువగా వెనుకబాటుతనం వుంది. తెలంగాణాలో వెనుకబడిన తనం తీవ్రంగా వుంది. రాయలసీమలోని వెనుకబడినతనాన్ని తప్పకుండా గమనించవలసిన అవసరం వుంది. ఉత్తర కోస్తా ఆంధ్రలో బాగా ఎక్కువగా వుంది. గోదావరి, ప్రకాశం లాంటి అడ్వాన్స్డ్ డిస్ట్రిక్ట్స్‌లో కూడా మెట్ట ప్రాంతాలు ఎక్కువగా వున్నాయి. అక్కడ కార్యక్రమాలు చేయకపోతే ప్రజలు తమకాళ్ల మీద తాము నిలబడలేని పరిస్థితి వుంది. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అవసరాలను గుర్తు పెట్టుకొని , నీటి రంగానికి బాగా ఎక్కువ కేటాయింపులు చేసి , వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో రు. 6374 కోట్లు ప్లాన్‌లో పెడితే , అందులో తెలంగాణా లోని ప్రాజెక్టులకు 45 శాతం యిస్తున్న ఘనకీర్తి ఈ రాష్ట్ర ప్రభుత్వానిదేనని మనవిచేస్తున్నాను.

( అధికారపార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టులకొరకు రు. 5 వేలకోట్లకు పైగా టెండర్లు పిలిచి పనులు మొదలుపెట్టించే ఏర్పాటు చేస్తున్నాము. ఎప్పుడైనా ఏఒక్కరైనా కానీయండి అధికారంలో వుండగా కలకన్నారా అని అడుగుతున్నాను. అధ్యక్షా, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మేము సేద్యపు నీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత యిచ్చాము. గోదావరి నుండి ప్రతి సంవత్సరం 3 వేల టియంసిల నీరు వృధాగా సముద్రంలోకి పోతోంది. కొన్ని చోట్ల అవసరాలు భయంకరంగా వున్నాయి. సింగూరు నది నుండి వచ్చే నీరు మెదక్ జిల్లాకు న్యాయంగా యివ్వాలి. అక్కడి ప్రజలు కరువుతో తీవ్రంగా నకనకలాడిపోతూ వుంటే ఆనీరు హైదరాంబాదుకు తీసుకుపోతూ వుంటే చూస్తూ యిబ్బందులు పడుతున్నారు మెదక్ జిల్లా వాసులు .

మ.12.40

నర్మెట్ట వద్ద మిడ్ మానేరు డామ్ సమీపంలో ఒక చోట డామ్ అయితే కట్టారు. అది దాదాపు 15,20 సంవత్సరాల కింద కట్టిన డామ్. గడిచిన ఆరు సంవత్సరాలుగా ఒక్క బొట్టు నీరు రాలేదు అందులోకి. అవసరమైన మేరకు, గోదావరి నదీ జలాలను పూర్తి స్థాయిలో వాడుకోగల్గితే తప్ప, ఈ రాష్ట్రం యొక్క

సర్వతోముఖాభివృద్ధి జరగదు అని నిర్ద్వంద్వంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం గమనించింది కాబట్టే ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్ని తీసుకున్నాము అధ్యక్షా.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం మెట్ట పైరులకు కనీసం ఒక్కసారైనా నీరు ఇచ్చేందుకు ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు అయినా కట్టించకపోతే, బాగుపడటానికి ఏ మాత్రం అవకాశం లేదు గ్రామీణ వ్యవస్థలో అనే ఉద్దేశ్యంతో ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడితే, ప్రతి రోజూ ఏదో ఒక విధంగా బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. అధ్యక్షా, ఆ బురద చల్లే కార్యక్రమాన్ని ఎంత పెద్ద ఎత్తున తీసుకునిపోయారంటే, ఎక్కడ పడితే అక్కడ ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు తప్ప మరొకటి కనపడటం లేదు. అటువంటి ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు కల్గించినా మేము వాటన్నింటిని అధిగమిస్తామనే విశ్వాసం, నమ్మకం మాకు ఉంది. ఈ విధంగా ప్రతి రోజు పత్రికల్లో వ్రాయించడమో, వ్రాయడమో చేస్తున్నారు. నవగ్రహాలు దోపిడి చేస్తున్నాయని, రాత్రికి రాత్రి టెండర్లు రేట్లు పెరిగిపోయాయని, దోపిడి అని , మరొకటి మరొకటి, ఇంకొకటి వ్రాయించడం చేస్తున్నారు. నేను ఒక్కటే మనవి చేస్తున్నాను. మొత్తం మీద గడిచిన నాలుగు మాసాలుగా డోలేంద్ర ప్రసాద్ చేసిన వ్యవహారం కోర్టు వరకు వెళ్లి ఏమయిందో చెపుతాను. I congratulate him. I should thank him personally. మేము ఏమైనా తప్పు చేస్తే చంద్రబాబునాయుడికి అవకాశం ఉంది, లేకపోతే తనకు కావలసిన డోలేంద్రప్రసాద్‌తోనో, నామా నాగేశ్వరరావుతోనే కోర్టులో కేసులు వేయించమనండి. ఏ మాత్రము అభ్యంతరం లేదు. ఆ కోర్టులు చెప్పిన మేరకు మేము ఏదైనా తప్పుచేస్తే, ఎంత చిన్న తప్పు అయినా, పలానా చోట తప్పు జరిగింది అని అంటే ఆ తప్పును సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేస్తాము. కాని అధ్యక్షా, అదే పనిగా, పని కట్టుకుని మేము ప్రాజెక్టులు కట్టకూడదని ఒక ప్రధాన ప్రతిపక్షం అదే పనిగా పనులు చేస్తుంటే, ప్రతి రోజూ ప్రెస్ కాన్ఫరెన్సులు పెట్టి, గగ్గోలు పెట్టడం ఎంత వరకు న్యాయమని అడుగుతున్నాను. మేమైతే, వారు చెప్పే విషయాలను గాను, లేదా పత్రికలు తమంతట తామే వ్రాసే విషయాలను కాని గమనిస్తూ, ఎక్కడైనా పొరపాటు జరిగినా, లేదా మాకు తెలియకుండా లోయర్ లెవల్‌లో తప్పు జరిగినా, తప్పునిసరిగా రెక్టిఫై చేసే కార్యక్రమాన్ని చేస్తామని, ఇంకా వారికి ఏమైనా ఇబ్బంది ఉంటే, you are always welcome. డోలేంద్ర ప్రసాద్‌లాంటి సామాజిక ఆలోచన చేయగల్గిన, సామాజిక స్పృహ ఉన్న వాళ్లను, I welcome them. I invite them to go with Public Interest Litigations. రెండు వారాలకో, ఆరు వారాలకో ఆ పి.ఎల్.ఐ. ల మీద కోర్టులు చెప్పుతాయి. ఏదైనా తప్పు చేస్తే కరెక్టు చేసుకోవడానికి మాకేమి అభ్యంతరం లేదు. కోర్టులంటే మాకు అత్యంత విశ్వాసం, నమ్మకం ఉన్నాయి. జర్నలిస్టులంటే మాకు అత్యంత విశ్వాసం ఉంది, నమ్మకం ఉంది. ఏ కోర్టు అయినా పలానా చోట తప్పు జరిగింది అంటే చూడటానికి మాకేలాంటి అభ్యంతరం లేదు. కాని విమర్శ కోసం విమర్శ చేస్తూ, మేము ప్రాజెక్టులను ఆపుతాము అంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ, వాటిని కూడా మమ్మల్ని చూడమని చెప్పడం భావ్యం కాదు. వారు మాట్లాడితే, మేము పనిచేయకూడదంటారు. వారు చేయలా. కాబట్టి మేము చేయకూడదంటారు. వారి మాదిరిగా మేము కూడా చరిత్రహీనులు కావాలనే ఆలోచన చేస్తున్నారు. ఆ విధంగా కావడానికి మేము సిద్ధంగా లేమనే విషయాన్ని మనవి చేస్తున్నాను...

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలను చరిచారు )

శ్రీ జి. కిషన్ రెడ్డి : ఈ రోజు కూడా పేపర్లో వచ్చింది.

శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : కిషన్ చెపుతా ....నేను మాట్లాడిన తరువాత నీకు క్లారిఫికేషన్‌కు అవకాశం వస్తుంది, నీకు ఏది కావాలంటే దానికి తప్పకుండా ఐ విల్ రిప్లయ్.

అధ్యక్షా, ఇక కరవు. పోయిన సంవత్సరం ఖరీఫ్‌లో వర్షపాతం రెండు శాతం తక్కువ వస్తే, ఈ సంవత్సరం 23 శాతం వర్షపాతం తక్కువ వచ్చింది. అయినా బెటర్ ఫార్మ్ మేనేజ్‌మెంట్స్ వంటి అనేక రకాల మేము చర్యలు తీసుకున్నాము. వ్యవసాయరంగం విషయంలో చాలా రకాలైన చర్యలు తీసుకున్నాము కాబట్టే ప్రొడక్టివిటీ పెరిగింది. అధ్యక్షా, నిన్న చంద్రబాబునాయుడు మాట్లాడుతూ, అన్నాడు ---ఖరీఫ్‌లో టోటల్ ఏరియా తగ్గిపోయిందని. టోటల్ ఏరియా తగ్గలేదు ఖరీఫ్‌లో. కాని ఫుడ్‌గ్రేయిన్స్ ఏరియా మాత్రం 43 లక్షల హెక్టార్ల నుండి 39 లక్షల హెక్టార్లకు తగ్గింది. But in respect of oil seeds, there is an increase from 10.75 lakh hectares to 23.41 lakh hectares. There is an increase in the area sown for cotton from 8.37 lakh hectares to 11.42 lakh hectares. క్రాప్డ్ ఏరియా మొత్తం మీద పోయిన సంవత్సరం కంటే తక్కువ వర్షపాతం వచ్చినా, 74 లక్షల 99 వేల హెక్టార్లు అంతకు ముందు సంవత్సరపు క్రాప్డ్ ఏరియా అయితే, ఈ సంవత్సరం 78 లక్షల 29 వేల హెక్టార్లకు వచ్చింది. అధ్యక్షా, ఫుడ్‌గ్రేయిన్స్ ప్రొడక్షన్ విషయానికి వస్తే, సోయింగ్ ఏరియా పోయిన సంవత్సరం కంటే తొమ్మిది శాతం తక్కువ అయితే, production is only 2% less indicating increase in productivity. ఎక్కువ ప్రొడక్టివిటీ ఎట్లా వచ్చిందో కూడా చెపుతాను. అట్లాగే గ్రౌండ్ నట్‌లో ప్రొడక్టివిటీ పెరిగింది. 28 శాతం మాత్రమే సోన్ ఏరియా పెరిగితే, ప్రొడక్షన్‌లో 81 శాతం పెరిగింది. అట్లాగే కాటన్‌లో గౌరవ సభ్యులకు తెలుసు బాగా ప్రొడక్షన్ వచ్చింది. The increase in area sown is 36%. But production increase is 47%. Increase is from 18.9 lakh bales to 27.8 lakh bales. In respect of rabi, 41 శాతం రేయిన్‌ఫాల్ డెఫిసిట్ ఉన్నప్పటికీ. ఈ సంవత్సరం రబీలో భయంకరంగా రేయిన్‌ఫాల్ డెఫిసిట్ వచ్చింది. Cultivation has come down by 9%. పోయిన సంవత్సరం 34 లక్షల హెక్టార్లు కల్టివేట్ చేస్తే, ఈ సంవత్సరం 31 లక్షల 15 వేల హెక్టార్లో కల్టివేషన్ జరిగింది రబీలో. అధ్యక్షా, మరీ ఇంత అన్యాయంగా తక్కువ వర్షాలు కురిసినా, పోయిన సంవత్సరం కంటే వర్షపాతం చాలా తక్కువుగా వచ్చినా, మేము చేసిన ప్రయత్నాల వల్ల I should complement Raghuveera Reddy specially for this. వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రధాన అంశాల మీద మంత్రిగారు చాలా కష్టపడ్డారు. The Government has given permission to recruit 275 Agricultural Officers and 491 Agricultural Extension Officers for expanding the extension activity. పాపం చిన్నారెడ్డిగారూ గత నాలుగైదు సంవత్సరాలుగా ఎన్నోసార్లు చెప్పినా కంఠశోష గానే మిగిలిపోయింది తప్ప గత ప్రభుత్వం అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను కాని, అగ్రికల్చర్ ఆఫీసర్లను కాని రిక్రూట్ చేయాలనే ఆలోచనే చేయలేదు వారికి. Registration and Stamp duty has been exempted in respect of loans sanctioned upto an amount of Rs.1 lakh to small and marginal farmers. ఎక్కడా జరగని వ్యవహారము. జయతీ ఘోష్ ఈ ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందించారు ఈ విషయానికి.

అధ్యక్షా, moratorium for six months on agricultural loans from private money lenders. అంత కంటే ఎక్కువ పెట్టడానికి మేము సిద్ధంగానే ఉన్నాము. అయితే దాని వల్ల సమస్యలు వస్తాయి. ప్రధాన ప్రతిపక్షం చాలా గట్టిగా అపోజ్ చేస్తే, సరే అని ప్రస్తుతానికి ఆరు మాసాలు మాత్రమే విధించాము. సీడ్ విలేజ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశాము. 2003-04 సంవత్సరంలో ఒక లక్ష క్వింటాళ్ల సర్టిఫైడ్ సీడ్‌ను ఖరీఫ్‌లో ఇప్పించాము, రబీలో ఇప్పించాము. 4 కోట్ల రూ.ల రివాల్వింగ్ ఫండ్ ఇచ్చాము ఈ కార్యక్రమం కోసమై. వ్యవసాయంలో ఫెర్టిలైజర్స్ యొక్క కాస్ట్ తగ్గించి, బయో ఫర్టిలైజర్స్ యొక్క వాడకాన్ని పెంచే ప్రయత్నం చాలా గట్టిగా చేసున్నాము.

రైతుల క్రెడిట్‌కు సంబంధించి, పోయిన సంవత్సరం ఖరీఫ్‌లో 5105 కోట్ల రూ.లు అయితే, ఈ సంవత్సరం 7010 కోట్ల రూ.లకు పెంచాము. అంటే రెండు వేల కోట్ల రూ.లను ఒక్క ఖరీఫ్‌లోనే పెంచాము.
మ.12.50

రబీలో టార్గెట్ రూ.4,219 కోట్లు అయితే, this is on going. మొదటిసారిగా రైతు మిత్ర గ్రూపులకు రూ.13 కోట్లు డబ్బు ఇచ్చే ప్రయత్నం చేశాము. DNA Finger Print Research Lab is absolutely essential. బెటర్ సీడ్ కావాలి. బెటర్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ కావాలి. రీసెర్చిలు ఎంత ఎక్కువ చేయగలిగితే అంత ఎక్కువ ప్రొడక్టివిటీ వస్తుంది. ఒక్క విషయం. We should be ashamed. 'పపాయా' విత్తనం తైవాన్ నుంచి, కొరియా నుంచి ఇంపోర్ట్ చేసుకుంటున్నాం. పుచ్చకాయ విత్తనం ఇతర దేశాల నుంచో తైవాన్ నుంచో తెప్పించుకుంటున్నాం. చైనాలో అడిగితే హార్టీకల్చర్ ఎక్కడ నుంచి తెచ్చుకుంటున్నారంటే తైవాన్ పేరో, కొరియా పేరో మరో దేశం పేరో చెబుతారు గాని, భారతదేశం పేరు గాని, ఆంధ్ర ప్రదేశ్ పేరు గాని చెప్పరు. ఈ కార్యక్రమం చేయడం కోసం ప్రత్యేకమైన రీసెర్చి కార్యక్రమం చేస్తున్నాం.

Another plan of Rs.20 crore has been formulated for farm mechanization in the State with 50% subsidy. అధ్యక్షా, మెకనైజేషన్ గురించి. 4.85 lakhs quintals of groundnut seed, 53,000 quintals of Soya seed, 10,000 quintals of Maize seed was supplied during kharif, utilising an amount of Rs.50.40 crores towards subsidy. మళ్లీ ఆల్టర్నేట్ కాస్ట్ తీసుకోవలసి వస్తే మరొక్క రూ. 20.53 లక్షలు ఖర్చు చేసి 50 శాతం సబ్సిడీ ఇచ్చి, ఆల్టర్నేట్ సీడ్ సప్లయి చేసే ఏర్పాటు చేశాము. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుతో హార్టీకల్చర్ గ్రోత్‌కి రూ.100 కోట్ల ప్రత్యేక కార్యక్రమాన్ని తెప్పించి, ఆ కార్యక్రమం చేస్తున్నాం. We have entered an agreement with National Dairy Development Board. చిల్లీస్‌కి గుంటూరులో రూ.20 కోట్లతో ప్రత్యేక కార్యక్రమం మొబిలైజ్ చేయడానికి ఏర్పాటు చేస్తున్నాం to mobilize investment for providing better post-harvesting facilities. అట్లాగే అగ్రికల్చర్ మార్కెట్ కమిటీస్ సీడ్స్ పెస్టిసైడ్స్ ప్రొక్యూర్ చేసి లాభం లేకుండా రైతులకు ఇచ్చే విషయం ఇప్పటికే 200 అగ్రికల్చర్ కమిటీస్ ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాయి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం 5.3 లక్షల టన్నుల కాటన్ కొనింది. ఎక్కడైనా ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున జరగలేదు. క్రిందటి సంవత్సరం కేవలం ఒక లక్ష టన్నులు కొంటే ఈ సంవత్సరం 5.3 లక్షలు కొన్నాం.

అధ్యక్షా, intervention in the current year amounting to 35% of market share as against 9% in the previous year. చిల్లీస్‌లో పోయిన సంవత్సరం రూ.90 కోట్ల సరుకు కొన్నాం. ఆ సరుకుకు సరైన రేటు రాకపోతే ఇప్పటికీ రూ.75 కోట్లు అలాగే ఉంది. మళ్లీ మార్కెట్‌లోకి సరుకు వచ్చింది. పోయిన సంవత్సరం కొన్న దానిలో రూ.90 కోట్లు అలాగే ఉంటే, దానిలో రూ.40 కోట్లు నష్టం వస్తుందని తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ అడుగుతున్నాం. నేఫెడ్ ద్వారా రండి. కొంతైనా పాలు పంచుకోండి. మేము ఎక్కువ నష్టం పంచుకోడానికి సిద్ధంగా ఉన్నాం. Let us start another market intervention. ఫ్రీ ప్యాడీ వంటి విత్తనాలు రీసెర్చి చేసే కార్యక్రమాన్ని చాలా పెద్ద ఎత్తున చేస్తున్నాం. ఇంత పెద్ద ఎత్తున డ్రాట్ వచ్చినప్పటికీ, గ్రామాలలో గిట్టుబాటు ధర వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం. వీటిలో ఏ మాత్రం వెనుకాడే సమస్య లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం శ్రేయస్సు గురించి ఎన్ని రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ వెనుకాడం.

ఎన్నికల మ్యానిఫెస్టోలో మైనారిటీస్ గురించి, వారి యొక్క వెల్ఫేర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన విషయం వాస్తవం. మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్ సీట్సు ఉద్యోగాలలో ఇస్తామన్నది వాస్తవం. మేము అధికారంలోకి వచ్చేక ఆ కార్యక్రమాన్ని చేసిన విషయం వాస్తవం. అయితే కోర్టుల ద్వారా కొన్ని ఇబ్బందులు వచ్చాయి. ఆ ఇబ్బందులను అధిగమించడానికి బి.సి.వెల్ఫేర్ కమిషనును 3 మాసాలలో ఏర్పాటు చేయమని కోర్టు ఆదేశిస్తే మేము 2 మాసాలలోనే చేసేశాం. బి.సి.వెల్ఫేర్ కమిషన్ ఈ మైనారిటీస్‌కు రిజర్వేషను ఇచ్చే విషయంలో they are at it. They are seriously seized of the matter. I am sure that very soon they will be able to give a report in this respect. ఈసారి మళ్లీ అడ్మిషన్సు లోపలే మైనారిటీస్‌కు ఇవ్వవలసిన రిజర్వేషన్సు ఇచ్చే ఏర్పాటు తప్పనిసరిగా పూర్తి చేస్తామని నమ్మకం, విశ్వాసం నాకుంది. ఈ కార్యక్రమం చాలా తీవ్రంగా చేస్తున్నాం.

హేండ్లూమ్స్, వీవర్సు గురించి గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు ఎంతగానో మొత్తుకున్నాం. ఈ సంవత్సరం 90 శాతం బడ్జెట్ పెంచిన ఘన కీర్తి మాది. వీవర్సుకి, చేనేత కార్మికులకు సంబంధించి రైతాంగం తర్వాత వ్యవసాయం తర్వాత అత్యంత ప్రధానమైన వృత్తి చేనేత కార్మికులకు సంబంధించింది. ఈ వృత్తి వారికి వెనువెంటనే చేసిన మొట్టమొదటి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం వాళ్లు చిలప నూలు పైన వేస్తున్న 8.5 శాతం సుంకాన్ని తీసివేయించిన ఘన కీర్తి మహరాష్ట్ర ప్రభుత్వానిదైతే, తీసి వేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిది. ఈవేళ చేనేత కార్మికులకు రూ.25 వేలు క్రెడిట్ ఇచ్చే ఏర్పాటు ఉంది. ఇంతకు ముందు మాదిరి ఎవరి దగ్గరకో పోయి, ఊడిగం చేసే విధంగా కాకుండా నూలు కొని వ్యాపారం చేసుకునే లెవెల్‌కి తెస్తున్నాం. This is what we are trying to do. గ్రామాలలో ఎక్కడికి పోయినా నా సహచర శాసన సభ్యులకు కూడా ఇదే ఎక్స్‌పీరియెన్స్ ఉంటుంది. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మాకు పెన్షన్సు ఇవ్వడం లేదని అంటే, ఎక్కడైనా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్సు గురించి అడిగితే ఎమ్మార్వో గాని, ఎండివో గాని ఇచ్చే జవాబు ఎక్కడైనా ఈ పెన్షన్ తీసుకునే వారు చచ్చిపోతే ఆ వేకెన్సీలో ఇచ్చేవాళ్లమే తప్ప, కొత్తవి శాంక్షను చేసేవి లేవని చెబుతారు. ఇది దృష్టిలో ఉంచుకుని 50 వేల మంది చేనేత కార్మికులతో కలుపుకుని రెండున్నర లక్షల మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అనగా మొత్తం 3 లక్షల మందికి కొత్తగా పెన్షన్సు ఇప్పించే ఏర్పాటు చేస్తున్నాము. ఎన్నికలలో వాగ్దానం చేసిన విషయం వాస్తవం. రూ.75 ఇచ్చే పెన్షన్సును రూ.150 నుంచి వీలైతే రూ.225 చేస్తామని చెప్పాము. మ్యానిఫెస్టోలో రూ.150 అని చెప్పినట్లు గుర్తు. ఆ కార్యక్రమం మొదలు పెట్టామని మనవి చేస్తున్నాను. కొంతమంది సభ్యులు అడగవచ్చు, రూ.150 చేస్తామని అన్నారు, రూ.75 నుంచి రూ.100 మాత్రమే చేశారేం అని. అధ్యక్షా, మనవి చేస్తున్నాను. We are here in Government for the next five years. మాకు ప్రజలు ఇచ్చిన అధికారం 5 సంవత్సరాల కోసం. బడ్జెట్ చేసుకుని, ఒకవైపు నెంబరు పెంచుకుంటూ, మరో వైపు ఎమౌంటు పెంచుకుంటూ తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఏమైనా అడుగుతూ చేస్తాము. ప్రధానంగా మేము ఓట్లు వేయించుకుని మరిచిపోయే వాళ్లం కాదు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి నెంబరు పెంచండి, సహాయం పెంచండి అని అడుగుతున్నాం. మేము మా తరపున ఊరుకోకుండా దీనికి సంబంధించిన నెంబరు, సహాయం పెంచుతున్నాం. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుందని ఆశిస్తున్నాం. అడుగుతున్నాం. వారి నుంచి వచ్చినా రాకపోయినా మళ్లీ వచ్చే సంవత్సరం మళ్లీ మళ్లీ ప్రవేశ పెడతాము. ఇంతకంటే ఎక్కువ మేళ్లు ఉంటాయని మనవి చేస్తున్నాను. It is the concern that we have. It is the signal that we are trying to give. ఈ విషయంలో ఏ మాత్రం తేడా లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, వెనుకబడిన కులాలకు సంబంధించిన బాలికల రెసిడెన్షియల్ స్కూల్సు 100 కొత్తగా తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాం in one go. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, రాష్ట్రానికి సంబంధించిన డబ్బు ఏర్పాటు చేస్తామని చెప్పాము. ఆ కార్యక్రమాన్ని చేస్తూ స్కాలర్‌షిప్పుల విషయంలో దళితులకు, బలహీన వర్గాలకు సంబంధించిన స్కాలర్‌షిప్పులను పెంచాము. దళితులకు, గిరిజనులకు సంబంధించిన వెల్ఫేర్ యాక్టివిటీస్‌లో వాటి ఏర్పాటు బాగా పెంచాము. ఎక్కడ తక్కువ చేశాం? మేము ఇన్ని రకాలుగా ప్రతి విషయంలోనూ ఏదో ఒక మేలు చేయాలనే ఆలోచనతో, ఒక తపనతో, యావతో ప్రయత్నం చేస్తూ వుంటే మేమేదైనా మంచి కార్యక్రమం చేస్తే, ఆ కార్యక్రమం యొక్క స్ఫూర్తి ఉండాలి.

మ . 1 .00

ఈ కార్యక్రమం మరింత బాగా చేయాలని మా అంత మేము గట్టిగా అనుకోవాలని దేశానికి సంబంధించిన, దేశంలో త్యాగధనులైన గొప్ప నాయకుల పేర్లు ఇటువంటి కార్యక్రమాలకు పెట్టుకుంటే దానిని కూడా విమర్శిస్తారా అధ్యక్షా ? ఈ రోజు ఇందిరా క్రాంతి అని పేరు పెట్టుకున్నాము . వెలుగు, డ్వాక్రా అనే కార్యక్రమాలు చాలా అడ్డగోలుగా ఉన్నాయి . సినర్జైజ్‌గా లేదు . వెలుగు గ్రూప్‌లలో కొంతమంది, వెలుగు, డాక్రా గ్రూపులు రెండింటిలో కొంతమంది ఉండి ఎవరు ఎక్కడ లోనింగ్ తీసుకుంటున్నా సక్రమంగా జరగడంలేదు, కేవలం పబ్లిసిటీకి పోతుంది, వెలుగుకు సంబంధించి ప్రపంచబ్యాంకు నుండి వస్తున్న సహాయం కూడా సరిగా వాడబడడం లేదు.. దీనిని స్ట్రీమ్‌లైన్ చేసుకుని మేలైన ప్రోగ్రాంగా అవసరమైన మేరకు రాష్ట్రప్రభుత్వం బడ్జెటరీ సపోర్ట్ పెంచి అయినా, పావలా వడ్డీతో బ్యాంక్ లోనింగ్ టై అప్ చేసి ఒక పెద్ద కార్యక్రమంగా గొప్ప కార్యక్రమంగా మాకు కూడా స్ఫూర్తి ఇచ్చి, మా అంత మేము ఇటువంటి కార్యక్రమాలు బాగా చేయాలనే ఆలోచన మాకు, మా శాసనసభ్యులకు, ఇక్కడ ఉన్న ప్రతి శాసనసభ్యునికి కలగాలనే ఆలోచనతో ఆ కార్యక్రమానికి ఇందిర క్రాంతి అని పేరు పెట్టుకుంటే మీకు నొప్పి ఏమి ? మీకు ఇబ్బంది ఏమిటి ? ఇందిరాగాంధీకంటే త్యాగం చేసిన వాళ్లు ఎవరైనా ఉన్నారా ? మొత్తం భారతదేశంలో నెహ్రూ కుటుంబం కంటే త్యాగం చేసిన కుటుంబం మరొకటి ఉందా ? కేవలం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ గార్లు ఈ దేశాన్ని అఖండ భాంతదేశంగా ఉంచడం కోసం వారి ప్రాణాలు త్యాగం చేసి, వారు ఆ విధంగ త్యాగధనులైతే, మా అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీగారు భారతప్రధాని కావడానికి రెండు సార్లు అవకాశం వస్తే, ఆ విధంగా రెండు సార్లు అవకాశం వచ్చినవారు భారతదేశంలోనే కాదు, మొత్తం భూ ప్రపంచంలోనే రెండు సార్లు ప్రధానమంత్రిగా అవకాశం వస్తే వద్దన్నమాట వాస్తవం కాదా ? మహాత్మా గాంధీగారు ఒకసారి వద్దన్నారు . జయప్రకాశ్ నారాయణ్ గారు ఒకసారి వద్దని అన్నారు . సోనియాగాంధీగారు రెండుసారు వద్దని అన్నారు . నిన్నయితే, మొదటిసారి అవకాశం వచ్చినపుడు కూడా నేను ఉత్తమమైన భారతదేశ గృహిణిగా ఉండాడాన్ని ఎన్నుకుంటాను, నా పిల్లలు చిన్నవాళ్లు, వారి మంచిచెడు చూసుకోవలసిన అవసరం నాకు ఉందని, ఉత్తమమైన భారతీయ గృహిణిగా విదేశాలలో పుట్టినా భారతీయతను పూర్తిగా వంట పట్టించుకుని రాజీవ్‌గంధీగారికి ఆదర్శభార్యగా నిలబడి, విధవగా, వితంతువుగా తనకు తనకుటుంబం పట్ల, పిల్లల పట్ల బాధ్యత నెరవేర్చి, ఆ కార్యక్రమంలో కొంతదూరం ముందుకు వచ్చాము అనుకున్నపుడు, కాంగ్రెస్ పార్టీకి ఇబ్బంది ఉండి, కాంగ్రెస్‌పార్టీకి తన నాయకత్వం తప్పనిసరి అని మేమంతా, పార్లమెంటు సభ్యులం ప్రత్యేకంగా ఆమెను కోరితే , దేశంలో కాంగ్రెసే కాదు, అభ్యుదయవాదులు ప్రతి ఒక్కరూ ఈ దేశంలో సామ్యవాదం నిలబడాలి, దేశాన్ని మతతత్వశక్తుల చేతుల్లోకి పోకుండా ఆపబడాలి, లౌకికవాదం వేళ్లూనుకోబడాలని ఆలోచన ఉన్న చాలామంది మేధావులు కాంగ్రెస్‌పార్టీ పగ్గాలు చేపట్టమని కోరితే ఆమెకు, పిల్లలకు చాలా రకాలైన ఇబ్బందులు ఉన్నాయనే విషయం తెలిసి

కూడా నెహ్రూ కుటుంబానికి దేశం అంటే ఉన్న బాధ్యతను గుర్తెరిగి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలై, గడచిన నాలుగయిదు సంవత్సరాలుగా అహర్నిశం కృషిచేసి , రాత్రింబగళ్లు కృషిచేసి మొన్న జరిగిన ఎ్నకల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడానికి ప్రధానమైన కారణమైతే, ఎవరో ఒకరు ఆమె విదేశయత మళ్లీ ప్రశ్నించితే ఆ రోజున సుప్రీంకోర్టు నిర్ద్వందంగా నూటికి నూరుపాళ్లు సోనియాగాంధీ భారతీయురాలే అని ఖచ్చితంగా చెప్పినా, మొ న్న జరిగిన ఎన్నికలలో ఆమె ఆధ్వర్యాన కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చినరోజు ఆ విధంగా రావాలని కమ్యునిస్ట్‌పార్టీ, మిగిలిన మిత్రపక్షాలు సపోర్ట్ చేసి రోజున ప్రధానమంత్రి అయ్యేదానికి నూటికి నూరుపాళ్లు అవకాశం వచ్చి, , ఆ అవకాశం సంపాదించుకున్న నాడు ఒక సామాన్యుడు విదేశయతను మళ్లీ ఒకసారి ప్రశ్నించితే నాకు వద్దు అని త్యాగం చేసిన త్యాగమూర్తి శ్రీమతి సోనియాగాంధీ గారు . అటువంటి కుటుంబం మొత్తం భారతదేశంలోనే కాదు, మొత్తం భూ ప్రపంచంలోనే మనకు లేదు . చరిత్ర ఉన్నంతవరకు, భారతదేశం ఉన్నంతవరకు ఇవి నిలిచిపోతాయి . అందుకే వారి పేర్లు రాష్ట్రప్రభుత్వం తప్పనిసరిగా, వీలున్నచోట్ల కార్యక్రమాలకు పెట్టడానికి ఏ మాత్రం వెనుకాడను అని చెబుతున్నాను . తప్పనిసరిగా పెడతాము .

మొన్న ఎన్నికల్లో సోనియాగాంధీగారు నామినేషన్ వేసినప్పుడు గానీ, రాష్ట్రంలో మేము పోటీ చేసినప్పుడు నేను గానీ, ఆ రోజు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గానీ ప్రధానంగా చెప్పింది, అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పాము . ఇందిరమ్మ రాజ్యం తెచ్చే కార్యక్రమం తప్పనిసరిగా చేస్తాము . ఇప్పటికి ఆ కుటుంబం పేరుతో పెట్టిన పేర్లు ప్రధానంగా మీ ముందు ఉంచేవి, విశాఖపట్టణం ఫార్మా సిటీని జవహర్ ఫార్మా సిటీగా నామకరణం చేశాము . ఇంజనీరింగ్ కాలేజ్‌లలో మేలైన విధంగా ఇంజనీర్లు కేవలం ఉత్పత్తి అయితే లాభం లేదు, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకునే నాటికి ఉద్యోగాలకు అవసరమయి నాలెడ్జి కావాలని నాలెడ్జి సెంటర్స్‌ను మొత్తం రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 33 ఇంజనీరింగ్ కాలేజ్‌లలో ఏర్పాటుచేసి, మిగిలిన ఇంజనీరింగ్ కాలేజ్‌లకు వచ్చే కొన్ని సంవత్సరాలలో ఏర్పాటు చేయాలని, ఈ ప్రత్యేకమైన కార్యక్రమానికి జవహర్ నాలెడ్జ్ సెంటర్ అని పేరుపెట్టాము . మహబూబ్ గర్ జిల్లాలో నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అని పేరు పెట్టాము . అట్లాగే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అని పేరు పెట్టాము . ఇందిర ప్రభ అనే కార్యక్రమం గురించి ఇంతకుముందు చెప్పాను . పేదవాళ్లు మరీ ముఖ్యంగా దళితులు భూములు అభివృ ద్ధి చేసుకోడానికి రు 500 కోట్లు ప్రత్యేకంగా నాబార్డు నుండి తెచ్చిన రుణం ద్వారా వారికి మేలు చేసే కార్యక్రమాన్ని ఇందిరప్రభ, ఇందిర క్రాంతి పథకం క్రింద , పోలవరం ప్రాజెక్టుకు ఇందిరా సాగర్ అని పిలుస్తున్నాము . హైదరాబాద్‌లో రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అని నామకరణం చేస్తున్నాము . మొత్తం దేశంలోనే వినూత్నమైన విధంగా మధ్యతరగతి వారికి ఇండ్లు నిర్మించే కార్యక్రమానికి రాజీవ్ గృహకల్పగా నామకరణం చేస్తున్నాము . 25 వేల గ్రామాలను ఇంటర్నెట్‌కు కనెక్ట్ చేసుకుని , ఆ గ్రామాలలో రైతులకు అవసరమైన వారికి మెడికల్ వసతులు, మార్కెటింగ్, విద్యార్థులకు విద్య చెప్పించే విషయాలు గానీ వీటికి ఉపయోగపడేదానికి రాజీవ్ ఇటర్నెట్ విలేజ్ గా నామకరణం చేస్తున్నాము . దుమ్ముగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ కు రాజీవ్ సాగర్ అని పెట్టాము . రాజీవ్ యువశక్తి క్రింద ఇంతమముందే పెట్టాము . మహబూబ్ నగర్‌లోని బీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అని నామకరణం చేస్తున్నాము . ఇంకా చేయలేదు గానీ మరి కొన్ని రోజులలో హైదరాబాద్‌లో క్రికెట్ స్టేడియం నిర్మాణం అవుతోంది, దానికి రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియం అని పేరు

పెడతాము . పేరు పెడతాము అంటే, ఈ ప్రభుత్వం వారి స్ఫూర్తితో మేము అనుకున్న కార్యక్రమాలు మరింత బాగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ విధంగా వారి పేర్లు పెట్టడం జరుగుతున్నది .
ము.1.10

మరింత కమిట్‌మెంట్‌తో చేయాలని, మరింత ఉత్సాహంగా చేయాలని. వారి పేరు అనుకున్నప్పుడల్లా వారు చేసిన త్యాగాలు గుర్తుకు వస్తాయి. వారి పేరు అనుకున్నప్పుడల్లా వారు దేశానికి చేసిన సేవలు గుర్తుకొస్తాయి. పాపం చంద్రబాబు నాయుడు గారికేమి తెలుసు ? చరిత్ర తెలియదు. చరిత్ర వద్దంటారు. చరిత్ర సబ్జెక్ట్‌నే కాలేజీలలో, పాఠశాలల్లో పాఠ్యాంశాలుగా తీసివేయమంటారు. అటువంటి వారిని గురించి అసలు మాట్లాడకూడదు. మా కిరణ్ అన్నాడు ఉదయం, అసలు చంద్రబాబు నాయుడు పేరు ఈ రోజు మాట్లాడ వద్దని అన్నాడు. కాని ప్రతిపక్ష నాయకులు కనుక మాట్లాడవలసి వస్తోంది.

ఈ సమయంలో వార్తాపత్రికల గురించి కొంత చెప్పాలి వస్తుంది. వార్తా పత్రికలు, టి.వి. ఛానెల్స్ – మొత్తం ప్రెస్ అంటే నాకు అత్యంత గౌరవం. జుడిషియరీ, ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్ అండ్ ప్రెస్. ఈ నాలుగూ కూడా ప్రజాస్వామ్యానికి 4 ప్రధానమైన కాళ్లుగా నిలబడతాయనే నమ్మకం నాకుంది. అది ఫోర్త్ ఎస్టేట్. కాని దురదృష్టం ఏమిటంటే, ఈ సెన్సేషనలిజమ్ మరింత పెరిగింది. ఏదో ఒక రకంగా ఏదో ఒకటి చెప్పి, లేక ఏదో ఒకటి వ్రాసి పత్రికలకు గాని, టి.వి. ఛానెల్స్‌కు కాని, సేల్స్ పెంచుకోవాలని, రీడర్‌షిప్ పెంచుకోవాలనే కార్యక్రమం.

నేను ఒకటే మనవి చేస్తున్నాను. వారి వారి వ్యాపారాలని వారు బాగా చేసుకోవాలని అనుకోవడంలో తప్పేమీ లేదు. కానీ మీరు చేసే కార్యక్రమాల ద్వారా మీ క్రెడిబిలిటీని పెంచుకునే విషయాన్ని గురించి ఆలోచించండి. మీరు ఒక వ్రాత వ్రాస్తే, దానిని చాలా మంది నమ్ముతారు. పత్రికలలో కొన్ని కథలు వస్తాయి, కొన్ని స్టేట్‌మెంట్స్ కూడా వస్తాయి. ఫలానా శాసన సభ్యుడో, ఫలానా మంత్రో ఒక స్టేట్‌మెంట్ ఇస్తే, ఫలానా వారు స్టేట్‌మెంట్ ఇచ్చారని అంటారు. ఆ స్టేట్‌మెంట్‌కు ఇచ్చే రిలవెన్స్ కూడా రెగ్యులర్‌గా వుంటుంది. పత్రికలు వారంతట వారు ఒక స్టోరీని వ్రాస్తే, చాలా మంది దానిని కూడా నమ్ముతారు. కాని ఆ స్టోరీ పూర్తిగా అసత్యమని తెలిసిన రోజున వ్రాసిన వారి క్రెడిబిలిటీకు ఇబ్బంది వస్తుందనేది కొంచం గమనించుకోవాలని నేను మనవి చేస్తున్నాను. చాలా చాలా విషయాలలో.

పి.వి.నరసింహారావు గారి మీద కేసులు వచ్చాయి, రాజీవ్ గాంధీ గారి మీద కేసులు వచ్చాయి. రాజీవ్ గాంధీ గారి మీద వచ్చిన కేసులైతే ఆయన చనిపోయిన 10, 12 సంవత్సరాల తరువాత వచ్చిన జడ్జిమెంట్‌లో బోఫోర్స్ కేసుకు సంబంధించి ఏ రకమైన ఇర్రెగ్యులారిటీ జరిగింది అనడానికి ఇసుమంతైనా అవకాశం లేదని చెప్పారు. కాని ఈ మధ్య కాలంలో జరగవలసిన డ్యామేజ్ జరిగిపోయింది. సేమ్ విత్ పి.వి.నరసింహారావు. పి.వి.నరసింహారావు గారి గురించి మాట్లాడుతూ నేను చెప్పాను. నాకు సంతోషంగా వుంది, ఆయన బ్రతికి వున్నపుడే ఆయన మీద కేసులు తొలగిపోయాయని చెప్పాను. రాజీవ్ గాంధీ గారికి ఆ అదృష్టం లేకుండా పోయింది. పి.వి.నరసింహారావు గారికి ఆ అదృష్టం మిగిలిపోయింది.

పి.వి.నరసింహారావు గారి శవానికి జరిగిన అంతిమ సంస్కారాలకు సంబంధించి ఎంత అన్యాయంగా ఫొటోలు వేసారంటే, నాకు తెలిసి కాలుతున్న శవాల ఫొటోలు నేను ఎక్కడా చూడలేదు. అర్ధరాత్రి వెళ్లి ఫొటోలు తీసి, ఉదయాన్నే శవం కాలలేదని వ్రాసారు. 'ఇదేమి ఘోరం' అంటుంది ఒక పత్రిక. ' ఇదేనా సంస్కారం '

అంటుంది ఒక పత్రిక. మళ్లీ అదే పత్రికల్లో ఒక్క పుల్ల కూడా కొత్తగా చితిపైన వేయకుండా తెల్లవారేసరికి శవం కాలిపోయిందంటారు. శవం పూర్తిగా కాలకుండానే ఫొటోలు తీసి వేసారు. ఆ ఫొటోలలో కూడా చాలా క్లియర్‌గా శవం కాలుతున్నట్లుగా వుంది. కట్టెలకు సంబంధించిన అగ్ని పూర్తిగా ఆరిపోలేదు. ఆరిపోకుండానే ఇదేదో చాలా ఘోరంగా అన్యాయం జరిగిపోయిందని, ఘోరమని, సంస్కారం లేదని, పి.వి.నరసింహారావు గారి పార్థివ కాయానికి తప్పని పరాభవమని, ఇది అర్ధ సంస్కారమని, పూర్తిగా కాలని దహనమని వ్రాసారు. ఇది న్యాయమా ? రాత్రి 11 గంటల నుంచి మొదలు పెట్టారు న్యూస్ ఛానెల్స్‌లో. ఆ న్యూస్‌ని మా మంత్రులు చూసి ఏదో జరిగిందని ఎంక్వైరీ చేస్తే, అక్కడేమీ లేదు.

మామూలుగా శవాలు కాలుతున్న సందర్భాలలో ఒక కట్టె తీసుకుని పొడిస్తే కపాలం కాని ఎముకలు కాని విరిగి బూడిద అవుతాయి. ఒక కాగితాన్ని వుండగా చుట్టి టేబుల్ మీద పెట్టి, ఒక్క అగ్గిపుల్ల గీసి వేయండి, అది కాలిపోతుంది. కాలిన తరువాత కూడా దాని షేప్ మారదు. మళ్లీ గాలి వస్తేనే దాని షేప్ మారుతుంది. ఆ విధంగా కొత్తగా ఒక్క పుల్ల కూడా వెయ్యకుండా తెల్లవారేసరికి పూర్తిగా కాలిన కపాలాన్ని ఫొటో తీసి కాలలేదంటే, తెల్లవారి ఉదయాన్నే నేను వెళ్లి చూస్తే, అక్కడ అటువంటిది ఏమీ లేదు. నేను అక్కడకు వెళ్లక ముందు దీనికి సంబంధించి ఎంక్వైరీ వేద్దామంటే మా అధికారులు కాని, రోశయ్య గారి లాంటి మంత్రులు గాని తప్పు జరిగితే ఎంక్వైరీ వేయాలి, తప్పు జరగకపోతే ఎంక్వైరీ ఎందుకు వెయ్యాలని అనడం జరిగింది.

నేను ఒక్కటే చాలా సవినయంగా మనవి చేస్తున్నాను. పత్రికలకు కూడా కొంతమందిపైన ప్రత్యేకమైన ప్రేమలు, అభిమానాలు ఎక్కువ వుండవచ్చు, కొంతమందిపై తక్కువ వుండవచ్చు. కొంతమందికి ఇప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ అంటే ఇందిరా గాంధీ గారికి సంబంధించిన ఎమర్జన్సీ గుర్తుకు రావచ్చు. వుయ్ కెనాట్ హెల్ప్ ఇట్. అది వారి ఆలోచనా విధానం కావచ్చు. కాని పత్రికలకు సంబంధించిన క్రెడిబిలిటీ కూడా వుండాలి. సుమతీ శతకంలో ఒక పద్యం వుంది. '' కూరిమి కల దినములలో నేరములెన్నడు కలుగనేరవు, కూరిమి వెరసంబైన నేరములే తోచుచుండు నిక్కము సుమతీ ''.

వారికి ప్రేమ వున్న ప్రభుత్వాలు అధికారంలో వున్నపుడు వారికి ఏమీ కనపడవు. వారికి ప్రేమ లేని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినపుడు మేము చేసిన ప్రతీదీ వారికి ఇబ్బందిగానే కనపడుతోంది. ఒక స్నేహితుడు నాతో అన్నాడు. ఆయన కొంచం స్థూల కాయుడు. ఆయనను మరొక స్నేహితుడు అన్నాడట, 'నువ్వు స్థూల కాయుడివి, జనరల్‌గా స్థూలకాయులైన వారికి 50 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి బ్లడ్ ప్రెజర్, షుగర్ ఇలా ఏదో ఒకటి వస్తాయి కదా నీకు ఏమీ లేదు, కారణమేమిటని అన్నాడట. స్థూల కాయుడైన నా స్నేహితుడు చెప్పిన జవాబేమిటంటే, నేను ఉదయాన్నే లేచిన తరువాత ఒక్క హిందూ పేపర్ మాత్రమే చదువుతాను, మిగిలిన ఏ పేపర్ కూడా చదవనని అన్నాడట. హిందూ పేపర్‌కున్న క్రెడిబిలిటీ అటువంటిది. ఆ పత్రిక స్వాతంత్ర్య సమరంలో కూడా బాగా పనిచేసింది. దేశం కోసం 50, 60 సంవత్సరాల నుంచీ పోరాడింది.

నేను సవినయంగా కోరుతున్నాను. It is not that I am complaining against them. But with all humility at my command I would like to only appeal to the press to adopt some sort of rationale objectivity. మీ ఇష్టం వచ్చినట్లు మీరు వ్రాస్తే ఇబ్బందులు రాష్ట్రానికీ వస్తాయి, మాకూ వస్తాయి. మేమైతే ఇక్కడున్న శాసన సభ్యులము ఈవాళ శాసన సభ్యులుగా వుంటాము, రేపు వుండకపోవచ్చు. ఈవాళ అధికారంలో వుంటాము, రేపు వుండకపోవచ్చు. We are not that permanent. We need their

co-operation. కాని చిత్తశుద్ధితో మేము చేసే పనులను కూడా ప్రతి చోటా నేరుగా ఎవరో ఒకరిని టార్గెట్‌గా చేసుకుని వ్రాసే కార్యక్రమాలను, మరీ ముఖ్యంగా స్టోరీలుగా వ్రాసే కార్యక్రమాలలో కొంచం కాకపోతే కొంచమైనా నిజాలు వుంటే చెప్పవచ్చు.

మ.1.20

అధ్యక్షా, మీరూ, నేను గడచిన 20, 25 సంవత్సరాలుగా బాగా తెలిసినవారం. ఏ ఒక్క రోజు కూడా మీరు స్పీకర్ అయిన తరువాత, అంతకు ముందుకానీ ఒక్క రోజూ స్లైటెస్ట్ అభిప్రాయబేధాలు మనకు రాలేదు. అటువంటి మిమ్ములను గురించి కూడా నాకు ఏదో మీ పైన కోపం వచ్చిందనో పత్రికలలో వ్రాశారు. దాని గురించి నేను అడుగుతున్నాను. కనీసం అటువంటిది కొంచెమయినా జరిగి ఉంటే అనాలి. నేను ఏ ఒక్కరితో అయినా మాట్లాడి ఉంటే, మీరు ఏ ఒక్కరితో అయినా మాట్లాడి ఉంటే అలా వ్రాయడానికి అవకాశం ఉండేది. ఒకవేళ ఆ విధంగా, వ్రాయాలనుకున్నప్పుడు నాతోనో, నా ఆఫీస్‌తోనో, మీతోనో మీ ఆఫీస్‌తోనో మాట్లాడి వారికి వచ్చిన సమాచారం వ్రాసుకుంటే ఫరవాలేదు. కాని క్లారిఫై చేయాలని మేము అడిగితే, స్పీకర్‌గారో, స్పీకర్‌గారి ఆఫీస్ ఇలా అందనీ, ముఖ్యమంత్రో, ముఖ్యమంత్రి ఆఫీసో ఇలా అన్నారని క్లారిఫికేషన్ వ్రాయవచ్చుకదా. కొంచెం కాకపోయినా, కొంచెం వ్రాసిన వారికీ, చదివే వారికి రెండు రకాలయిన ఆలోచనలు వచ్చే అవకాశం ఉంటుందికదా. దీని గురించి కొంత విజ్ఞులైనవారు ఆలోచన చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఏమి అంటే, పత్రికా స్వేచ్ఛ అంటారు. చాలా పేపర్లలో పని చేసే వారు కూడా మాకు ఉన్నది పత్రికా స్వేచ్ఛ కాదు. పత్రికా మేనేజ్‌మెంట్ స్వేచ్ఛ అంటారు. పేపర్లలో మేనేజ్‌మెంట్ వారు ఏమి చెబితే అదే. వారు చెప్పిందల్లా వ్రాయవలసిన పని చాలా మంది జర్నలిస్ట్‌లకు ఉంది. కానీ అది కాదు. ఇది నేను కోపంతో చెబుతున్నది కాదు. బాధతో చెబుతున్నది. ఆవేదనతో చెబుతున్నది.

ఎక్సైజ్ పాలసీ క్రింద రకరకాలుగా మాట్లాడుతున్నారు. మేము ఏదో కొత్తగా ఒక సిస్టంని ఇంట్రడ్యూజ్ చేసినట్లు ఇంతకుముందు ప్రొహిబిషన్ ఉంటే, మా ప్రభుత్వం ప్రొహిబిషన్‌ని ఎత్తివేసినట్లు మేము కొత్తగా మద్యం పెట్టినట్లు రకరకాలుగా మాట్లాడుతున్నారు. అది మాట్లాడేవారు ఎవరు? దీనికి వారుణ వాహినిఅని కొత్త కొత్త పేర్లు ఇచ్చారు. తెలుగువారి వారుణ వాహినిఅని పేరు పెట్టిదానిని గ్లామరస్ చేసి జిల్లాకు ఒక బాట్లింగ్ ప్లాంట్ పెట్టి లక్షల బాటిల్స్ కొని బాటిల్స్‌లో సారా అమ్మి, అదీ కాకపోతే సాచెట్లు చేసే కార్యక్రమం మొదలుపెట్టించి రకరకాలైన కార్యక్రమాలు చేసారు. తీరా 1994లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా, ఏదో ఒక ఆలోచన చేసి కొంత మంది మహిళా సంఘాలో, వావిలాల గోపాల కృష్ణయ్యలాంటి పెద్దలో, మరొకరు అడుగుతున్నారనీ, బీద వారికి సారా అందుబాటులో లేకుండా చేయడం మంచిదాఅని ఆలోచన చేసి ఒక లెవెల్ ఆఫ్ నియంత్రణచేసి సారా లేకుండా ఇండియన్ మేడ్ ఫారెన్ లిక్కర్‌అనే కార్యక్రమం చేసి, నంబర్ ఆఫ్ షాప్స్‌కొన్ని నియంత్రణ చేసి మరీ బీదవారికి అవైలబుల్‌గా లేకుండా ఒక పద్ధతితో నియంత్రణచేస్తూ, ఆ రోజు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉంటే, సంపూర్ణ మద్యపాన నిషేధంఅనే పెద్ద ప్లాన్‌తో అదికారంలోకి వచ్చి సంవత్సరం రోజులు తిరక్కుండానే అధికారంలోకి తీసుకువచ్చిన పార్టీ పెద్ద మనిషి, మెన్నుపోటుకుగురై అల్లుడు అధికారంలో వస్తే, మా మామ కన్నా నేను నాలుగు ఆకులు ఎక్కువ చదివానుఅని ఆ అల్లుడు అన్నారు. మామ సంపూర్ణ మద్యనిషేధం అన్నారు. నేను పరిపూర్ణ మద్యనేషధం చేస్తానని అన్నారు. హెల్త్ పర్మిట్‌ని కూడా ఒప్పుకోనని అన్నారు. దానికి కారణం కనీసం సంవత్సరం రోజులు తిరగకుండానే హెల్త్ పర్మిట్ కూడా ఒప్పుకోని పెద్ద మనిషి పూర్తిగా దానిని గండి కొట్టే విధంగా చేయడం అవాస్తవమా? దానిని పూర్తిగా

తూట్లు పొడిచిన విషయం అవాస్తవమాఅని అడుగుతున్నాను. మద్యపాననిషేధం పైన చంద్రబాబునాయుడు ప్రకటనలు తేదీలవారీగా చదువుతాను.

1.9.95 : సంపూర్ణ మద్య నిషేధం అమలు మా ప్రభుత్వానికి అత్యంత ప్రధాన్యత ఉన్న అంశం. ఇది ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొట్టమొదటిసారిగా పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూ.

2.10.95: మహాత్ముని స్ఫూర్తితో మద్య నిషేధం పటిష్టంగా అమలు. హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో ఆయన అన్నారు.

1.3.96 : మద్యనిషేధం అమలులో రాజీ లేదు. హైదరాబాద్ మద్యనిషేధ వారోత్సవాల్లో అన్నారు.

27.4.96: సంకీర్ణ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడితే దేశ వ్యాప్తంగా మద్యనిషేధం.
మరి ఏర్పడితే ఏమి చేశారు?

28.3.96 : దేశ వ్యాప్తంగా మద్యం నిషేధించాలి. రావులపాలెం సభలో అన్నారు.

21.9.96: ఆరు నూరయినా మద్య నిషేధాన్ని కొనసాగించి తీరుతాను . ఇది అసెంబ్లీలో ప్రకటన.

కిలో రెండు రూపాయల బియ్యం గురించి మాట్లాడిన స్టేట్‌మెంట్స్ చాలా ఉన్నాయి.

1.9.95 : రెండు రూపాయల కిలో బియ్యం పథకం నా ప్రభుత్వ ప్రాధాన్యత

15.9.95: రెండు రూపాయల కిలో బియ్యం, సంపూర్ణ మద్య నిషేధం, ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి నిధుల కొరత అడ్డం కాదు. మనస్సుంటే మార్గం ఉంది. ఇది టి.డి.పి లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో అన్నారు.

18.10.95: రెండు రూపాయల కిలో బియ్యం ఇంటి వద్దకు సరఫరా. పలమనేరు, చిత్తూరుజిల్లాలో అన్నారు.

24.4.95: రెండు రూపాయల కిలో బియ్యం, ఇతర సంక్షేమ కార్యక్రమాల వల్ల సంవత్సరానికి రు.4,000 కోట్ల లోటు రాష్ట్రానికి వచ్చినా ఈ సంక్షేమ కార్యక్రమం ఎన్నటికీ కొనసాగుతుంది. పార్లమెంట్ ఎన్నికల సంధర్భంగా రాజమండ్రిలో చేసిన ప్రకటన.

పేదవారికోసం నా ప్రాణాలు ఇస్తాను. ఐదు వేళ్ల హస్తం చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బియ్యం కిలో ఐదు రూపాయలు అవుతుంది. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే బియ్యం రెండు రూపాయలు కిలో అవుతుంది.ఇది రాజమండ్రి సభలో చేసిన ప్రకటన. ఆ విధంగా ప్రకటనలు చేసిన పెద్ద మనిషి 26.3.97 న అసెంబ్లీలో ప్రసంగంలో మద్యనిషేధం చట్టం సవరణ చేస్తూ, ఆ ప్రసంగంలోని కొన్ని భాగాలు మాత్రమే చదువుతాను. ' ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కొరకు, ఆంధ్ర ప్రజల భవిష్యత్తు కొరకు తప్పనిసరి పరిస్థితిలో ఈ నిర్ణయం తీసుకొనవలసిన అవసరం వచ్చిందని మనవిచేస్తున్నాను. నూతన సమాజాన్ని క్రియేట్ చేసుకుంటారనే ఉద్ధేశ్యంతో ఆ రోజు బిల్లు పెట్టాము, కానీ ఆశించిన ప్రయోజనం రాలేదు. మాఫియా గ్యాంగ్స్ పెరిగాయి. స్మగ్లర్స్ తయారయ్యారు, మరొకటి అన్నారు. ఇన్ని వేల కిలో మీటర్ల బార్డర్స్‌లో ఎన్నో వేల మంది పోలీసులను పెట్టినా కంట్రోల్ చేయలేని పరిస్థితి వచ్చిందని వారికి తెలియచేస్తున్నాను. ఇలా ఎన్ని చేసినా, మొత్తం భారతదేశం అంతా ప్రొహిబిషన్ లేక, ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే నడుస్తుంది. పక్క రాష్ట్రాల నుండి వచ్చినా, దానిని మనం అరికట్టలేకపోయామని తెలియచేసుకుంటున్నాను.' ఇదంతా ఆయన మాట్లాడినది నేను చెబుతున్నాను. ' ఏ సామాజిక ప్రయోజనాలను మనం ఆశించామో, అవి నెరవేరలేదు. ఆ సామాజిక ప్రయోజనాలు నెరవేరకపోతే రాబోయే రోజులలో భావి తరాలు సఫర్ అయ్యే విధంగా మాఫియా గ్యాంగ్స్, స్మగ్లర్స్,

బూట్ లెగ్గర్స్ తయారయి రాష్ట్రాన్ని శాసించే పరిస్థితి ఉందని తెలియచేసుకుంటున్నాను. ఇది ప్రభుత్వ రెస్పాన్సిబిలిటి. ప్రభుత్వమే చూసుకోవాలని అందరూ వదిలిపెట్టారు. ప్రజల సహకారం లేకపోతే ఈ పాలసీ ఎప్పుడూ ఇంప్లిమెంట్ చేసే అవకాశం లేదు. ఇంప్లిమెంట్ చేయడం కోసం కొంతవరకూ ప్రజల సహకారం తగ్గిందని తెలియచేసుకుంటున్నాను.'

మ.1.30

ఈ విధంగా ఎన్ని ,చేయాలో అన్నీ చేశాము. జైళ్లలో పెట్టిన వారి సంఖ్య పెరిగిపోతోందే తప్ప, మద్యం కంట్రోల్ కాకుండా పోయింది. రెండు పర్యాయాలు చీఫ్ జస్టిస్‌ని కలిశాను, కేసులు చాలా ఉన్నాయి, స్పెషల్ కోర్టులను వేయమన్నారు, కొన్ని స్పెషల్ కోర్టులను పెట్టాము. అయినప్పటికీ, కేసులు డిస్‌పోజ్ కావడంలేదు. చాలా దేశాలు, చైనా, జపాన్, నార్వే, స్వీడన్, రష్యా కెనడా, అమేరికా వంటి దేశాల్లో కూడా ప్రొహిబిషన్ పెట్టి తరువాత తీసివేయడం జరిగింది. ఎక్కడా పర్మనెంట్‌గా ప్రొహిబిషన్ పెట్టిన దాఖలాలు లేవు అని అన్నారు. స్మగ్లింగ్ వచ్చింది, ఇల్లిసిట్ డిస్టిలరీస్ వచ్చాయి. ఎదో విధంగా, దీన్ని ఆధారంగా తీసుకొని ఇల్లిసిట్ లిక్కర్ తయారు చేసే పరిస్థితి వచ్చిందని తెలియజేసుకొంటున్నాను. ఉద్యమం చేసిన మహిళలు దీంట్లో పార్టిసిపేట్ చేసే పరిస్థితి వచ్చింది. ఇక ఇది (మద్య నిషేధం) యింప్లిమెంట్ కాదని తెలిసిన తరువాత, రాబోయే కొన్ని రోజుల్లో తీవ్రమైన పరిణామాలు వస్తాయనే ఈ డెసిషన్ తీసుకోలేకుండా ఉండలేకపోతున్నామని తెలియజేసుకొంటున్నాను. ఈ రోజు నిషేధం తీసివేసేది డబ్బు కోసం కాదు, ఫెయిల్ అయ్యాము. స్మగ్లింగ్, ఇల్లిసిట్ లిక్కర్‌ని అరికట్టడం కోసం పెడుతున్నాము, సేల్స్ షాప్స్‌ని లిమిట్‌గా పెట్టాలని అనుకొంటున్నాము. కల్తీ కల్లు పై నిఘా పెట్టాలని అనుకొంటున్నాము. ఆ విధంగా ఆలోచించే పరిస్థితుల్లో, పేద వర్గాల వారు దెబ్బతినకుండా, వ్యసనానికి గురి కాకుండా అన్ని చర్యలు తీసుకొంటున్నాము. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల ప్రయోజనాలు, భావి తరాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ చర్యలు తీసుకొంటున్నాము.

అధ్యక్షా, ఉన్న సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని పరిపూర్ణ మద్యపాన నిషేధంగా మార్చి వారు కొత్తగా 32 డిస్టిలరీలు, 24 డిస్టిలరీలకు క్రొత్తగా లెసెన్సులు ఇస్తున్నట్టు ప్రొహిబిషన్ మంత్రి నెట్టెం రఘురామ్ ప్రకటించారని తెలిపారు. మూడు బ్రూవరీస్‌కి క్రొత్తగా లైసెన్సులు ఇచ్చారు. ఆదాయం పెంచడానికే ఈ నిర్ణయం తీసుకొన్నారని సమర్థించుకొన్నారు. The Hindu May 15, 1997. ఈవిధంగా అన్ని రకాలుగా గండి కొడితే, గండి కొడుతూ ముందుకు పోతుంటే వారి గురించి పత్రికలు ఏ విధంగా వ్రాశాయో, క్రిటిజైజ్ చేశాయో వాటి గురించి తరువాత చెపుతాను. మద్యం రేట్లు విపరీతంగా ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్నాయి. ప్రక్కనే ఉన్న తమిళనాడులో నెం.1 మెక్‌డావెల్ విస్కీ రేటు రూ.457లుగా ఉండగా, మన దగ్గర రూ.754లుగా ఉంది. అంటే 60 శాతం ఎక్కువకి అమ్ముతున్నారు. బ్యాగ్‌పైపర్ విస్కీని 35శాతం ఎక్కువకు అమ్ముతున్నారు. మీ ప్రభుత్వంలో పనిచేస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ వారు, కనీసం 200కోట్లు దోపిడీకి గురైందని రిపోర్టు ఇచ్చింది. ఆ రిపోర్టుని సభలో ప్లేస్ చేయమంటే, మీరు ప్లేస్ చేయకపోతే, ప్రతిపక్షంలో మేము ఉండి రిపోర్టుని టేబుల్‌పై పెట్టించాము. ఆ విషయాలపై శాసనసభలో రెండు రోజులపాటు చర్చ జరిగింది. ఆ చర్చపై మంత్రులతో జవాబులు చెప్పించారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు, ప్రక్కనే ఉన్న రూమ్‌లో కూర్చుని టివిలో చూస్తూ ఉన్నారే కానీ, సభలోకి వచ్చి సమాధానాలు చెప్పలేదు. ఈ రోజు మేము చేస్తున్నది మేలైన విధానం, రేషనలైజ్డ్ విధానం. ఎక్కడ పొరపాటు జరిగింది, ఇతర రాష్ట్రాల్లో ఏవిధమైన రేట్లకు అమ్ముతున్నారో, అదే విధమైన రేట్లకు ఇంచుమించు ఇక్కడ ఉండాలని ప్రయత్నిస్తున్నాము. అల్టిమేట్ రేట్లను మంత్రులో లేకపోతే అధికారులో ఫైనలైజ్ చేయకుండా, ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జితో 'త్రీమెన్ కమీషన్' వేసి రేటు

డిసైడ్ చేయాలని చెప్పడం తప్పా? ఇంతకు ముందు జరిగిన దోపిడి ఇంకా జరగకుండా చూస్తున్నాము. మద్యం తప్పని సరిగా పూర్తిగా తీసివేయలేని పరిస్థితి ఉంది. వీలు ఉంటే వినియోగదారుడికి తక్కువ ధరకి మద్యం లభించాలని, దాని కంటే ముఖ్యంగా, దీని ద్వారా ఏదైనా ఆదాయం వస్తే, ఆ ఆదాయం మధ్య దళారులు తినకుండా నేరుగా ప్రభుత్వానికి వస్తే, దాని వల్ల బీద వారికి ఉపయోగపడే పనులు చేయవచ్చని మేము అనుకోవడం తప్పా ? మేము కొత్త పాలసీలు పెట్టాము, కొత్త పద్ధతి పెట్టాము.

శ్రీ జి.కిషన్‌రెడ్డి :- మ్యానిఫెస్టోలో చెప్పినవి మర్చిపోయారా? అవి చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మ్యానిఫెస్టోలో కూడా సంపూర్ణ మద్యపాన నిషేధం అని అనలేదు. తప్పనిసరిగా, ఒక మంచి పద్ధతిలో నియంత్రణ చేస్తామని, బెల్ట్ షాపులను తీసివేస్తామని చెప్పాము. అలాగే మద్యం సేవించడం వల్ల కలిగే నష్టాలను, ఇబ్బందులను ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పి, విస్తృత ప్రచారం చేస్తామనవి, ఆ కార్యక్రమాలు తప్పనిసరిగా జరుగుతాయని చెప్పడం జరిగింది. బెల్ట్ షాపులను తీసి వేస్తామని చెప్పాము. ఈ విధంగా రేటు తగ్గించడంవల్ల, రేటు అల్టిమేట్‌గా టెండరైన తరువాత వచ్చిన ఆ రేటుని డిసైడ్ చేయడానికి ఒక రిటైర్డ్ హైకోర్టు జడ్జీతో త్రీమెన్ కమీషన్ వేస్తే మీకేమైనా నొప్పా ?

శ్రీ జి.కిషన్‌రెడ్డి :- మహిళలు ఆ విషయం చెపుతారు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, వరుసగా గత కొన్ని సంవత్సరాల నుండి క్రొత్తగా వచ్చిన షాప్స్ వివరాలు చదువుతాను. 1998-99వ సంవత్సరంలో 3211 షాప్స్ ఉంటే, 1999లో 3709 కొత్త షాప్స్‌ని వారు ఇచ్చిన విషయం అవాస్తవమా అని అడుగుతున్నాను. అలాగే ఏప్రియల్ 1వ తేదీ 2004-05వ సంవత్సరంలో, ఈ రాష్ట్రంలో 2118 షాప్స్ ఉన్న మాట కూడా అవాస్తవమా అని అడుగుతున్నాను. 2118 షాప్స్ ఉంటే, ఆ షాప్స్‌లో మీ పార్టీకి చెందిన వారు, భారతీయ జనతా పార్టీ ఒకటే కాదు. వీరంతా కలిసి ఏ ఊళ్లో,ఆ ఊళ్లో కాక్‌టేయిల్, రింగై రేట్లను పెంచి, ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గండి కొట్టి, నాలుగైదు షాప్స్ ఉంటే, ఆ నాలుగైదు షాప్స్‌వారంతా ఒకటై, ఒకటి రెండు షాప్స్ తగ్గించుకొని, ఆ విధంగా తగ్గించుకొన్న డబ్బు కూడా వారే తిని, కాక్‌టెయిలై ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండి కొడుతుంటే, అటువంటి షాప్స్‌ని అయిడెంటిఫై చేశాము. ఎక్కడెక్కడైతే ఈ విధమైన పరిస్థితి ఉందో, పోయిన సంవత్సరం మొదట్లో ఉన్న 7118 షాపులకు అవసరమైతే మరో రెండు మూడు వందల షాప్స్‌ని పెంచుకొంటూ, but overall limit should not cross 7500 అన్నాము. overall limit గడచిన రెండు సంవత్సరాలుగా 8200గా తెలుగుదేశం ప్రభుత్వం డిసైడ్ చేసిన విషయం అవాస్తవమా అని అడుగుతున్నాను. 8200 షాప్స్ సాంక్షన్ చేస్తే అవి ఎగ్జిస్ట్ కావాల్సిన అవసరం లేదు. ఇది అప్పర్ లిమిట్‌అని ఆ 7500 ఈ సారి సాంక్షన్ చేస్తే అవి 7200 ఔతాయో, 7300 అవుతాయో, అవసరం మేరకు చేస్తారు. కానీ, ఉద్దేశ్యం ఏమంటే ఇటువంటి కాంట్రాక్టర్లను అవాయిడ్ చేయడానికి తప్ప మరొకటి కాదు.

మ. 1.40

అంతేతప్ప మరొకటి కాదు. మేము ఏదో బార్స్‌ను కొత్తగా తెచ్చినట్లు, కొత్త గా బార్లు పెట్టినట్లుగా చెబుతారు. 2002-03 సంవత్సరంలో 856 బార్లు ఉన్నాయి. 2003-04 లో 1064 ఉన్నాయి. 2004-05 లో 1116 ఉన్నాయి. ఇప్పుడల్లా మేము చేసిందేమిటంటే కొన్ని చోట్ల పెడన లాంటి మునిసిపాలిటీలకు

సంబంధించి జనాభా 29 వేలు ఉంది. అటువంటి మునిసిపాలిటీలలో బార్స్ పెట్టుకోవడానికి అవకాశం ఉంది. కానీ రాయచోటి వంటి పంచాయతీలో జనాభా 62 వేలు ఉంది . ఆ పంచాయతీలో బార్ లేదు. నిజానికి త్రాగడానికి బార్‌లే అక్కరలేదు. షాప్ ప్రక్కన రూమ్‌లో కూర్చుని త్రాగడానికి అవకాశాలు లేకుండా పోలేదు. అక్కడ పర్మిట్లు ఉన్నాయి. ఆ పర్మిట్స్ ఎన్నెన్ని ఉన్నాయి. అవి కూడా పెట్టాలి. బార్లు అయితే గవర్నమెంట్‌కు ఒక పది రూపాయల ఆదాయం వస్తుంది. పర్మిట్లు ఉన్న చోట్ల చిన్న రూమ్స్‌లో ఇష్టం వచ్చినట్లు కార్యక్రమాలు జరగడానికి అవకాశం ఉంటుంది.

సార్ , ఇంతకు ముందు నేను చెప్పింది పర్మిట్స్ సంఖ్య. బార్స్ సంఖ్య కాదు. 2002-03 సంవత్సరంలో 856, 2003-04 లో 1064, 2004-05 లో 1116 అన్నవి పర్మిట్ రూమ్స్. కానీ బార్స్ సంఖ్య అదే సంవత్సరంలో 1250, 1418, 1436 ఉన్నాయి. దీని వల్ల మేము ఎన్ని హ్యాబిటేషన్ అనేది లెక్కలలోకి తీసుకుంటే, జనాభా పైన 25 వేల కంటే పైన జనాభా ఉన్న చోట్ల బార్స్ పెట్టించండి. అప్పుడు అక్కడ పర్మిట్ రూమ్స్ ఆటోమేటిక్‌గా పోతాయి. ఈ పర్మిట్ రూమ్స్ మూలంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తక్కువగా వుంటుంది. బార్స్ వల్ల గవర్నమెంట్‌కు ఎక్కువ ఆదాయం ఉంటుందని చెప్పడం జరిగింది. ఆ విధంగా ఉన్నటువంటి ప్రాంతాలను 54 గా గుర్తించడం జరిగింది. 54 కీ పర్మిట్స్ పోతాయి. తర్వాత బార్స్ వస్తే వస్తాయి లేకపోతే లేదు. అందువల్ల ప్రభుత్వానికి సంబంధించి ఆదాయంలో తేడా ఏమీ ఉండదు. అయితే ఇది జరగడంలో కొంత రేషనలైజ్ జరుగుతుంది. అది తప్ప తేడా ఏమీ ఉండదు. కార్టన్స్ కావడం వల్ల లేక పోతే 3, 4 సంవత్సరాలుగా వాళ్లు డీలర్స్‌గా ఉన్నారు. దాని వల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి వచ్చే ఆదాయానికి సంబంధించి గండి కొడుతున్నారు. రేట్లు పెంచుతారు అని వారు అన్నారు. ఇంతకు ముందు ఏ విధంగా వేరే డిప్ చేశారో, బై వే ఆఫ్ డిప్ తీసి, అదే విధంగా లాటరీ సిస్టం ద్వారా మళ్లీ కొత్తగా షాపులకు డీలర్స్‌ను, లైసెన్సు ఫిక్స్ చేయాల్సిందిగా మేము చెప్పాం . ఇందులో, దీనివల్ల ఏ కొంచెం కూడా, ఏ ఒక్కరికీ కూడా కొత్తగా ఏమి ఇబ్బంది కలిగిందో నాకు అర్థం కావడం లేదు. ఓకే నేను అర్థం చేసుకుంటాను. మొత్తం ఏ ఒక్కరు అయినా టోటల్ మద్యపాన నిషేధం అడిగితే అప్పుడు నేను వారి బాధను అర్థం చేసుకుంటాను. వావిలాల కృష్ణమూర్తి లాంటి వారు మరొకరు అంటే వారు పాలసీ మేకర్స్. అలాంటి వారు టోటల్ మద్యపాన నిషేధం చేయాలని ఏజిటేషన్ చేసి అడిగితే నాకు మధ్యపాన నిషేధం చేయడానికి అభ్యంతరం లేదు. ఏదో ఏదో ఇప్పుడు దీని గురించి విపరీతంగా మాట్లాడుతున్నారు. మరి అలా మాట్లాడే వారు ఇంతకు ముందు చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంపూర్ణ మద్యపాన నిషేధం కాదు పరిపూర్ణ మద్యపాన నిషేధం ఉంటే , దానిని తీసి వేసి పూర్తిగా దానికి గండికొట్టి , నీరుగార్చి ఐ.ఎమ్.ఎఫ్.ఎల్. అంటూ వేలకు వేల షాపులను ఎలవ్ చేసినప్పుడు ఏంచేశారు. అంతకు ముందు వారికి సంబంధించిన వార్తా పత్రికలలో ఒక పేజీ పూర్తిగా ఈ విషయానికై కేటాయించి సంపూర్ణ మద్యపాన నిషేధం ఉండాలని రాసిన పత్రికలలో ఎలా రాశారో చూడండి. ఆ పత్రికల వారు చంద్రబాబునాయుడి గారు సంపూర్ణ మధ్యపాన నిషేధానికి గండి కొట్టినపుడు అవి ఎంత మర్యాదగా ఆయన గురించి రాశాయో చదువుతాను. వినండి. చాలా మర్యాదగా ' మద్యానికి మళ్లీ తలుపులు తెరువ వద్దు 'అన్నారు. పాపం చాలా మర్యాదగా రాశారు. దాని కిందనే తర్వాత ' తెరువ వద్దు అని మేము అనుకుంటున్నాం . కానీ ముఖ్యమంత్రి నిస్సహాయులు ' అని కూడా రాశారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధానికి మీరు చిత్తశుద్ధితో యత్నించినా సక్రమంగా అమలు చేయలేకపోతున్నట్టు రాశారు. అవినీతి పెరిగింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన నిస్సహాయతను వ్యక్తం చేశారని, మద్యపాన నిషేధ కమిటీ ఒక ప్రక్క తెలిపింది. మళ్లీ ఆయన గురించి రాస్తూ, పాపం . ఆయన తప్పు లేదు. ఆయన చేయాలనే ఉన్నాడు. కానీ నిస్సహాయుడు' అని అన్నారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మ్యానిఫెస్టో గురించి చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : మళ్లీ ఇంకోటి. ఇది అంతా కేవలం స్మగ్లింగ్‌ను నిషేధించడానికి చేశారు. స్మగ్లింగ్‌ను నిషేధించడానికి చేశారన్నారు. నిజంగా మద్యపాన నిషేధాన్ని కొంత మేరకు తగ్గించి ఐ.ఎమ్.ఎఫ్.ఎల్ ను ఎలవ్ చేయడం మంచిదే అని వచేట్లు , ' మద్యపాన నిషేధం సడలించినా స్మగ్లింగ్‌ను క్రీనీడలు ఇంకా ఉన్నాయి ' అంటూ రాశారు. బార్స్ నిర్వహణ అధికారికంగా అనుమతించిన రోజులలో నగర ప్రాంతంలో అన్నారు తప్ప , ప్రక్కన గ్రామ పంచాయతీ స్థాయిలో అనధికార బార్స్ బోలెడన్ని నడిచేవి. అవి అలాగే ఉన్నాయి. ఇప్పుడు అవి కొత్తగా వచ్చినవి కావు. అవి కొద్దిగా ఉన్నా పెద్ద ఇబ్బంది లేదు అని వారు రాస్తున్నారు. ఆ రోజు చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం. కాబట్టి , వాళ్లంతా ,వారంటే ఎంతో ప్రేమ ఉన్న వాళ్లు కాబట్టి, వారంతా అటువంటి ప్రభుత్వం ఎంతో మంచిది అని వాళ్లు అనుకునే వాళ్లు అంతా వారిని సపోర్టు చేస్తే నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఈ రోజు ఆ విషయంలో మేము ప్రధానంగా ఏ కొంచెమో తప్ప , పెద్ద మార్పులు చేయకపోయినా నా ఫొటో మద్యం బాటిల్ పైన వేస్తున్నారు. న్యూస్ పేపర్ మాగజైన్స్‌లో మద్యం బాటిల్‌పై నా ఫొటో వేయడం ఇది న్యాయమా? ఇది పద్ధతా? కొంచెం కాకపోయినా కొంచెం అయినా మేము చేసే మంచి ఆలోచన గురించి సక్రమమైన ఆలోచన చేయండని కోరుతున్నాను తప్ప మరొకటి కాదు.

నేను కొత్తగా ఏమి చేశానని నా ఫొటో దాని మీద ముద్రించారు? ఎందుకు చేశారని అడుగుతున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : మ్యానిఫెస్టో గురించి చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : నా ఫొటో దీని మీద ముద్రించారు. ఎందుకు చేశారన్న భావం మీ వద్ద ఉంది. అందుకే ఎందుకిలా చేశారని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ( సభ్యులు జి. కిషన్ రెడ్డి ని ఉద్దేశించి) మళ్లీ మ్యానిఫెస్టో అంటారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అంటూ మ్యానిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన వారు గండికొడితే ఆ రోజు అడగడానికి మీకు నోరు లేదా? అప్పుడు మాట్లాడలేదు. మళ్లీ వాళ్లతో , అటువంటి వారితో మీరు ఎలా కలిశారు? అధికారం కోసం గడ్డి తినడానికి కూడా సిద్ధపడతారా?

అధ్యక్షా, మేము ఏదో ఆదాయం కోసం చాలా కష్టపడుతున్నాము. ఏదో ఈ మద్యం ద్వారా ఏ విధంగా ఆదాయాన్ని పెంచుకోవాలనే విధంగా ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నది అనే భావన కల్పించే ప్రయత్నం వారు చేశారు. 1999-2000 సంవత్సరంలో మద్యానికి సంబంధించిన ఆదాయం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1038 కోట్ల ఉంటే, ఈ 5 సంవత్సరాలలో 2004-05 సంవత్సరాలలో దీని వల్ల వచ్చిన ఆదాయం రూ. 2,477 కోట్ల రూపాయలకు పెరిగింది. అంటే 5 సంవత్సరాలకాలంలో వారు అధికారంలో ఉండగా రూ. 2,477 కోట్ల రూపాయలకు ఆదాయం పెరిగింది. అంటే 16 శాతం పెరిగింది. వచ్చే సంవత్సరం అంటే 2005-06 సంవత్సరానికి 16 శాతానికి పెంచాలని, మేము కూడా అంత పెరగాలి అని అనుకోవడం లేదు. 15 శాతం ప్రాజెక్టు చేశాం . రూ. 2,851 కోట్లు అంటే మళ్లీ దీని వల్ల ఆదాయం కోసం ఏదైనా చేయడానికి

సిద్ధంగా ఉన్న ప్రభుత్వం అని కదా? లేకపోతే మీ కంటే కొంచెం అయినా మేలు అయిన ప్రభుత్వం మాది అనే విధంగా కొంచెం ఆలోచన చేయండి.

ఫ్రీ పవర్ గురించి ఎన్నో రకాలుగా మీరు మాట్లాడుతున్నారు.

మ.1.50

ఏమి అనుమానం లేదు, చెప్పిన మాట నిలబెట్టుకోడానికి నూటికి నూరుపాళ్లు ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ జి.కిషన్‌రెడ్డి తరుపు నుంచి అంతరాయం)

నీవు ఎప్పుడైనా రైతువి కాదు కదా? సంవత్సరంలో రెండు పైరులు ఉన్నాయి. ఖరీఫ్ అయిపోయింది, రబీ జరుగుతోంది మార్చివరకు ఇస్తున్నాము అంటే రెండు పైర్లకు సంవత్సరానికి ఇచ్చినట్టే కదా? మా సవరణలు ఏప్రియల్ ఒకటవ తారీఖు నుంచి కాదు. మేముఅధికారంలోకి వచ్చిన మొదటి రోజునే 23 లక్షల 40 వేల మందికి ఆ రోజు ఇస్తున్నటువంటి రైతాంగాం మొత్తానికి ఉచిత కరెంటు ఇస్తున్నాము, మాట చెప్పడం కాదు ఆ రోజు ఫైల్‌పైన సంతకం పెట్టినాము. అంతే కాదు . 1300 కోట్ల రూపాయలు కరెంటు బకాయిలు కూడా మాఫీ చేశాము. మేము ప్రతిపక్షంలో ఉండి ఉచిత కరెంటు ఇస్తాము అంటే తీగలో కరెంటు ఉండదు బట్టలు ఆరేసుకోడానికి మటుకే ఉపయోగపడుతాయని అన్న పెద్ద మనిషి, మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఉచితంగా కరెంటు ఇస్తావుంటే ఎన్నో రకాలుగా ఆ కార్యక్రమాన్ని ఇబ్బంది పెట్టారంటే అన్ని రకలుగా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. ఎక్కడ పడితే అక్కడ వారి పార్టీకి సంబంధించిన వారికి చెప్పి అదే పనిగా కొక్కాలు వేయండి మీకు ఉచితంగా కరెంటు వస్తుందని చేప్పే ప్రయత్నం చేశారు. ఇల్లీగల్‌గా లక్షల కనక్షన్సు ఇచ్చే కార్యక్రమాన్ని చేయించారు. మరొక ప్రక్కన నిజంగా అర్హులైన కావలసిన వాళ్లు లక్షా, రెండు లక్షల మంది కొత్త కనక్షన్సు కావాలని అడుగుతున్నారు. Is it not the responsibility of the Government to look at the reasonableness of the programme? 1991లో మనం సరళీ

కృత ఆర్థిక విధానాలు అమలుపర్చుకున్నాము. 15 సంవత్సరాలు దానికి సంబంధించిన లోటుపాట్లు, లొసుగులు వుంటే దానివల్ల కామన్‌మ్యాన్ ఇబ్బంది పడుతున్నాడు అనుకుంటే కామన్‌మ్యాన్ ఇబ్బందులకు అవసరమైన మేరకు సర్దుబాటు చేసుకుంటున్నాము. లేదా సరళీకృత ఆర్థిక విధానం చెప్పినా అదే విధంగా పోవాలని అనుకున్నా అవసరమైన మేరకు ప్రభుత్వం స్ట్రీమ్‌లైన్ చేసుకోడం తప్పా. అవసరమైన మేరకు ప్రభుత్వం తగు విధమైన దారులు చేసుకోవడం తప్పా ?కాని ప్రభుత్వానికి సంబంధించిన టార్గెట్ అయితే తేడా వుండ కూడదు. ప్రభుత్వానికి సంబంధించిన ఫోకస్ అయితే తేడా వుండ కూడదు. ఎవరికోసం అయితే ఇది ఉద్దేశించబడ్డదో గడిచిన కొన్ని సంవత్సరాలుగా అన్యాయం అయిపోతున్న రైతుకు, ఒక వైపున ఒకే జిల్లాలో కాలువల ద్వారా ప్రాజెక్టుల ద్వారా నీరు వచ్చే రైతుకు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చెప్పిన లెక్కల ప్రకారమే సంవత్సరానికి ఎకరానికి నీరు ఇవ్వడానికి వట్టి మెయిన్‌టెనెన్సు కాస్టు 3,500 రూపాయలు అవుతుంది. కాని వాళ్ల దగ్గర వసూలు చేసేది కేవలం 200, 300 రూపాయలు వాటర్ సెస్ వసూలు చేస్తున్నాము. అదే విధంగా నీరు ప్రొక్యూర్ చేసుకోడానికి రైతుకు 2, 3 వేల రూపాయలు ఖర్చు అవుతున్నది. మోటార్లు కాలిపోతే మళ్లీ రివైండ్ చేయించుకోవాలి దాని ఖర్చు. బోర్‌వెల్ ఖర్చు, కనక్షన్ ఖర్చు అంతా కలసి కనీసం లక్ష రూపాయల వరకు అవుతుంది. ఇటువంటి రైతులకు తప్పనిసరిగా మేలైన మార్గం చూపించాలనే ఉద్దేశ్యంతో తప్పనిసరి చేశాము. ఇంకా కొత్త వాళ్లకు ఇవ్వవలసిన అవసరం వచ్చినప్పుడు దీనిని స్ట్రీమ్ లైన్ చేయవలసిన అవసరం వచ్చినప్పుడు మీలాంటి వాళ్ల చేతుల్లో ఇవ్వాళ కావాలని దీనిని గండీ కొట్టాలి, మేము ఆ

రోజు చెప్పినాము. బట్టలు ఆరవేసుకోడానికి ఉపయోగపడుతుందని చెప్పి అనిపించుకోవాలని ఒక ప్రయత్నం చేస్తావుంటే ఆ ప్రయత్నాలు మేము అడ్డుకోవద్దా, కేవలం మీ చేతుల్లో పడి నాశనం అయిపోవాలా అందులో చాలా ఆలోచించాము. ఈ ఆలోచనలో ఇంకొకటి చాల ప్రధానంగా ఆలోచన చేశాము. ఒక వేళ మళ్లీ ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయివుండి అదే విధంగా కనక్షన్సు కంటిన్యూ చేసి ఉన్న చాలా అన్యాయంగా జరుగుతా వుంటే కాబట్టి పవర్ ట్రాన్సిమిషన్, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ పెరిగిపోతున్నాయి. కాబట్టి కుప్పకూలిపోయే దానికి అవకాశాలు ఉన్నాయని చాలమంది చెబుతున్నారు. విజ్ఞులు, సైంటిస్టులు చెప్పారు, పవర్‌కు సంబంధించిన ఇంజనీర్లు చెబుతున్నారు. మీరు power saving devices like better foot valves, better pipes, ISI motors and capacitorsఈ మేరకు వాడుకుంటే నష్టం 40 శాతం ఆదా అవుతుందని అంటున్నారు. మీరు ఇంతకు ముందే చెప్పారు కాని మీరు చేయడానికి ఏమైనా ప్రయత్నాలు చేశారా? మేము అయితే గట్టిగా ప్రయత్నం చేస్తున్నాము. మేము రైతాంగానికి సంబంధించి ఇబ్బంది పెట్టకుండా కెపాసిటర్‌కు అయ్యే ఖర్చు కేవలం 800, 900 రూపాయలు అవుతుంది. ఆ కెపాసిటర్‌ను వచ్చే సంవత్సరం మార్చి నెల చివరకు పెట్టుకోమన్నాము. తరువాత రెండు సంవత్సరాలలో మోటారు పైపులు మార్చుకోమని చెప్పాము.ప్రభుత్వం ఒక నాణ్యమైన పద్దతిలో, ఒక మెరుగైన పద్దతిలో ఒక వ్యవహారం రక్షణ తప్ప ఏ ఒక్కరిని తప్పుపట్టడానికి కాదు. మేము రైతు సంఘాలను పిల్చాము, రాజకీయ పార్టీలను పిల్చాము బై అండ్ లార్జ్ అర్హులైన వారికి ఇవ్వాలని చెప్పి కార్యక్రమం చాలామంది చేశారు. కాని రాజకీయంగా మేలు పొందాలని అనుకున్నవాళ్లు " మీరు అందరికి ఇస్తామని చెప్పి అన్నారు అందరికి ఇచ్చివేయండి" అంటే అర్థం లేకుండా మాట్లాడారు తప్ప వేరే విషయం కానే కాదు చెప్పి మనవిచేస్తున్నాను. రబీలో వరి వేసుకోవద్దని చెబుతున్నాము తప్పా, వరి మొత్తం మీద ప్రొడక్షన్ పెరిగిపోయింది. వరి కంటే కూడా మేలైన ఆదాయం వచ్చే పంటలు ఉన్నాయి. తక్కువ నీటిని వాడుకొని ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు వుంటే వాళ్లు అగ్రికల్చర్ ఎక్స్‌టెన్‌షన్ వర్కు పూర్తిగా మర్చి పోయారు . కాబట్టి దానిని గురించి ఆలోచన చేయలేదు వాళ్లు. ఇంతకు ముందు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వుండి వరి వేసుకోవద్దు అన్నారు. రబీ అని కూడా అనలేదు. మొత్తానికి వరి వేసుకోవద్దు అన్నారు. కాని దాని ప్రయత్నాలు చేయలేదు. దాని గురించి ఆలోచన చేయలేదు. ఒక ప్రక్క గ్రౌండ్ వాటర్ డిప్రషన్‌లు ఫాస్టుగా జరుగుతాయి, రబీలో కూడా ఉచిత కరెంటు ఇచ్చి వరి వేసుకోమని చెప్పడం న్యాయమా? ప్రభుత్వానికి అవసరమైన మేరకు మైనర్ నియంత్రణలు పెట్టాల్సిన అవసరం వున్నది. ఆ విధమైన ప్రయత్నాలు చేస్తే ప్రభుత్వం తప్పు చేసినట్టా? మెట్ట ప్రాంతాలలో మూడు మోటార్లు ఉన్నా కూడా ఉచితంగా కరెంటు అన్నాము. అధ్యక్షా, నేను ఒక చిన్న ఉదాహరణ చెప్పాలి, 2,3 వారాల క్రితం కడపలో నైట్ హాల్టు ఉన్నాను. ఉదయం 5 గంటలకు నా దగ్గరకు ఇద్దరు వచ్చారు. ఒకరేమో కొండా రామయ్యగారు ఇంతకు ముందు హౌస్‌లో మెంబరుగా ఉన్నారు, జమ్ములమడుగుకు సంబంధించిన కొండా రామయ్యగారు పీవర్సు లేడర్, ఆయన బావమర్ది కృష్ణమూర్తిగారు, he is a No.1 criminal advocate in Kadapa. ఆయనతోబాటు లక్ష్మారెడ్డి అని చెప్పి కాంగ్రేస్ వర్కర్, వాళ్లు ఉదయం 5 గంట లకు నా దగ్గరకు వచ్చారు." ఏందిసర్ ఇంత పనిచేస్తున్నారు ఏమి 50 వేల కోట్ల రూపాయలు మిగిలితేనేమి, పోతేనేమి, చెప్పారు కదా ఉచిత కరెంటు అందరికి ఇచ్చివేయండి మీరు" చెప్పి అన్నారు నా దగ్గరకు వచ్చి. ఇద్దరు నా శ్రేయోబిలాషులు కాంగ్రేస్ పార్టీ, మేము అంటే చాలా అభిమానం ఉన్న వాళ్లు. నేను అన్నా, కృష్ణమూర్తిగారికి వ్యవసాయంలేదు, ఆయన వకీలు ఊర్లో ఉండడం లేదు. మీ ఊరు నల్లబల్ల కదా లక్ష్మారెడ్డి మీ ఊర్లో ఎంతమంది రైతులు ఉన్నారని అడుగుతున్నాను. మా ఊళ్లో 1000 కుటుంబాలు ఉన్నాయి సర్,అందులో 500 మంది రైతులు ఉన్నారు చెప్పారు. మీ ఊర్లో ఉన్న 500 మంది రైతుల్లో ఎంతమందికి 3 కనక్షన్సు కంటే

ఎక్కువ ఉన్నాయని అడిగాను. ఎవ్వరికి లేవు సర్ అన్నారు. దివాకర్‌రెడ్డిగారికి ఒక్కరికే ఎక్కువ కనక్షన్సు ఉన్నాయి. రఘువీరారెడ్డిగారి ఊరిలో వారి ఒక్కరికే ఎక్కువ కనక్షన్సు ఉన్నాయి.
మ.2.00

నిన్న, మొన్న రఘువీరారెడ్డిగారు నాకు చెబుతున్నారు. వడగండ్లవానలో నష్టపోయినవారికి కాంపెన్‌సేషన్ ఇవ్వటానికి మా నలుగురు మంత్రులు అక్కడకు వెళ్లారు. దాదాపు 2,000 మంది ప్రజలు అక్కడ ఉన్నారట. అందులో 3 ఫేజ్ కనెక్షన్స్ ఉన్నవారు చేతులు ఎత్తాలని వారు అడిగితే ఒక్కరు కూడా చెయ్యి ఎత్తలేదట. ఎవరికి నొప్పి? తెలుగుదేశంపార్టీవారికి, బి.జె.పి. పార్టీవారికి ఎందుకు నొప్పి అని అడుగుతున్నాను. భూస్వాములకు ఎవరికైనా ఫ్రీ కరెంట్ ఎందుకు తీసేస్తున్నారనే బాధనా? పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు, ఇన్‌కమ్‌టాక్స్ కట్టేవారు, వ్యవసాయాన్ని హాబీగా చేసే నావంటివారు ఉంటారు. మాలాంటివారికి కరెంట్ ఛార్జీలు కట్టాలంటే కిషన్‌కు ఏమైనా ఇబ్బందా?

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈ విషయం ఎన్నికలముందు చెబితే బాగుండేది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఇంతకుముందే చెప్పాను. Government is a dynamic process.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఇచ్చిన హామీలను విత్‌డ్రా చేసుకోవటం డైనమిక్ ప్రాసెసా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: 1998 ఎలక్షన్స్‌లో నూరు తప్పుల ఛార్జ్‌షీట్‌ను చంద్రబాబునాయుడుపైన మీరు పెట్టిన విషయం మరచిపోయారా? జైలులో వేస్తామని అన్నారు, మరచిపోయారా? మీరు అధికారంలోకి వచ్చాక జైలులో వేశారా? అధికారం పంచుకున్నారు, అంతే.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: తెలుగుదేశం మేనిఫెస్టో వేరు, బి.జె.పి. మేనిఫెస్టో వేరు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మేమైతే ఒక్కటి చెబుతున్నాము, చిత్తశుద్ధితో చెబుతున్నాము. మేము ఇచ్చిన మాట ను నిలబెట్టుకునే ప్రయత్నం తప్పనిసరిగా చేస్తాము. ఇన్‌కమ్‌టాక్స్ కట్టే పెద్ద రైతులు, మూడు కనెక్షన్లు ఉన్నవారు మొదలగువారికి ఇవ్వవలసిన అవసరం లేదు. డెల్టా ఏరియాలలో, ప్రాజెక్ట్‌లక్రింద ఉన్న సన్న, చిన్నకారు రైతులకు ఇప్పటికే విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాము. పెద్ద రైతులకు తాత్కాల్ రేటుతో ఇవ్వటానికి అవకాశం ఉన్నది. వారు కూడా 50 పవర్ సేవింగ్ డివైజెస్ వాడుకుంటే యూనిట్ కాస్ట్ కేవలం 20 పైసలే పడుతుంది. స్లాబ్‌రేటు కూడా తక్కువ పడుతుంది. బెటర్ ప్రాక్టీసెస్ ఫాలో అవ్వటంద్వారా ఈరోజు వాడుతున్న పవర్‌ను 40% వరకు తగ్గించటానికి అవకాశం ఉన్న విషయం తెలిసినదే. దానిగురించి ప్రయత్నం చేయటం తప్పా? చిత్తశుద్ధితో ఉన్నాము. రైతులగురించి మాట్లాడే కనీస అర్హత మీకు లేదు. రైతుల సంగతి మీకు తెలుసా? మీది వ్యాపారస్తుల పార్టీ. రెతులకుసంబంధించిన సమస్యలు మీకు తెలియనే తెలియవు. మేము అన్ని వర్గాలకు సంబంధించినవారము. రైతులకు, రైతుకూలీలకు సంబంధించినవారము, వ్యాపారస్తులకు సంబంధించినవారము, అం దరకూ సంబంధించినవారము కాబట్టే అన్ని వర్గాల ప్రయోజనాలగురించి పటించుకోవలసిన బాధ్యత మాపైన ఉన్నది.

ఎస్.సి. కాలనీలకు సంబంధించి ఒక్క బల్బు ఉన్నవారికి ఉచితంగా విద్యుత్ ఇస్తామన్న విషయం వాస్తవము. మేము కాదని అనటంలేదు. Yes, we stand by it and we have done the same. ఏవిధంగా ఇవ్వాలనే విషయంపై మేము ఎంక్వైరీ చేయించాము, పరిశీలన చేయించాము. ఒక్క బల్బు ఉన్నవారు ఎంతమంది ఉన్నారనేది చూస్తే మొత్తానికి మొత్తం మూడున్నర లక్షల కుటుంబాలు మాత్రమే తేలాయి. 15 యూనిట్లకంటే తక్కువ వాడుకుంటున్నవారు ఎంతమంది ఉన్నారనేది లెక్క తీస్తే సుమారు 13,92,000 మంది తేలారు. ఒక్క బల్బు ఉన్నవారికి రోజుకు 6 గంటల చొప్పున 30 రోజులు కరెంట్ ఇస్తే ఎంత కరెంట్ ఛార్జ్ వస్తుందనేది లెక్కకడితే ఎనిమిది, తొమ్మిది రూపాయలు వచ్చింది. మొత్తం మీద పది రూపాయలలోపే వస్తుంది. కేవలం ఒక్క బల్బు ఉన్నవారికే అమలుచేస్తే కేవలం మూడున్నర లక్షల కుటుంబాలవారికి మాత్రమే మేలుచేసినవారము అవుతాము. 15 యూనిట్లకంటే తక్కువ ఉన్నవారినుండి అంతకుముందు వసూలు చేస్తున్న నలభై రూపాయలలో పది రూపాయలు తగ్గించి ముప్పది రూపాయలు ఛార్జ్ చేసినట్లయితే ఎక్కువ కుటుంబాలకు మేలుచేసినవారము అవుతాము అనే ఆలోచన వచ్చింది. ఎక్కువమందికి మేలుచేస్తే తప్పా? మూడున్నర లక్షలమంది కుటుంబాలకు మాత్రమే మేలుచేస్తే మీకు సంతోషంగా ఉంటుంది. ఎందుకంటే మేము చేస్తున్న మేలు ఎక్కువమందికి పోకుండా ఉంటే మీకు ప్రయోజన, మేము చేస్తున్న మేలు ఎక్కువమందికిపోతే మా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఆలోచన మాది.

అధ్యక్షా, ఈరోజు ఉదయం జరిగిన సంఘటనపై మరలా ఒకసారి నేను మాట్లాడదలచుకోలేదు. పరిటాల రవిగారి హత్యోదంతంగురించి ఈరోజు ఉదయం జరిగిన సంఘటనల తరువాత మాట్లాడటానికి అవకాశం ఉంటుందని అనుకున్నాము. వారు లేకుండా ఈనాడు మాట్లాడటం భావ్యం కూడా కాదు. తెలుగుదేశంపార్టీ హౌస్‌లో లేనప్పుడు మాట్లాడితే మేము లేకుండా మాట్లాడారని అనుకుంటారు. దానిగురించి ఇప్పుడు మాట్లాడను. ఈరోజు మాట్లాడటానికి అవకాశం లేదు. అయితే ఒకటి, రెండు ప్రధానమైన విషయాలను ఇందులో ప్రస్తావించాలి. పరిటాల రవీంద్ర నాకు బాగానే తెలిసినవాడు. మా కుటుంబాలకు సన్నిహిత సంబంధాలు ఉన్నవి. అందులో మా ప్రక్కన ఉన్న అనంతపురం జిల్లాకు సంబంధించినవారు. అనంతపురం జిల్లాలో కరిమెల్ల నాగిరెడ్డివంటి విప్లవకారులు జన్మించారు. 1982నుండి వీరు విప్లవపార్టీలతో పనిచేశారు. 1992లో తీవ్రవాదిగా బయటకు వచ్చి జనజీవనస్రవంతిలో కలుస్తానని అన్న తరువాత, 1992 తరువాత అనంతపురంలో జరిగిన పరిణామాలు మనందరకు తెలుసు. అక్కడ నేను చిన్నప్పటినుండే చూస్తున్నాను, it is not that new, కడప మరియు కర్నూలు జిల్లాల్లో ఫ్యాక్షనిజంను చిన్నప్పటినుండి చూశాను. అక్కడ ఫ్యాక్షనిజం అంటే అటువైపు పదిమంది, ఇటువైపు పదిమంది కర్రలు, కత్తులు, బాంబులు తీసుకుని కొట్టుకోవటం, చంపుకోవటం నేను చూశాను. కాని ఇక్కడ, అనంతపురం జిల్లాకు వచ్చినప్పుడు 1992 నుండి ఫ్యాక్షనిజం, ఎక్స్‌ట్రీమిజం, మాఫియా అన్నీ కలిసిపోయాయి. దీనిపై నేనేమి చెప్పదలచుకోలేదు. Paritala Ravi is a cause and victim of all these happenings. పాపం తను విక్టిమ్ కావాలని అనుకొని ఉండడు. దీనిని కంట్రోల్‌చేయటానికి మేము చాలా కష్టపడుతున్నాము.

1994వ సంవత్సరంకంటే ముందు కూడా అనంతపురంలో హత్యలు జరిగాయి. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌పార్టీవారు ఎక్కువమంది చనిపోయారు. రాష్ట్రం మొత్తం మీద అదే జరిగింది. 1994 నుండి 2004 వరకు కూడా అదేవిధంగా జరిగింది.

2004లో మేము అధికారంలోకి వచ్చిన తరువాత కొన్నిచోట్ల కాంగ్రెస్‌పార్టీని మొన్న ఎన్నికల్లో సపోర్ట్ చేసినవారు కొంత పెట్రేగిన విషయం వాస్తవం. కాని వెనువెంటనే మేము కంట్రోల్ చేశాము. ప్రివెంటివ్ డిటెన్షన్‌లోకి పంపించాము. కాంగ్రెస్‌పార్టీ, తెలుగుదేశంపార్టీవారు అని చూడలేదు. ఎక్కువమంది కాంగ్రెస్‌పార్టీ వారే, ఇన్‌క్లూడింగ్ దివాకరరెడ్డిగారికి సంబంధించిన మున్సిపల్ ఛైర్మన్‌ను కూడా. చట్టాన్ని పరిరక్షించటానికి మేము ఏమాత్రం అలసత్వం చేయలేదు. We have posted best of the police officers. అన్ని రకాలుగా కంట్రోల్‌చేసే కార్యక్రమం చేస్తున్నాము. కాని దురదృష్టవశాత్తు పోయిన నెల 24వ తేదీన పరిటాల రవీంద్ర హత్య జరిగింది. I really taken aback. నేను దిగ్భ్రాంతి చెందాను. వారు తెలుగుదేశంపార్టీకి సంబంధించినవారు అయినప్పటికీ ఒక శాసనసభ్యుడు చనిపోతే మా ప్రభుత్వానికి మంచి పేరా? Do we get credit out of it? Absolutely not. చాలా బాధాకరమైన విషయం. మేము ప్రభుత్వంలో ఉండగా మా సహచర శాసనసభ్యుడు, రోజూ మాతోపాటు అసెంబ్లీలో కూర్చునేవారు చనిపోయారంటే మాకు నిజంగానే బాధగా ఉంటుంది. We felt very bad. దీనికి సంబంధించిన డీటెయిల్స్ మరల మరల మాట్లాడవలసి వస్తుంది. కాని అసలు ఏవిధంగానూ సంబంధంలేని నా కొడుకును దాంట్లో ముద్దాయిగా వారు ఎఫ్.ఐ.ఆర్. చేసినప్పుడు, ఎఫ్.ఐ.ఆర్.లో చూపించినప్పుడు ఎఫ్.ఐ.ఆర్.ను రిజిష్టర్ చేయకుండా ఉండటానికి అవకాశం ఉన్నప్పటికీ మేము అది చేశామా?

మ.2.10

నా కొడుకుకు ఏ విధంగాను సంబంధం లేకపోయినా నా కొడుకు పేరును ఎఫ్.ఐ.ఆర్‌లో వాళ్లు చూపించారు. ఎఫ్.ఐ.ఆర్ ను రిజిస్టర్ చెయ్యకుండా వుండడానికి అవకాశమున్నా మేము చేశామా? మధ్యాహ్నం రెండు మూడు గంటలప్పుడు హత్య జరిగితే, రాత్రి పది గంటలకు ఆయన స్వంత మామ ఎఫ్.ఐ.ఆర్ రాసిస్తే as it is గా దానిని రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. ఆ ఎఫ్.ఐ.ఆర్‌లో ఉన్న పేర్లన్నిటి పైనా ఎంక్వయిరీ చేయించమని చెప్పాము. సంఘటన జరిగి 24 గంటలు కాకముందే చంద్రబాబు నాయుడు గారు గవర్నర్ గారి దగ్గరకు వెళ్లి జూడీషియల్ ఎంక్వయిరీ కావాలని, సి.బి.ఐ ఎంక్వయిరీ కావాలని కోరడం జరిగింది. ఆయన కోరి 24 గంటలు కాకముందే మరుసటి రోజు అంటే 25న జరిగిన క్యాబినెట్ మీటింగ్ అనంతరం వారు కోరిన విధంగా రెండు విషయాలపై నిర్ణయం తీసుకొని అనౌన్స్ చెయ్యడం జరిగింది. గవర్నర్ గారిని కలిసిన వెంటనే వారు కోరిన విధంగా 24 గంటల్లోపల మేము ఆ రెండు పనులు చేశాము. ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నా కొడుకుపై ఆరోపణలు చేయడం కాదు. ప్రతిపక్షనాయకుడుగా వున్నప్పుడు కూడా ఇదే హౌస్‌లో రెండు సంవత్సరాల క్రితం నా కొడుకు పై సూట్‌కేస్ బాంబుకు సంబంధించిన కేసులో వారి గవర్నమెంట్‌లో ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి వెంటనే దాని పైన డిస్కషన్‌కు ఏర్పాటు చెయ్యడం జరిగింది. నేను ఆ రోజే చెప్పాను. నా కొడుకు తప్పు ఏమైనా చేసి ఉంటే, ఉరి తీయమని చెప్పాను. చంద్రబాబు నాయుడుకి కొడుకులేడా? పిల్లలపైన నిందలు వేయడం ఏమైనా మర్యాదా? ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. After all, we are not permanent. Politics are not permanent. నేను ఆ రోజే చెప్పాను మూడేళ్ల వయసున్న నా మనవడి పైన కూడా ఏదో పిడకలు దొంగతనం చేశాడని కేసు పెట్టుకోమని.

అధ్యక్షా, ఇది చాలా తప్పు. ఏదైనా ఒక లెవల్ దాటి పోకూడదు. దివాకర్ రెడ్డి గారికి ఏమి సంబంధం? వారి పేరును కూడా ఎఫ్.ఐ.ఆర్‌లో ఇరికించారు. మడకసిరకు వెళ్లి రఘువీరా, నీకు కంఠం ఉంటే, నా దగ్గర ఖడ్గం ఉందని చెప్పిన వాడు. కాని అతని మీద ఎవరికీ పర్సనల్‌గా లేదు. We are totally democratic. We want absolute democratic process to be established. సి.బి.ఐ ఎంక్వయిరీ వేసాము. ఇంతకంటే

పెద్ద ఎంక్వయిరీ బహుశా ఇంటర్‌పోల్ ఎంక్వయిరీ వేయడానికి మాకు అవకాశం ఉంటే, వేయించడానికి అభ్యంతరం లేదు. జుడీషియల్ ఎంక్వయిరీ వేయమంటే అంతకు ముందే ఒక ఎంక్వయిరీ జరుగుతున్నది కాబట్టి దానికి అటాచ్ చేయడం జరిగింది. హైకోర్ట్ సిటింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించడానికి న్యాయమూర్తిని ప్రొవైడ్ చెయ్యలేమని హైకోర్ట్ వారు చెప్పడంతో రిటైర్డ్ హైకోర్ట్ న్యాయమూర్తితో ఎంక్వయిరీ చేయించవలసి వచ్చింది.

అధ్యక్షా, నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. Let us not degrade our politics. మనం పర్మినెంట్ కాదు. ఈ హౌస్‌లో మాట్లాడిన మాటలు కాని మనం చేసిన వ్యవహారాలు కాని పర్మినెంట్‌గా ఉంటాయి. ఆఫ్ట్రాల్ ఆరు ఏడు సంవత్సరాల క్రితం నా స్వంత తండ్రిని చంపినప్పుడు చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అనుకున్నాను. కాని సెషన్స్ కోర్టులో ముద్దాయిలు నిర్దోషులుగా బయటికొచ్చినప్పుడు సరే, చట్టం ఆ విధంగా తేల్చిందనుకున్నాను తప్ప వాళ్లపై ఏ చర్యా తీసుకోలేదని అందరికీ తెలియదా? ఇటువంటి ఆలోచనే వుంటే అది అప్పుడే చేసే వాడిని. కాని I am totally out of this. I have seen how people have suffered in factions. I have seen how womenfolk have suffered. With all humility, I tell you this. Let us not go beyond a level. అధ్యక్షా, ఎక్స్‌ట్రీమిస్ట్స్ గురించి మాట్లాడారు. This was a commitment. ఎమ్. సత్యనారాయణ రావు గారు పీ సీ సీ ప్రెసిడెంట్‌గా వున్నప్పుడు కన్‌సర్న్డ్ సిటిజెన్స్ మా దగ్గరకొచ్చి 30 సంవత్సరాలుగా వాళ్లు తుపాకీల ద్వారా రాజ్యాధికారం సిద్ధిస్తుందని అనుకుంటూ ఆ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాని వాళ్ల ఆలోచన తప్పని తెలుసుకొని చర్చల ద్వారా ప్రయత్నం చేయడానికి సిద్ధంగా వున్నారని సోషల్ కాన్సెస్ వున్న కొంతమంది సిటిజెన్స్ మా దగ్గరకొస్తే వారికి ప్రభుత్వంతో చర్చలు ఏర్పాటు చేస్తామని చెప్పాము. కాని ఆ రోజు నుండి ఈ రోజు వరకు చర్చల ద్వారా అల్టిమేట్‌గా సాధించవలసిన శాశ్వత శాంతి ఇంకా సాధించవలసి వుంది. మా ప్రెసిడెంట్ గారు ఆ రోజు చంద్రబాబు నాయుడు గారికి ఈ విషయం చెప్పారు. కారణాలు తెలియవు కాని అది అప్పుడు కుదరలేదు. కాని మేము వచ్చాక ఒక లెవెల్ ముందుకెళ్లి చర్చలు జరిపి వారి సమస్యలను విని వాటిని తీర్చే కార్యక్రమ ం చేశాము. అధ్యక్షా, ఎక్స్‌ట్రీమిస్ట్స్ అఫెక్టెడ్ ప్రాంతాలలోని రిమోట్ ఏరియాస్‌లో నివసిస్తూ వున్న అన్ని విధాలా వెనుకబడివున్న ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు క్రియేట్ చేయగలిగితే.... if we can show them a way out, things would improve. అందుకే, వారి అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలు చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈరోజున జిల్లా కలెక్టర్, ఎస్.పి లాంటి జిల్లా అధికారులు ఎక్స్‌ట్రీమిస్ట్ అఫెక్టెడ్ ఏరియాస్‌కు వెళ్లి యూత్‌ను ఐడెంటిఫై చేసి వారికి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ లేదా ప్రైవేట్ ఎంప్లాయ్‌మెంట్ కల్పించడానికి జిల్లా కేంద్రాలకు తీసుకొచ్చి వారికిడ్రైవర్స్‌గా, ప్లంబర్స్‌గా, ఎలక్ట్రీషియన్స్‌గా ఉపాధి కల్పించేందుకుఅవసరమైన ట్రెయినింగ్ ఇచ్చే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

అధ్యక్షా, ఎక్కడైనా ఇటువంటి ప్రయత్నం జరిగిందా? జిల్లా అధికారులు పోయి ప్రైవేట్ ఎంప్లాయిమెంట్ మేము ఏర్పాటు చేస్తామని చెప్పి బాయ్స్‌ను, గర్ల్స్‌ను, జిల్లా కేంద్రాలకు తీసుకొచ్చి, ట్రెయినింగ్ ఇచ్చే కార్యక్రమాలను చేస్తున్నాము. అదే విధంగా, ల్యాండ్‌కు సంబంధించి ఎక్కడెక్కడైతే 1/70కి ఏ విధమైన ఇబ్బంది లేకుండా గిరిజన ప్రాంతాలలోని రిమోట్ ఏరియాస్‌లో ల్యాండ్ ఇచ్చే కార్యక్రమాన్ని ఇంప్లిమెంట్ చేస్తూ గత జనవరి 26న లక్షా యాభై అయిదు ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఇందులో సగం భూమి extremists affected areasలోనే ఇచ్చాము. భూమి అభివృద్ధి కోసం ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుంది. ఈ కార్యక్రమాలకు సంబంధించి భూములను సేద్య యోగ్యం చెయ్యడం కోసం లిఫ్ట్ ఇరిగేషన్

కార్యక్రమాలు చేస్తున్నాము. ప్రాజెక్టులు కట్టే ప్రయత్నాలు చేస్తున్నాము. ఈ విధంగా over all development చేసే ప్రయత్నాలు చేస్తున్నాము. అల్టిమేట్‌గా వారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా extremistsతో ఇంతకు ముందు చర్చలు జరపడం జరిగింది. మళ్లీ చర్చలకు రెండవ సారి రమ్మని చెప్పాము. మొన్న జరిగిన చర్చలలో వారు చెప్పిన సమస్యలను తీర్చడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన విషయాలను వివరించడానికి అదే విధంగా ఇంకా కొత్త సమస్యలు ఉంటేకూడా వాటిని కూడా చర్చించడానికి అదే విధంగా వారికి వ్యక్తిగత సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా చెప్పమని చెప్పడం జరిగింది. We will sort them out. But they will have to discuss laying down arms. That is also very important. Ultimately at the end of the day, permanent peace can only be established if private individuals or private groups do not carry weapons. అధ్యక్షా, మీరు వెపన్స్ కారీ అవుట్ చేస్తే, మీ పేరు చెప్పి ఇంకొకరు వెపన్స్ క్యారీ అవుట్ చేసే ప్రమాదం ఉంది. ఈ విధంగా ఎగ్జార్షన్, లేకపోతే ఫారెస్ట్ స్వీపింగ్ చేస్తూ ఇన్‌ఫార్మర్స్ అనే పేరు చెప్పి అమాయకులను చంపివేయడం న్యాయం కాదు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదు. అందువల్ల extremists వారి దగ్గరున్న ఆయుధాలతో ఇన్‌ఫార్మర్లని చెప్పి వారిని చంపే అధికారం లేదు. అదేవిధంగా పోలీసులకు కూడా ఎన్‌కౌంటర్ల పేరుతో ఫాల్స్ ఎన్‌కౌంటర్ చెయ్యడానికి వీలు లేదు. We are very clear on that. అడవిలోకి వెళ్లినప్పుడు అవతల ఒక extremist ఉన్నప్పుడు ఆత్మరక్షణ కోసం ఎవరు ముందు కాల్పులు జరపాలనే ప్రశ్న వచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు కాల్పులు జరపకుండా అరెస్ట్ చేసి model policing చేసే కార్యక్రమం చేద్దామని ఆ విధంగా లా అండ్ ఆర్డర్‌ను చక్కగా మెయిన్‌టెయిన్ చేయడం మీ విధి అని, అది మరవద్దని వారికి చెప్పడం జరిగింది.

మ.2.20

విశాఖపట్నం జిల్లాలో ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇద్దరు మావోయిస్టులు చనిపోవడం జరిగింది. మరొక ఇద్దరిని అరెస్ట్ చేయడం జరిగింది. బోలెడంత మెటీరియల్, బోలెడన్ని వెపన్స్ దొరకడం జరిగింది. అంతకు ముందు మూడు నాలుగు ఎన్‌కౌంటర్లు జరిగితే exchange of fire జరిగింది, కొన్ని చోట్ల అరెస్టులు జరిగాయి, కొన్ని చోట్ల అరెస్టులు జరగలేదు. It all shows that we are clear. We are absolutely sincere. We want the swayed extremist brothers to come for talks. వారిని చర్చలకు రమ్మనమని చెప్పండి. ఈ హౌస్ ద్వారా, మీ అందరి ద్వారా I do want to appeal. ఏ ఒక్కరు తుపాకులు పట్టుకుని తప్పు చేసినా చూస్తూ ఊర్కోవడానికి మాకు అవకాశం లేదు. I do take this opportunity to again invite them for talks. But of course they will also have to discuss laying down of arms.

గౌరవ కమ్యూనిస్ట్ నాయకులు కొంతమంది మాట్లాడుతూ, మీకు control over administration ఇంకా రాలేదు , తొమ్మిది మాసాలైనా, మరో తొమ్మిది మాసాలైనా, పద్దెనిమిది మాసాలైనా అడ్మినిస్ట్రేషన్‌ను కంట్రోల్ చేయడానికి కొంచెం ప్రయత్నం చేయండి, మీ చిత్తశుద్ధి మీద మాకు ఎటువంటి శంక గాని, అనుమానం గాని లేదు. కాని మీకు ఇంకా అడ్మినిస్ట్రేషన్ మీద కంట్రోల్ రాలేదు, "You have not come to grips over administration" అని అంటున్నారు. Unfortunately we are not a regional party. We want the system to work. We want the mechanism to work. ఇంతకు ముందు పరిస్థితి మీకు తెలుసు . ఒక హీరో వుంటే మిగిలిన వారందరూ జీరోగా వుండేవారు. ఆ విధంగా ఉండడానికి we are not for it. ఎవరు చేయవలసిన పనులు వాళ్లే చేయాలి. ముఖ్యమంత్రి చేయవలసిన పని ముఖ్యమంత్రే చేయాలి, మంత్రులు చేయవలసిన పనులు మంత్రులే చేయాలి. చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు వాళ్ల పనులు వాళ్లే చేయాలి. డైరెక్టర్స్, జిల్లా ఆఫీసర్స్ ఎవరైనా సరే ఎవరి పనులు వాళ్లే చేయాలి. ఎవరు చేయవల

సిన పనులు వాళ్లే చేయాలి. ఎక్కడ పడితే అక్కడ ఎకౌంటబిలిటీ రావాలి. అంతకు ముందున్న సిస్టం నుంచి మారడానికి కొంత టైము పడుతుంది. అంతకు ముందున్న ముఖ్యమంత్రిగారు తనే నేరుగా ఎంఆర్ఓ తో మాట్లాడేవారు, సబ్ ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడే వారు. ఆవిధమైన కార్యక్రమాలు మేము చేయడం లేదు. The system will have to work. The system will have to sustain. ఎక్కడైనా ఏ తప్పులైనా జరిగితే వాటిని ప్రాపర్‌గా సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఈ సిస్టం ను సరిగా, సక్రమంగా నడపడానికి మేము చేసే ప్రయత్నం మేము చేస్తున్నాం . ఏదైనా తప్పు జరిగితే, దానిగురించి వార్తా పత్రికలలో, ఏ పత్రికలో వచ్చినా సరే we are getting it enquired. Departmental enquiry చేస్తున్నాం . వీలుంటే rebuttals ఇస్తున్నాం, రీబటల్స్‌చేసే పరిస్థితి పెద్దగా రాదు, అది మీకు కూడా తెలుసు . కాని డిపార్టుమెంటులో ఎక్కడైనా తప్పుంటే without shirking our responsibility we are trying to look into that. We will enquire properly. తప్పు చేసిన వారు ఎంత పెద్ద వారైనా సరే, తప్పు చేసినట్లు రుజువైతే చర్యలు తీసుకుంటున్నాం . నాకు తెలిసి గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ఐఏఎస్ ఆఫీసర్స్ సస్పెండ్ అయిన పరిస్థితులను చూడ లేదు. I have not come across. I have not heard of it. మేము ఐఏఎస్ ఆఫీసర్స్‌ను కూడా సస్పెండ్ చేశాం . మా పేషీ ఎవరైనా తప్పులు చేస్తున్నట్లు మా దృష్టికి వస్తే వారిని ఐడెంటిఫై చేసి మార్చుకుంటున్నాం . We are totally open. We are totally transparent . We are not having any kind of self-interest. చిత్తశుద్ధితో మేము పని చేస్తున్నాం . అడ్మినిస్ట్రేషన్ స్ట్రీమ్‌లైన్ కావడానికి, మేము అనుకుంటున్న ప్రయత్నాలు ఫలప్రదం కావడానికి కొన్ని చిన్నచిన్న అడ్మినిస్ట్రేటివ్ ప్రాబ్లమ్స్ వున్నాయి. For example, Right to Information Act ను తీసుకరావాలని చాలా గట్టిగా అనుకున్నాం . నిజానికి రోశయ్యగారు పోయిన జూలై మాసంలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఈ చట్టాన్ని వెంటనే తీసుకొస్తామని కూడా ఎనౌన్స్ చేశారు. Already Government of India passed a Bill. అది యాక్ట్ కూడా అయింది. అయితే దానికి సంబంధించిన రూల్స్, గజిట్ నోటిఫికేషన్ రాలేదు. రూల్స్, గజిట్ నోటిఫికేషన్ కు సంబంధించిన కార్యక్రమాన్ని వెంటనే చేస్తామని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అంటోంది. Government of India passచేయకముందే కర్ణాటకలో, మన రాష్ట్రంలో Right to Information కావాలని కోరడం జరిగింది. నేనైతే ఈ మధ్యకాలంలో మా ఆఫీసర్స్‌తో, చీఫ్ సెక్రటరీతో మాట్లాడడం జరిగింది. Right to Information Bill is a very very credible thing. ఏ ఒక్క ఆఫీసర్ ఏ పని చేసినా, ఆ పనికి సంబంధించిన ఫైల్ మూవ్‌మెంట్ ఏమిటి, ఆ ఫైళ్లో వారు ఏవిధమైన నోటింగ్ ఇచ్చారనే విషయాన్ని తెలుసుకోవడానికి అవకాశం వుంటుంది. నేనైతే మా చీఫ్ సెక్రటరీ గారిని ఆదేశించిందేమంటే రైట్ టు ఇన్ఫర్మేషన్‌కు సంబంధించి రూల్స్ ఒకవేళ గజిట్‌లో నోటిఫై కాకపోయినా ఆ రూల్స్ ఏమిటన్నది మనకు అన్‌అఫీషియల్‌గా తెలుసు కాబట్టి గవర్నమెంటు ఏదైనా మెమో ఇష్యూ చేసి అఫీషియల్‌గా రూల్స్ వచ్చేవరకు మనంతకు మనం ఇంప్లిమెంటు చేసుకోవడానికి అవకాశం ఉందేమో చూడమని చెప్పాను, అది కూడా ప్రయత్నం చేస్తున్నాం . We are very eagre about it. We want to give the best of the Government. ఈ హౌస్‌ను కోరేదొక్కటే. With all sincerity we want to give a credible Government. మామీద పర్సనల్‌గా ఏ ఒక్కరికీ కూడా కోపం ఉండడానికి అవకాశం లేదు, ఉండకూడదు కూడా. అదేమో నాకు తెలియదు గాని పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేసిన పెద్ద మనిషి గవర్నర్స్ ప్రసంగం రోజు కనీస మర్యాద కూడా పాటించలేదు. నాకు చాలా బాధ అనిపించింది. తొమ్మిది మాసాల క్రితం జరిగిన ఎన్నికలలో ఈ రాష్ట్ర ప్రజలు చాలా తప్పు చేశారు, ఎంత తొందరగా వీలుంటే అంత తొందరగా మళ్లీ అధికారంలోకి రావాలని ఎన్నెన్ని రకాలుగా తప్పులు చేయడానికి వీలుందో అన్ని రకాలుగా వాళ్లు తప్పులు చేస్తున్నారు. ఆఖరికి పర్సనల్ అలిగేషన్స్ చేయడం, character assassination కు పాల్పడుతున్నారు. అవతలివాళ్లు ఏమనుకుంటారనే అలోచన చేయని పరిస్థితుల్లో వున్నారు. ఈ బడ్జెటు

సమావేశాల మొదటి రోజున గవర్నర్స్ అడ్రస్‌కు ముందు నేను ఆనవాయితీగా ఫ్లోర్ లీడర్స్ అందరి దగ్గరికి వెళ్లి నమస్కారం చేసి, విష్ చేస్తూ ప్రతిపక్షనాయకుల దగ్గరకు కూడా పోయి చెయ్యి కలపాలని ప్రయత్నం చేస్తే ఆయన నా చెయ్యి తీసుకోలేదు, షేక్ హ్యాండ్ ఇవ్వలేదు.(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అని గట్టిగా అరిచారు). కనీస మర్యాదలు, కనీస గౌరవాలు ఉండాలని లేదా? ఆయనగారు నాకు ఎందుకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదో నాకు తెలియదు. నా చెయ్యి పట్టుకుంటే ఆయనకేమైనా ఇబ్బంది ఉంటుందని అనుకున్నాడో ఏమో తెలియదు. కాని ఇది పద్ధతి కాదు. Let us raise above some levels. After all, politics are not permanent. We are not permanent. Governments are not permanent. We come and we go. కాకిలా కలకాలం బతకాలని లేదు, ఎల్లకాలం అధికారంలో ఉండాలనీ లేదు. కాని అధికారంలో ఉన్న కాలంలో ప్రజలకు మనం ఏవిధమైన మేళ్లు చేయగలమో ఆలోచించాలి. Have we made a mark in administration? Have we made a mark in the livelihood of the people, the poorest of the poor, who are craving for indulgence and who are asking for our support? Are we able to do that? If we can do that, if not 100%, at least 70% or 80%-- అధ్యక్షా, మనం జీవితాన్ని సార్థకం చేసుకుందామని అనుకుందాం . అటువంటి మంచి రోజులకోసం let us all work together. ఈవి ధమైన ఆలోచనతో let us give thanks to the Governor for the best of his Address he has given to us.

Thank you very much Sir.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇందులో అమెండ్‌మెంట్స్ వున్నాయి సార్. నిన్న ప్రతిపక్షం వైపు నుంచి, మా వైపు నుంచి అనేక అంశాలకు సంబంధించి అడిగిన వాటికి ముఖ్యమంత్రిగారు వివరంగా తెలియజే సినప్పటికీ కూడా శాసనకర్తల పదజాలాల మీద పట్టుబట్టి ప్రధాన ప్రతిపక్షం బయటికి వెళ్లిపోయింది. సరే, ఏదేమైనా రైతులకు సంబంధించి న ఆత్మ హత్యల విషయంలో ప్రధాన ప్రతిపక్షం తన వంతు బాధ్యతను మరచి పోయి –గురివింద తాను మొత్తం ఎర్రగా వున్నాను, తనకు నలుపు లేదన్నట్లుగా– మాట్లాడారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చాలా సమయం తీసుకుని మాట్లాడినా మేము కోరేదేమంటే రైతుల ఆత్మహత్యలకు సంబంధించి జయతీఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తే వాళ్లు రిపోర్టు కూడా ఇచ్చారు. ఆ రిపోర్టుకు సంబంధించిన అనేక అంశాలు పత్రికలలో ప్రచురించబడ్డాయి. ఆ రిపోర్టును సభ ముందుంచి చర్చించడానికి ప్రభుత్వం ముందుకు రావాలి. సరళీకరణ, సంస్కరణల పుణ్యమా అని, గత పాలకుల పుణ్యమా అని ఈ రైతుల ఆత్మ హత్యలు జరుగుతున్నాయనే విషయాన్ని రిపోర్టులో చెప్పడం జరిగింది.

మ.2.30

దీని మీద ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా? ఏ రకమైన ఆలోచన ఉంది? వ్యవసాయాధారితమైన ప్రత్తి పంటలు, నిమ్మ, బత్తాయి వంటి పంటలకు సంబందించి ప్రాసెసింగ్ యూనిట్సు ఏర్పాటు చేస్తే , రైతులకు కొంచెం ఉపయోగం జరుగుతుంది. ప్రభుత్వం దానికేమైనా చేస్తుందా? ఉచిత విద్యుత్‌కు సంబంధించి ఒక రాజకీయమైన అంశంగా తీసుకొని పది శాతం కోసమని కాకుండా చేస్తే బాగుంటుంది. మోటార్సు మార్చడానికి రైతులకు చాలా ఇబ్బంది ఉంటుంది. రైతులకు ఇచ్చే టు స్పెల్స్ కరెంటుకు సంబందించి, మెట్ట పంటలు వేసుకున్న చిన్న రైతులు పగలు ఇచ్చే మూడున్నర గంటల కరెంటును మాత్రమే వాడుకోగలుగుతున్నారు. వారు రాత్రి పూట ఇచ్చే మూడున్నర గంటల కరెంటును వాడుకోవడానికి ఇబ్బంది అవుతుంది. దాని విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తుందో తెలపాలని కోరుతున్నాను. వైద్యంతో కునారిల్లుతున్న పేదలు ప్రత్యేకంగా

ఎస్సి, ఎస్టి, మైనారిటీ, బడుగు వర్గాల వారికి నిజాం ఆసుపత్రి ఒక ఆస్తి. అది పసిపిల్లలకు సంబందించిన స్కీము లాంటిది. గుండె రోగులకు సంబంధించి తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారి కోసం ఏమైనా చేస్తారా? సిఎమ్ఆర్ ఎఫ్‌లో ఇచ్చినా ఆపరేషన్సు కాక నా నియోజక వర్గంలో మంగాపురంలో చాలా మంది ఉన్నారు. అటువంటి వారిని ఆదుకోవడానికి ఏమైనా చేస్తారా? 1987కు పూర్వం ప్రభుత్వం ఆసుపత్రులలో నియమించిన డాక్టర్సు కొంతమంది బయటకు వెళ్లారు. కొంతమంది రిటైర్ అయ్యారు. కొంతమంది మాత్రమే పని చేస్తున్నారు. ఆ తరువాత ఎన్ని నోటిఫికేషన్సు ఇచ్చినా, డాక్టర్సు పోస్టులు ఫిలప్ కావడం లేదు. ఫిలప్ అయినా ఎవరూ ఉండడం లేదు. దానికి కారణం పరిశీలిస్తారా? దానికి సంబంధించి ఆల్ పార్టీ కమిటీతో ఆలోచిస్తారా? సూపర్ స్పెషాలిటీ డి.ఎమ్. కోర్సులకు సంబంధించి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి చదువుకొని బయటకు వెళుతున్నారు. వారు ఒక సంవత్సరం అయినా పేదలకు వైద్యం చేసేలా చూస్తారా, లేదా? వైదో నారాయణో హరి అని అన్నారు. మీరు వైద్య వృత్తి నుండి వచ్చిన వారే కాబట్టి దాని మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

610 జి.ఒ. గిర్‌గ్లానీ కమీషన్ అనేక రకాలుగా చెప్పింది. దాని గురించి ఏ విధంగా ప్రయత్నం చేస్తారు? వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి విశ్లేషణ కోసం, సెఫ్, సిఎమ్ఎస్ తప్ప ప్రభుత్వం వైపు నుండి నిర్ధారించి పరిశీలించే కమిటీలు లేవు. దానికి హై పవర్ కమిటి వేసి ర్యాంకింగ్ తీసుకొని దాని ప్రకారం డబ్బు ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తారా? 73, 74 వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు కావాలి. వెలుగులాంటి కార్యక్రమాలు గ్రామ పంచాయితీలకు , స్థానిక సంస్థలకు లేకుండా పోయాయి. రాజీవ్ గాంధీగారి మీద భక్తితో దీనిని మార్చడానికి ఎంత కాలంలో చేస్తారు? వ్యవసాయ కార్మికులకు సంబంధించి అర్హులైన వారికి పెన్షన్సు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఎస్సి, ఎస్టిలు ఎక్కువ మంది ఉన్నారు. కాబట్టి ఇయర్‌మార్క్‌డ్ ఫండ్సుకు సంబంధించి ప్రధానమంత్రిగారు ప్లానింగ్ కమీషన్ మెంబర్‌గా ఉన్నప్పుడు చెప్పారు. దానిని అమలు చేస్తారా? చేతి వృత్తుల పని వారికి సంబంధించి గత ప్రభుత్వం మొండి చేయి చూపించింది. వృత్తులను అన్నిటిని నాశనం చేసింది. వీరికి పెన్షన్సు, ఇళ్ల స్థలాల విషయంలో ఏమైనా చేస్తారా? 60 లక్షల ఎకరాల భూమికి సంబంధించి హై పవర్ కమిటీ పెట్టి భూమి పంపకం ఏమైనా చేస్తారా? ఇప్పుడున్న పరిస్థితులలో నక్సలైట్లు ఒక వైపు చర్చలు అంటున్నారు. మనం చర్చలు, చర్చలు అని అంటున్నాము. వారు రెండు రకాలుగా ఆయుధాలని ప్రభుత్వం వైపు నుంచి , చర్చలు కావాలని నక్సలైట్ల వైపు నుండి చూస్తున్నాము. అనవసరమైన అడ్వాంటేజెస్ తీసుకోకుండా గ్రే హౌండ్స్, కూంబింగ్ ఆపరేషన్స్, ఎన్‌కౌంటర్సు, మరొక వైపు ఇన్‌ఫార్మర్స్ అని వారికి అడ్డం ఉన్నారని చెప్పి హత్యలు . వీటి వల్ల ప్రజలు సతమతమవుతున్నారు. దీని మీద ప్రభుత్వం ఒక కట్టుదిట్టమైన ఆలోచన చేసి దానికి అనుసరణీయమైన పద్ధతులలో ఏదో ఒకటి చేయాలి. గవర్నర్ గారి ప్రసంగంలో ఒక మాట వచ్చింది. దీనిని అర్థం చేసుకోవాలి. నక్సలైట్ల తలలకు వెల కట్టారు. ఈ తల పట్టిస్తే ఇన్ని లక్షలని అన్నారు. ఈ రకమైన దానికి సంబంధించి స్వాతంత్ర్య పెన్షన్ తీసుకున్న వారు, తామ్ర పత్రాలు తీసుకున్నవారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణా సాయుధ పోరాటం చేసిన దానికి సంబంధించి ఒక రకమైన పోలిక ఉంటే ఏ విషయానికి ఏరకమైన అర్థం చేసుకుంటున్నారో తెలియచేయాలి. గ్రామ సేవకులు, అంగన్‌వాడీలు, మహిళా ప్రాంగణాలలో పని చేసే వారు, స్వీపర్లకు ఇతర ఉద్యోగస్తులకు జీతాలు లేవు. వారికి మూడు లేక ఆరు నెలలకొకసారి జీతం వస్తుంది. వారిని ఎలా ఆదుకుంటారు? రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి డబ్బుతో సంబంధం లేని సమస్యలను ఆలోచిస్తారా? ఫైనల్‌గా గ్యాస్ కంపెనీలకు సంబంధించి మరల ఒక సంవత్సరం పర్మిషన్ ఇచ్చారు. గ్యాస్ లేకున్నా గ్యాస్ ఉండదని గెయిల్, కేంద్రం చెబుతుంది. వీరు వెయ్యి కోట్ల వరకు నిర్మాణం చేస్తే నష్టం వచ్చేట్టు ఉంది. వీటి విషయంలో

పునరాలోచిస్తారా? పిపిఎల రివ్యూకు సంబంధించి రు.500 కోట్లు ఉంటుందని అన్నారు. దాని గురించి ఆలోచిస్తారా? దాని గురించి ప్రభుత్వం వైపు నుండి స్పష్టమైన సమాధానం కావాలి. 18 సవరణలు ఇచ్చాము. ప్రత్యేకంగా జయంతి ఘోష్ కమీషన్, ఆస్తులు, అప్పుల విషయంలో 18 సవరణల మా వైపు నుండి ప్రతిపాదనలు ఇచ్చాము. వాటికి సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దాదాపు సా.2.30 దాటిపోయింది. నేను నర్సింహయ్యగారిని, మిగిలిన స్నేహితులకు తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సుదీర్ఘమైన వివరణాత్మకమైన ప్రసంగం చేశారు. చాలా సమస్యలపై మనకున్న సందేహాలను తీర్చారు. ఇచ్చిన సవరణలను విత్‌డ్రా చేయమని కోరుతున్నాను. దానికంటే ముందుగా ఈ రోజు సభలో ప్రధాన ప్రతిపక్షం లేకుండా ముఖ్యమంత్రిగారు ప్రసంగం చేయవలసి రావడం మాకెవరికీ సంతోషాన్ని కలిగించేది కాదు. జరిగిన పరిస్థితి చూసి సభను ఒక పద్ధతిలోకి తీసుకురాకపోతే గత్యంతరం లేని పరిస్థితిలో సస్పెన్షన్‌కు తమ అనుమతితో మూవ్ చేయడం జరిగింది. ఆ సస్పెన్షన్‌ను విత్‌డ్రా చేయడానికి ఒక తీర్మానం పెట్టాలని అనుకుంటున్నాను.

Sir, I beg to move:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, this House resolves to terminate the suspension of the following Telugu Desam members (except Dr.N.Janardhan Reddy):

Sri N. Amarnath Reddy
Smt Padala Aruna
Sri K. Atchan Naidu
Sri Babu Ramesh
Sri Karanam Balarama Krishna Murthy
Sri R.P. Bhanjdev
Sri E. Dayakar Rao
Sri T. Devender Goud
Sri B.C. Govindappa
Sri K. Harishwar Reddy
Smt G. Jayalakshmamma
Sri P. Jaya Prakash
Sri K. Jogulu
Sri K. Kalavenkat Rao
Sri P. Kesav
Smt L. Lalitha Kumari
Sri A.S. Manohar
Sri S. Maruthi
Sri K. Mohan Rao
Sri V. Narendra Reddy
Sri D. Narendra Kumar
Sri Ch. Rajeswara Rao
Sri Y. Ramakrishnudu
Sri P. Ranganayakulu
Sri Kothapalli Subbarayudu
Kum. P. Sujatha
Sri G.S.S. Shivaji
Smt A. Uma Madhava Reddy

Sri Devineni Uma Maheshwar Rao"

SRI AKBARUDDIN OWISI: It is a very good gesture from the Treasury Benches. Sir, I suggest to you that if the clarifications are taken up tomorrow, the main opposition can also take part and it will be a more healthy practice. They could also take an opportunity. I am making this request for your consideration.

శ్రీ కె.రోశయ్య:మనం టెక్నికల్‌గా రూల్సు ప్రకారం ఈ రోజు వోటింగ్ అయిపోయాక, మరల ఈ రోజు బడ్జెట్ మీద చర్చ మొదలు పెట్టాలి. కాబట్టి దయచేసి అందరూ కోపరేట్ చేయండి. బడ్జెట్ మీద దాదాపు అందరూ మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ఆ సందర్భంలో ముఖ్యమంత్రిగారు చేసిన ప్రసంగానికి సంబంధించి మీరు మీ భావాలను వ్యక్తం చేయవచ్చు. వారికి సందేహాలుంటే తీర్చుకోవడానికి ప్రయత్నం చేయవచ్చు. అందువల్ల మేము కోరేది దన్యవాదాలు తెలిపే తీర్మానానికి సంబంధించినంత వరకు వితౌట్ ఫర్‌దర్ డిలే శాసనసభ ఆమోదం చేసుకోవాలి.

మ.2.40

దాని తరువాత సార్ ఇప్పటికే నిన్న బడ్జెట్ ప్రసంగము మీద ఒక రోజు అయినా కలిసి రావాలి. నిన్న ఒక రోజు రాలేదు. ఇవాళన్నా, ఈ రోజు రావాలని మీకందరకూ తెలుసు. టెక్నికల్‌గా జనరల్ బడ్జెట్ పైన ఆరు రోజులు, డిమాండ్స్ మీద పదిహేను రోజులు, ఇవన్నీ కూడా రాజ్యాంగరీత్యా జరుగవలసిన చర్చలు. వీటికి కామాలు, ఫుల్‌స్టాప్‌లు, మినహాయింపులు, మార్పులకు, చేర్పులకు గాని అవకాశం లేదు. Let us be governed by these procedures. Proceduresను దృష్టిలో పెట్టుకొని please cooperate.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఇప్పుడు రోశయ్య గారు ప్రవేశపెట్టిన తీర్మానం చాలా సబబుగా వుంది. ఒకవేళ యన్. జనార్ధన రెడ్డి గారిలో మానసికంగా మార్పు వస్తే, ఆయనకు వస్తే, ఆయనను కూడా మన్నిస్తే మంచిది. ఆయనలో కూడా రియలైజేషన్ వస్తే మంచిది. ఎవరికైనా రియలైజేషన్ వస్తే, ఆలోచిస్తే మంచిదని నా అభిప్రాయం.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, మిత్రులు జనార్ధనరెడ్డి గారు మీద ఎవరికీ కూడా వ్యక్తిగత కోపం, తాపం గాని, ఏ రకమైన భావన లేదు. దయచేసి మీరు గుర్తుపెట్టుకోండి. శాసన సభను అంత దారుణంగా కించపరచే భాషను వాడాడు ఒకటి. మిత్రులు కిషన్ రెడ్డి గారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. ఆయన వరకు అట్లాగే వుంచండి, మిగతా వారి పైన తీసి వేయండని అంటే వేరే ఉద్దేశ్యము కాదు. కిషన్ రెడ్డి గారి ఉద్దేశ్యము ఏమంటే వారు చేసిన కామెంట్ జుగుప్సాకరముగా వుంది. సవ్యంగా లేదు అనే భావనతోనే కాని అంతకంటే వేరే కాదు. నేను ఏమంటున్నానంటే వెంకట రెడ్డి గారు ఒక మాట చెప్పారు. ఆయనకు మానసికంగా ఏదైనా మార్పు వస్తే మీ అందరి ఆలోచన ప్రకారం మీరు ఏమి నిర్ణయిస్తే ఆ నిర్ణయం చేద్దాము. కాని అసలు లేకుండా వారు అడిగినా, లేచి slip of the tongue అని ఒక్క మాట అనవయ్యా అని అన్నారు. మేము అపాలజీ కూడా చెప్పమని అనలేదు. I am sorry అని ఒక్క మాట అనవయ్యా అంటే పాపం ఆయన ఒకసారి లేస్తాడనుకున్నాను, కాని చొక్కాలు పట్టుకొని కూర్చోబెట్టారు. ఏమి చేస్తాము? కనుక అలాంటి మార్పు వస్తే ఆ తరువాత ఆలోచిద్దాము. ఇప్పటి వరకు మిగతా వారందరి పైనా మనం ఏదైతే సస్పెన్షన్ చేస్తూ తీర్మానం చేశామో దానిని రివోక్ చేస్తున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, యన్. జనార్ధన రెడ్డి గారు కూడా ఉదయం వారు ఉపయోగించిన భాష తొందరపాటు వల్లనో, పొరపాటు వలననో గాని దాని విషయంలో పశ్చాత్తాపం చెంది రెండవసారి మాట్లాడడం కోసం ప్రయత్నం చేశారు. నేను పక్కనే వున్నాను. స్పీకర్ గారికి కూడా తెలుసు. కాబట్టి దయచేసి వారు అవసరమయితే స్పీకర్ గారి దగ్గరకు వెళ్లి వారు చెబుతారు. ఈ ఇష్యూ పైన వారు స్పీకరు గారి దగ్గరకు వెళ్లి చెప్పడానికి సిద్ధముగా వున్నారు. మీకు చెప్పమంటే మీకు చెబుతారు. వాళ్లకు చెప్పమంటే వాళ్లకు చెబుతారు.

శ్రీ కె. రోశయ్య : వారు స్పీకరు గారి ద్వారా తమరికి తెలియపరచేదేమంటే వారికి ఆలోచన కలిగి స్పీకరు గారిని కలిసి చెప్పమంటే, స్పీకరు గారు నాకు అనుమతినిస్తే వెంటనే రిజల్యూషన్ మూవ్ చేస్తాము. వారి మీద కూడా కోపం లేదు. ఏముంది ఇందులో కోపం. వారు స్పీకరు గారిని కలిసి ఆయనను పశ్చాత్తాపం చెప్పమనండి లేదా ఏమి మాట్లాడుతారో మాట్లాడమనండి. స్పీకరు గారు నాకు ఆదేశం ఇస్తే ఆ రకంగా చేద్దాము.

MR. SPEAKER: The resolution is before the House. The question is:

"That under sub-rule (2) of rule 300 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, this House resolves to terminate the suspension of the following Telugu Desam members (except Dr.N.Janardhan Reddy):

Sri N. Amarnath Reddy
Smt Padala Aruna
Sri K. Atchan Naidu
Sri Babu Ramesh
Sri Karanam Balarama Krishna Murthy
Sri R.P. Bhanjdev
Sri E. Dayakar Rao
Sri T. Devender Goud
Sri B.C. Govindappa
Sri K. Harishwar Reddy
Smt G. Jayalakshmamma
Sri P. Jaya Prakash
Sri K. Jogulu
Sri K. Kalavenkat Rao
Sri P. Kesav
Smt L. Lalitha Kumari
Sri A.S. Manohar
Sri S. Maruthi
Sri K. Mohan Rao
Sri V. Narendra Reddy
Sri D. Narendra Kumar
Sri Ch. Rajeswara Rao
Sri Y. Ramakrishnudu
Sri P. Ranganayakulu
Sri Kothapalli Subbarayudu
Kum. P. Sujatha
Sri G.S.S. Shivaji
Smt A. Uma Madhava Reddy
Sri Devineni Uma Maheshwar Rao"

(Pause)

The motion was adopted and the suspension was revoked.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సుదీర్ఘముగా, దాదాపు మూడు గంటల పాటు ప్రత్యుత్తరం చేసిన తరువాత ప్రధానంగా మా పార్టీ తరపున మేము అభిప్రాయపడేది ఏమిటంటే ఆస్తులు 63 శాతం తగ్గిపోయినవి, అప్పులు నూరు శాతం పెరిగిపోయినవి. దీనికి సంబంధించి ఈ ప్రభుత్వం భవిష్యత్తులో మరలా అప్పులు తీసుకుంటే అప్పులు పెరిగిపోయి, ఆస్తులు తగ్గిపోయే ప్రమాదం వుంది. అయితే ఇక్కడ పన్నుల ఎగవేతకు సంబంధించి చాలామంది సంపన్న వర్గాల వారు దొంగ వ్యాపారం చేసి, లేక ఇన్‌డైరెక్ట్ పద్ధతులలో పన్నుల ఎగవేత జరుగుతుంది. దాని పైన చర్యలు తీసుకొని వీలైనంతగా ప్రభుత్వ ఆదాయమును పెంచడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని చెప్పి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే జయంత్ ఘోష్ రిపోర్టును శాసనసభలో పెట్టడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరము వుండవలసిన అవసరం లేదు. డిశెంబరులో వచ్చింది కాబట్టి వెంటనే పెట్టడానికి ఇక్కడ ప్రకటిస్తే మంచిదని అభిప్రాయపడుతున్నాను. స్థానిక సంస్థలకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ఇస్తారా, లేదా అనే విషయం గురించి నిన్ననే చెప్పాము. వారికి 29 అంశాలు ఇచ్చాము. వారి సుదీర్ఘ ప్రత్యుత్తరంలో క్లారిటీ రాలేదు. పవర్ ప్రాజెక్టుల అగ్రిమెంట్‌లకు సంబంధించి గతంలో కూడా హామీ ఇచ్చారు. మధ్యలో అడిగినప్పుడు కూడా ఒకసారి సమీక్షిస్తామని అన్నారు. పవర్ ప్రాజెక్టుల అగ్రిమెంట్‌ను సమీక్షించడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం ఉపయోగించుకోడానికి లేదా పేద వర్గాలకు ఉచిత విద్యుత్‌కు తోడ్పడడానికి ఉపయోగపడుతుంది. వాటి పైన సమీక్ష చేస్తే బాగుంటుందని తమ ద్వారా నేను కోరుతున్నాను. నేను చాలా స్పష్టంగా మా అభిప్రాయమును వ్యక్తం చేశాము. 1973వ భూసంస్కరణల చట్టము ఏ శాసన సభలో ఆమోదించబడింది? దాని వెలుతురులో సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇచ్చింది. తెల్ల కాగితం పైన రాసుకున్నవి చెల్లవని తీర్పు ఇచ్చింది. దానిని చట్టముగా తీసుకొని రావడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు వుండవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం భూములు పంచడానికి సిద్ధముగా వున్నదని ప్రకటించారు కాబట్టి దాని పైన కూడా క్లారిఫికేషన్ ఇస్తే మంచిదని చెప్పి నేను అభిప్రాయపడుతున్నాను. 610 జీవో అమలుకు సంబంధించి గిర్‌గ్లానీ రిపోర్టు నిన్న పెట్టారు. దాని పైన ప్రభుత్వ క్లారిటీ వుంటే బాగుంటుంది. తెలంగాణాకు ఒక ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని నేను మొదటి నుండీ చెబుతున్నాను. అలాగే డెవలప్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఈ రకమైన పద్ధతులలో ప్రభుత్వం ఆలోచన చేయాలని, ప్రధానంగా మన రాష్ట్రంలో వున్న ప్రభుత్వ రంగ సంస్థలు అయిన సింగరేణి, ఆర్‌టిసి., ఈ రెండు సంస్థలను కాపాడడానికి మనం ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. అక్కడ వున్న కార్మికులు అందరూ కూడా భవిష్యత్తు ఏమిటని ఆందోళన చేస్తున్నారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించడానికి ప్రభుత్వం వైపు నుండి కూడా గవర్నర్ ప్రసంగము ద్వారా ఏదైనా క్లారిటీ ఇవ్వాలని చెప్పి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you I would like to congratulate the Hon'ble Chief Minister firstly for his lengthy and lovely speech for 3 ½ hours. But there is only one word about the minorities which was mentioned about reservations for minorities. That's all. The Government has two Ministers belonging to minorities. At least two words should have been mentioned. But only one word was mentioned.

Sir, I want certain clarifications from the Government. Is the Regional Development Board going to the constituted? In the last Budget session, Hon'ble Minister for Finance had given an answer to my query promising that the Government would be reviving the Regional Development Boards. Secondly, is the Government going to give any development package for the Telanagana area, which was requested

by me earlier? Thirdly, what about the implementation of G.O.Ms.No.610? Sir, one more thing. The M.I.M. party requested the Government to appear before the B.C.Commission and plead in favour of reservations for muslim minorities. The second and third instalments for the minorities welfare fund have also not been released. Is the Government going to release the said instalments or not? I want to know whether the Government is going to place the report of Jayathi Ghosh Commission before the Assembly or not. When is the Government going to bring the Bill to extend the moratorium on private loans to farmers? How are you going to mobilise the massive funds for the execution of irrigation projects? The lengthy speech of the Hon'ble Chief Minister is not clear on that. Is the Government seeking more Central assistance to execute drought relief works on war footing as the summer is oppressive this season? Next thing is that kerosene has to be given for Deepam scheme as the gas has now become very expensive and the people got rid of gas cylinders thus becoming dependent on kerosene. Is the Government going to give kerosene to them? Will the Government earmark 11% for the youth belonging to minorities in Rajiv Yuva Shakthi Programme? Will the Government table the reports of the four think tanks or task forces formed for IT, ITES, Hardware and Animation? Is there going to be a particular per centage, whereby minorities get land because another 50 lakh acres of land is yet to be distributed by the Government? I want the Hon'ble Chief Minister to respond.

మ.2.50

Are the Minorities going to get share in it? Regarding weaker section housing, forty lakh houses will be constructed. What will be the share of Minorities in it? I would like to know the share of Minorities in Rajiv Gruha Kalpa Scheme. The Chief Minister has said nothing about the Residential School for Minorities to be run by Minorities Finance Corporation.

I have requested for setting up a separate cell in Official Language Commission to monitor the implementation of Urdu as second official languague. What is the government going to do about this? What is the government going to do about the reconstitution of Urdu Academy and Wakf Board? The Chief Minister has said nothing about the judicial enquiry on Azam and Aziz encounters. It was assured that C.B.C.I.D., will submit its report within thirty days but three months elapsed and nothing has come out. Is the C.B.C.I.D., going to submit its report or not? The Assistant Commissioner of Police viz., Narendra Amin belonging to Gujarat Police killed one innocent Muslim boy viz., Muzahid in Hyderabad City. Is the A.P. Police going to bring Narendra Amin to Hyderabad and prosecute him or not? I would also like to know from the Chief Minister whether he is going to give a package for the development of Old City or not?

Regarding MRTS for twin cities, the Delhi Metro Railway Corporation has prepared a feasibility report. Is the Government going to implement the report or not? The M.I.M., always wanted to have peace and second round of talks with Maoists. Now, the Government is saying that they should lay down their arms. But there is an instance, wherein the Government initiated first round of talks with Maoists and even then also Maoists did not laid down their arms. I would like to know the steps taken by the Government for creating condusive atmosphere, for assumption of second round talks with Maoists without any preconditions. I request that the Government should stop curbing of naxalite activities and false encounters etc., and a congenial atmosphere should be created in the state. In my speech, I have requested for Pre-matric and Post-matric scholarships for Minorities Students on par with SC/ST/BC students but nothings has been mentioned about it. The Chief Minister also said nothing about the direct loaning to Minorities.

I submit that we have voted against communal forces and we became one and we saw to it that secular forces come into power. And that is why the Congress Party

has got the power but in this nine months nothing practical has been given to the Muslim Minorities except that two Ministers viz., Mohd. Ali Shabbir and Fareedudin were inducted into the cabinet. One Government Order was issued enabling reservation to the Muslim Minorities but even that G.O., could not stand in the court of law. I request the Government to be more sincere. I would also like to request the Chief Minister to please cross his heart and ask his conscious as to whether we have supported him or not, what I am saying is right or wrong and is our demands are justified or not. We have been ignored for the past nine years and now we have been ignored for the last nine months.

I hope that the Chief Minister will come up with some answers and do justice to the Minorities. Thank you, sir.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సార్, అనేక విషయాలు ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. గతంలో తెలుగుదేశం పార్టీ ఏ రకంగా వైఫల్యం చెందిందో పక్కన పెట్టి మా ప్రధానమైనటువంటి క్లారిఫికేషన్స్‌ను చెబుతాము. మీరు ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు ఏమి హామీలిచ్చారు? ఈ రోజు మీరేమి చేస్తున్నారు? ఇంకా అనేక విషయాల పై మీరు ఎన్నికల హామీలు ఇచ్చారు. అవి మీ దగ్గర లేకపోవచ్చు, నా దగ్గర ఉంది. మీరు చాలా చెయ్యాలి! చేసామని మీరు ఉపసంహరించుకొంటున్నారు. నా బాధ అది. ముఖ్యమంత్రి గారు రైతులకు సంబంధించి ...

మిస్టర్ స్పీకర్: క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: ముఖ్యమంత్రి గారు రైతులకు సంబంధించి ఏమన్నారు. రైతాంగానికి ప్రభుత్వం చెల్లిస్తున్న డబ్బు ఎలక్ట్రిసిటీ రూపంలో 250 కోట్లు. వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 42 వేల కోట్లు ఉన్న బడ్జెట్‌లో, 250 కోట్లు పెద్ద డబ్బా? చంద్రబాబు నాయుడు గారు 350 కోట్లరూపాయలు పబ్లిసిటీకి ఖర్చు పెడుతున్నారు అందులో 250 కోట్లు ఇస్తామన్నారు. మరి ఆ రోజు సంతకం పెట్టినప్పుడు కూడా రేచల్ చటర్జీ గారికి చెప్పారు. ఒక్కటే ఒక్క విషయం చెబుతాను ఎందుకంటే చాలా ఉంది. రైతు అంటే రైతులందరూ అమ్మా, చిన్న పెద్ద తారతమ్యం లేదు, ఇదే మాట సి.యం గారు చెప్పారు. ఈనాడు చిన్న రైతు, పెద్ద రైతు అని వస్తుంది. ఇంకొక విషయం ....

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రి గారు ఇదే సభలో, రైతులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు ప్యాకేజీలు చెప్పారు. ఆ ప్యాకేజ్ కూడా చెబుతాను. ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి నోట్. చనిపోయినటువంటి రైతుల యొక్క కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య, గృహ నిర్మాణం, పింఛను, ప్రభుత్వ పథకాలలో ఆర్థిక మద్ధత్తు వంటి అన్ని సామాజిక ప్రయోజనాలను కల్పిస్తామని, అవసరమైతే అర్హతకు సంబంధించి నియంత్రణలను కూడా తొలగిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులు ఎంత మంది? ఎంత మందికి పింఛను, గృహ నిర్మాణ కార్యక్రమాలను కల్పిస్తున్నారు? మరొక విషయం ఏమిటంటే, నాకు వ్యవసాయం గురించి తెలుసు. నేను నాగలిని దున్నగలను. ముఖ్యమంత్రి గారు నాతో పోటీ పడి వస్తే నేను కూడా నాగలి దున్నుతాను.

(ఇంటరప్షన్స్)

ఎక్కడ నుండో సోనియా గాంధి గారు వచ్చి నాయకత్వం వహించవచ్చు. ఇంకొక విషయం ఏమిటంటే, ఢిల్లీలో ఉన్నటువంటి ప్రొఫెసర్ జయతి ఘోష్ గారికి మన రాష్ట్రం గురించి ఏమి తెలుసు? రైతుల సమస్యల గురించి ఏమి తెలుసు? రైతుల గురించి ఏ.పిలో ఒక కమీషన్ వేసుకున్నాము. రైతుల కర్మ! ఏమి

చేస్తాము? కనీసం ఆ రిపోర్ట్ అయినా ఈ సభలో పెట్టి రైతుల ఆత్మహత్యల గురించి ఆలోచిస్తే బాగుంటుంది. రైతులకు సంబంధించి విత్తనాల మీద టాక్స్‌ను ఏమైనా ఉపసంహరించారా? విత్తనాలు కొనే పరిస్థితి వారికి లేదు. ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది? ఏదైతే ఈ మ్యానిఫెస్టోలో ....

(ఇంటరప్షన్స్)

మధ్యపానానికి సంబంధించి మహిళా అభ్యుదయంలో పెట్టారు. ముఖ్యమంత్రి గారు అన్నారు. మాకేమి నొప్పి లేదు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పారు. .......

(ఇంటరప్షన్స్)

మధ్యపాన నిషేధం చేస్తామని అన్నారు. బెల్ట్ షాపులను మూసేస్తామన్నారు. రోశయ్య గారేమో దాని మీద డబ్బు వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి.

(ఇంటరప్షన్స్)

అదే విధంగా 421 జి.ఓను మార్పు చెయ్యాలని కోరుకుంటున్నాను. కౌలకు చేసుకుంటున్న రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారికి ఏ రకమైన సహాయం అంద లేదు. చనిపోయినటువంటి రైతులు రెండు వందల పైచిలుకు ఉన్నారు. కాబట్టి ఆ జి.ఒను మార్పు చేసి, రైతులకు మేలు చేస్తే బాగుంటుంది.

మ. 3.00

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, జనగణమణ, వందేమాతరం పాడేటటువంటి నా సోదరుడి పార్టీ ఒక ప్రొఫెసర్ హస్తినాపురం నుంచి వచ్చి రాష్ట్రంలో గల పరిస్థితులను 9 సంవత్సరాల దుర్మార్గమైన పాలన, రైతులు నాశనమయిన తీరు అంతా అధ్యయనం చేసి పి.ఎ. చౌదరి ఇచ్చిన కమిషన్ రిపోర్టు పూర్తిగా చదివి, స్వదేశీ, స్వదేశీ అని , అన్ని విధానాలను విదేశీయులకు తాకట్టు పెట్టే సంస్కరణలు తెచ్చిన, అర్హత లేని వారు జయతీ ఘోష్‌ను విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

SRI KOMIREDDI RAMULU: Speaker sir, I congratulate and complement Dr. Y.S. Rajasekhara Reddy, Hon'ble Chief Minister for making a lengthy speech and clarifying all the issues raised by the Members. There is absolutely nothing left over for me to speak because he has covered all the issues in detail. However, on power front, through you I request the Chief Minister to regulate the power and give it uniformly to all community people in the villages.

Secondly, the weaker sections, particularly scheduled castes, scheduled tribes, backward classes, muslims and christians be given some sort of encouragement by way of extending concessions in this budget. As far as the postings of the officials are concerned, there is a feeling that these sections are of the view that they are not getting good postings. I request the Chief Minister to see that they are given certain good postings concessions and privileges. Thank you so much speaker Sir..

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి సుదీర్ఘమైన ఉపన్యాసంలో అన్నిటి గురించి వివరంగా చెప్పారు. అయితే మహబూబ్ నగర్ జిల్లాలో ప్రత్యేకంగా నీటి పారుదల కార్యక్రమం చేపడుతున్నట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. బడ్జెట్‌లో నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులకు చాలా తక్కువ ఫండ్స్‌ను కేటాయించారు. రు. 1350 కోట్లు నెట్టెంపాడుకు ఎస్టిమేషన్ కాస్ట్ ఉంది. భీమాకు రు. 1500 కోట్లు ఉంది. వీటికి గాను రు. 50 కోట్లు, రు. 75 కోట్ల చొప్పున మాత్రమే కేటాయించారు. 3 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టును పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రిగారి కోరిక. మహబూబ్‌నగర్ జిల్లా వాసుల కోరిక. ఇంత తక్కువ కేటాయింపులు చెయ్యడం వల్ల మూడు సంవత్సరాలలో ఏ విధంగా పూర్తి చేస్తారు?

విద్యాపరంగా చూసినా, మహబూబ్ నగర్ జిల్లా వెనుకబడి ఉంది. ముఖ్యంగా గద్వాలలోనే మొదటిసారిగా డిగ్రీ కాలేజి మొదలయింది. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ విద్యాపరంగా అభివృద్ధి జరగలేదు. చుట్టుప్రక్కల నాలుగయిదు నియోజక వర్గాల నుంచి మహిళా విద్యార్థులు గద్వాలలో ఇళ్లు తీసుకుని చదువుకుంటున్నారు. దాంతో అక్కడ కూడా సీటు దొరకని పరిస్థితి ఉంది. మహిళా డిగ్రీ కాలేజీ శాంక్షన్ అయింది కానీ చాలాకాలం గడిచినా, ప్రారంభానికి నోచుకోలేదు. కనీసం ఈ రన్నింగ్ ఇయర్‌లోనయినా మహిళా డిగ్రీ కాలేజీ ప్రారంభించాలని కోరుతున్నాను.

డా. కె. నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలా చక్కగా తమ అనుభవాన్ని పురస్కరించుకుని చాలా చక్కగా చెప్పారు. మన అదృష్టం ఏమంటే డాక్టరు గారు ముఖ్యమంత్రిగా రావడం రాష్ట్ర ప్రజల అదృష్టంగా భావిస్తున్నాను. వైద్య రంగాన్ని ఇంకా మెరుగయిన రీతిలో చెయ్యాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం మొత్తం ఈ వ్యవస్థను ఎంత భయంకరంగా నాశనం చెయ్యాలో అంత నాశనం చేశారు. అన్ని రంగాల గురించి చెప్పారు. మెడికల్ రంగాన్ని గురించి ప్రత్యేకంగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఎందుకంటే మెడికల్ కౌన్సిల్ కానీ, డాక్టర్లు కానీ బడ్జెట్ విషయంలో కానీ, పి.హెచ్.సిల విషయంలోకానీ అన్ని రకాలుగా ఈ వ్యవస్థ వెనుకబడి ఉంది. ఈ రంగాన్ని ఒక్క దానిని సరిచేసుకుంటే , మిగతా అన్ని వర్గాలలో వంద శాతం స్వస్థత చేకూరే అవకాశం ఉంటుంది కనుక దీనికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి. మనం కేటాయించేది డ్రగ్స్‌కు కానకుండా అడ్మినిస్ట్రేషన్‌కు, మెషినరీకి, భవనాలకు పోతోంది కనుక గ్రామాలలో ముఖ్యంగా ఎక్కువగా డ్రగ్స్‌కు కేటాయించాలి. అట్లాగే విడో పెన్షన్స్, వృద్ధ్యాప్య పెన్షన్స్‌ను పెంచుతున్నారు. ఎ.పి. ఫుడ్స్‌లో ఒక క్రొత్త ఫార్ములా కార్యక్రమం తయారవుతోంది. అంగన్ వాడీల ద్వారా చిన్న పిల్లలకు పౌష్టికాహారం ఇస్తున్నాము. దానిని పెంచాలి. కరవు ప్రాంతాలలో, వెనుక బడిన ప్రాంతాలలో తిండి లేక వలస పోతున్నారు. కనుక దయచేసి రు. 100ని ఫార్ములా ప్రకారం ఇవ్వాలని కోరుతున్నాను.

కరెంటు విషయంలో తెలంగాణా ప్రాంతాలలో ఎక్కువగా నీరు లేని పరిస్థితిలో బోర్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. కనెక్షన్స్ ఎక్కువగా ఉన్నాయి. వాటిని కంట్రోల్ చెయ్యడానికి లిటరసీ పరంగా వెనుకబడి ఉన్నారు. గ్రామాలలో బ్రతుకు తెరువు బాగా లేదు. ప్రత్యేకించి తెలంగాణా జిల్లాలలో డిస్ట్రిబ్యూటరీ సిస్టమ్‌ను మరీ ముఖ్యంగా నల్గొండకు మొదట కేటాయించాలని కోరుతున్నాను. మిగతా సభ్యులు ఇచ్చిన సూచనలపై చర్య తీసుకుంటారని ఆశిస్తూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలతో సెలవు తీసుకుంటున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు. అన్నిటికి సమాధానం చెప్పడానికి మూడు గంటలు పడుతుంది. గవర్నర్ అడ్రస్ పాలసీకి సంబంధించి ఉంటుంది. నేను ప్రయత్నం చేస్తాను. కొన్ని చెబుతాము. మిగతావి బడ్జెట్‌లో చెబుతాను. జయతీఘోష్ రిపోర్ట్ ప్రస్తుతమయితే క్యాబినెట్ సబ్ కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశాము. వారు చూస్తున్నారు. తరువాత క్యాబినెట్ చూస్తుంది. ఏవేవి ఇంప్లిమెంట్ చెయ్యగలమో తప్పకుండా చేస్తాము. తప్పకుండా దానిని హౌస్‌లో పెడతాము. We will definitely place it on the Floor of the House. Absolutely, there is no problem on that front. In the mean time cabinet sub committee చూస్తుంది. పి.పి.ఎస్‌ల విషయంలో we are trying to do our best.ఇప్పటికే నాలుగయిదు సార్లు నెగోషియేషన్స్ పూర్తి అయ్యాయి. ఒక పద్ధతికి వస్తున్నారని ఆశిస్తున్నాను. ఒక వేళ రాకపోతే లాజికల్ కన్‌క్లూషన్స్, ఏ విధంగా జరగాలో ఆ విధంగా జరుగుతుంది. The law will have to take its own course.

Regional Boards విషయంగా అక్బర్‌గారు చెప్పారు. రీజనల్ బోర్డ్స్ వెయ్యడం, వెయ్యకపోవడం అని రెండు రకాల ఆలోచనలు ఉన్నాయి. We have not yet taken any official decision. As and when, we take decision, we will definitely inform the House.మైనారిటీ వెల్ఫేర్ విషయానికి సంబంధించి నాలుగవ ఇన్‌స్టాల్‌మెంట్ రిలీజ్ కావలసి ఉంది. As far as Minorities Welfare Fund is concerned, no doubt we have to release the fourth instalment. ఒకటి, రెండు, మూడు ఇన్‌స్టాల్‌మెంట్స్ రిలీజ్ చేశాము. నాలుగవది ఇవ్వాలి. Out of Rs.36-00 crores, an amount of Rs.4-00 crores is to be released towards the fourth instalment.

మారిటోరియం విషయానికి వస్తే ఫర్దర్‌గా రిలీజ్ చెయ్యడం లేదు. We feel that it is good enough.

రాజీవ్ యువశక్తి, హౌసింగ్, minorities Reservation in Housing -- Already there is a reservation for minorities and we will stick to the reservation. ఒకటి మాత్రం ఖచ్చితం. మైనారిటీస్ బ్యాక్‌వర్డ్‌గా ఉన్నారు. I am in favour of reservation to all sections. The minorities are financially backward. We will ensure that justice is done to the minorities.మైనారిటీలకు సంబంధించి ఇద్దరు మంత్రులను పెట్టడం తప్ప ఏమీ చెయ్యలేదని అనడం కొంచెం It is not a charitable remark. 23 సంవత్సరాల తరువాత మొదటిసారిగా మళ్లీ ఉస్మానియా యూనివర్సిటీకి ఒక మైనారిటీ వి.సిని వేశాము.

MR. SPEAKER: It is a good beginning.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయానికి ముస్లిం మైనారిటీ కాకపోయినా క్రిస్టియన్ మైనారిటీని వేశాము. As far as the scholarships to the Minorities are concerned, last year we have given Rs.4 crores but this year we have allocated Rs.11-00 crores.
ము 3.10

స్కాలర్‌షిప్స్ మైనారిటీస్‌కు సబ్‌స్టాన్షియల్‌గా ఇన్‌క్రీజ్ చేయాలనే ఆలోచన ఉంది. It will materialise. మహబూబ్‌నగర్‌కు సంబంధించిన ప్రాజెక్టులకు బడ్జెట్ ఏలకేషన్స్ ఏమీ ఇబ్బంది ఉండదు. ఒక ప్రాజెక్టు నుంచీ మరొక ప్రాజెక్టు పనులు జరిగే కొదీ ఎంత ఎక్కువ అవసరం అనుకుంటే అంత ఎక్కువ పెట్టడానికి ఇబ్బంది

ఉండదు. అవసరం అయితే ఇంకా మన ఆర్థిక పరిస్థితులు బాగున్నాయి కాబట్టి అడిషనల్ లోన్స్ తీసుకు రావడానికి ఇబ్బంది ఉండదు. తప్పకుండా We will see that Mahaboobnagar is given special preference. ప్యాకేజ్ అనేది ఇస్తే 100 కోట్లో, 400కోట్లో, 1000 కోట్లో మొత్తం తెలంగాణాకు అని మేము అట్లా అనుకోవడం లేదు – తెలంగాణాకు సంబంధించి ప్యాకేజ్ అంటే ఒక్క ప్రాజెక్ట్స్‌లోనే రు.46 వేల కోట్లు అంటే ప్రాజెక్టులలో కనీసం ఆల్‌మోస్ట్ 45 శాతం, 50 శాతం తెలంగాణాకే ఉంటాయి. తెలంగాణాకు సంబంధించి ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ ఒక్కటే రు.20, 22 వేల కోట్ల కార్యక్రమం అనుకుంటున్నాము. మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించి రు.5, 6 వేల కోట్ల విలువ గల ప్రాజెక్టులకు టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేయడం జరిగింది. We will do anything and every thing. తెలంగాణాకు సంబంధించి వెనుకబాటు తనం ఉందీ అనడంలో నాకు ఏమాత్రం అనుమానం లేదు. ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా వీలయినంతమటుకు ఈ రు.46 వేల కోట్లలో లేకపోయినా ఇంకా 5 సంవత్సరాలలో ఇంకో రు. 46 వేల కోట్లు వస్తున్నాయి. Maximum possible effort will be put to take care of the upland areas of Telangana.

MR. SPEAKER: There are 18 Amendements to the Motion of Thanks .......

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, ..........

MR. SPEAKER: No clarification about this.

SRI AKBARUDDIN OWAISI: Through you, I would request the Hon'ble Chief Minister. There is one nomination to be made in this House by an Anglo-Indian. I request the Hon'ble Chief Minister to take action at the earliest.

DR. Y.S. RAJASEKHAR REDDY: Certainly we will take.

MR. SPEAKER: There are 18 Amendments to the Motion of Thanks on Governor's Address and they are before the House. I shall now put the Amendments (15 to 32) to vote.

The question is:

"Add the following at the end --

"It is, however, regretted that no mention has been made in the Address about failture of successive Governments to enact legislation fixing debt/borrowing limit for the State Government, against the security of Consolidated Fund of India, as provided in the Constitution of India, despite the same being pointed out repeatedly in all the Reports of Comptroller and Auditor General of India."

"It is, however, regretted that no policy has been spelt out in the Address about the proposed fiscal responsibility measures that will be taken by the Government to have sound financial management of the State."

"It is however, regretted that no mention has been made in the Address about the persistent variation in the debt-burden of the State in the Finance Accounts, the Report of Comptroller and Auditor General of India, and in the figures provided to the State Legislature in the budget papers presented."

"It is,however, regretted that no policy has been outlined in the Address regarding the implementation of Jayathi Ghosh Commission on Farmers' Welfare to prevent continuing suicides of the farmers in a comprehensive manner."

"It is however regretted that no mention has been made in the Address about the faction feuds, which are coninuing unabated due to failure of the law enforcing administration at the local level and due to the use and patronage of these feuds for political purposes."

"It is however regretted that no mention has been made in the Address about the Government policy for regularising the services of contract workers in a time-bound manner."

"It is, however, regretted that no mention has been made in the Address about the continuing atrocities on daliths and failture of the local law-enforcing authorities to curb the same by acting impartially while dealing with these crimes."

"It is however, regretted that no mention has been made in the Address outlining policy for developing under-developed areas in the State,"

"It is however, regretted that no mention has been made in the Address about the conditionalities attached and stoppage of borrowing of Structural Adjustment Loans from the World Bank, which are having very serious and deleterious effects on the lives of poor and middle-class in the State who are constituting vast majority in the State's population."

"It is however, regretted that no policy has been spelt-out in the Address about the transfer of powers, functions and funds to the local bodies, as envisaged in the Constitution, before conducting ensuing elections to the local bodies."

"It is however, regretted that no policy has been indicated in the Address for carving special districts for the Scheduled Areas needing special developmental attention and for constituting exclusive Gram Panchayats for Thandas having at least 500 tribal population for making special and concerted efforts for accelerated development of these areas."

"It is however, regretted that no policy has been indicated in the Address for constituting Women Protection Cells in all the districts to prevent atrocities on women-folk in the State."

"It is however, regretted that no policy has been indicated in the Address about the Development of Human Index for the pople of the State to enable formulation of special schemes for developing the under-developed areas based on these indices."

"It is however,regretted that no mention has been made in the Address about the likely adverse impact of new Government excise policy on the tappers and on familities of liquor addicts, and measures proposed to counter the same."

"It is however, regretted that no mention has been made in the Address about introduction of comprehensive legislation to protect properties of minorities from illegal occupation and grabbing in the State."

"It is however, regretted that no mention has been made in the Address about winding up of Implementation Secretariat for closure of public enterprises."

"It is however, regretted that no mention has been made in the Address about loss of nearly thousand crores of rupees to the Government in the form of demurrages due to extention of agreement with Gas-based private power producers and failture to review the power purchase agreements already made."

"It is however, regretted that no policy has been outlined in the Address about the use of Telugu software in the computers of various Government Departments and programmes based on GNU-Linux free software to save crores of rupees to the public exchequer."

(PAUSE)

The Motion was negatived and the Amendments were lost.

SRI NOMULA NARASIMHAIAH: I want Division. Amendment No. 15 is very important.

MR. SPEAKERf: It is already on record.

శ్రీ నోముల నర్సింహయ్య:- డివిజన్ పెట్టండి. Our version should go to the public.

MR. SPEAKER: I have already put your Amendments to vote. Majority have supported them. Your Amendment was lost.

Now, the question is:

"That an Address be presented to the Governor as follows:

"That the Members of Twelth Andhra Pradesh Legislative Assembly assembled in this Third Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 14.02.2005."

(PAUSE)

The Motion was carried and the Address was presented.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంలో ఇచ్చిన ఉపన్యాసానికి మేము అనేక రకాలుగా క్లారిఫికేషన్స్ అడిగాము. కాబట్టి ఈ ప్రభుత్వం ఈ యొక్క గవర్నరు గారి ప్రసంగం మీద ఈ ప్రభుత్వం తప్పుదాటు వైఖరి, పలాయన వాదం చిత్తగించింది. అనేక మౌలికమైన అంశాల మీద జవాబు చెప్పలేకపోయింది. కాబట్టి ఈ గవర్నరుగారి ప్రసంగం పైన ధన్యవాదాలు చెప్పే తీర్మానం పట్ల మేము నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతా పార్టీ శాసన సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్:- నౌ బడ్జెట్ డిస్కషన్. The Main Opposition Party which has to initiate discussion on Budget is not present today. I request the CPM to initiate the Budget today. Before initiation of discussion, I have an Announcement to be made.

## ప్రకటన

I am to announce to the House that the Cut Motions to the Demands for Budget 2005-06 will be received upto 5.00 PM on 25.02.2005.

Now, I request Sri T. Veerabhadram to initiate discussion on Budget.

## 2005 - 2006వ సం. నకు వార్షిక ఆదాయ, వ్యయ (బడ్జెట్) పట్టికపై సాధారణ చర్చ (ప్రారంభము)

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం ):- అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక మంత్రి పెద్దలు రోశయ్య గారు 2005-2006 సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ మన సభ ముందు ఉంది. ఈ బడ్జెటుకు సంబంధించి ఒక మాట చెప్పదలచుకున్నాను. బడ్జెట్ అంటే గతంలో చాలా ఆశక్తి ప్రజలలో ఉండేది. శాసన సభలో ఉండేది. చర్చలకు కూడా చాలా విలువ ఉండేది. చర్చలలో వచ్చిన మొత్తం అంశాలను బట్టి ప్రతిపాదనలను బట్టి కొన్ని మార్పులు, చేర్పులు అక్కడక్కడ చోటు చేసుకునేవి.

MR. SPEAKER: The House is adjourned to meet again tomorrow at 08.30 AM.

(The House then adjourned at 03.17 PM to meet again at 08.30 AM on Wednesday, the 22nd February, 2005.)